# బ్రహ్మాబాబా సమానంగా జీవితంలో ఉంటూ జీవన్ముక్త స్థితి యొక్క మజాను పొందండి, మన్‌జీత్ , జగజ్జీత్‌లై స్నేహం యొక్క బహుమతినివ్వండి ....18-01-11

ఈరోజు విశేషంగా బ్రహ్మాబాబా అవ్యక్తమైన స్మృతి రోజు. పిల్లలందరి యొక్క నయనాలలో బ్రహ్మాబాబా యొక్క స్నేహం నిండి ఉంది. ఈరోజు నాలుగు గంటల కంటే ముందు నుండే పిల్లల యొక్క స్నేహం వతనానికి చేరుకుంది. బ్రహ్మాబాబాని కలుసుకునేటందుకు మరియు తమ మనస్సులోని స్నేహం యొక్క గుర్తులు, మాలలు బ్రహ్మాబాబా దగ్గరకి చేరుకున్నాయి. ప్రతి ఒక్కరి యొక్క నయనాలు మరియు చిరునవ్వు వారి మనస్సులోని విషయాలను చెప్తున్నాయి. బ్రహ్మాబాబా కూడా ప్రతి ఒక్కరి స్నేహానికి బదులు ఇస్తున్నారు. బాబా చూస్తున్నారు, ఇప్పుడు కూడా ప్రతి ఒక్కరు నయనాల భాషతో తమ మనస్సులోని స్నేహాన్ని ఇస్తున్నారు. ఎందుకంటే ఈ పరమాత్మ స్నేహం ప్రతి పిల్లవాడిని సహజంగా బాబా సమానంగా తయారుచేసేది. ఈ అలౌకిక స్నేహం నా బాబా అనే అనుభవంతో తనవారిగా చేసుకునేది. ఈ స్నేహం బాబా ఖజానాలకు యజమానిగా తయారుచేసేది ఎందుకంటే నా బాబా అని పిల్లలన్నారు, నా బాబా అనటం అంటే సర్వ ఖజానాలకు యజమాని అవ్వటం. ఈ స్నేహం సెకండులో దేహాభిమానాన్ని మరిపించి దేహీ అభిమానిగా తయారుచేస్తుంది. బాబాకి తప్ప మరే ఆత్మకి ఆకర్షితం కానివ్వదు. ఈరోజుకి చాలా గొప్పతనం ఉంది. ఈరోజు కేవలం స్మృతి దినోత్సవమే కాదు సమర్థ దినోత్సవం కూడా. ఎందుకంటే ఈరోజు విశ్వ సేవ కొరకు బాబా స్వయం చేయించేవారిగా అయ్యి తన పిల్లలను చేసేవారిగా తయారు చేసి తిలకాన్ని దిద్దారు. తండ్రిని ప్రత్యక్షం చేసేవారిగా నిమిత్తం చేశారు. స్వయం చేయించేవారిగా అయ్యారు మరియు పిల్లలను చేసేవారిగా తయారుచేశారు. ఎందుకంటే **1. సేవలో సఫలతకి సాధనం నేను చేసేవాడిని, చేయించేవారు చేయిస్తున్నారు** అనే స్మృతి లేదా స్థితి చాలా అవసరం. **ఎందుకంటే 63 జన్మల స్మృతి నేను అనే భావాన్ని, దేహాభిమానాన్ని తీసుకువస్తుంది. చేయించేవారు చేయిస్తున్నారు, నేను నిమిత్తంగా చేసేవాడిని ఈ స్మృతి ద్వారా మిమ్మల్ని మీరు నిమిత్తంగా భావించటం ద్వారా దేహాభిమానం సమాప్తి అయిపోతుంది.** అందువలనే పిల్లలను చేసేవారిగా తయారుచేశారు, స్వయం బాబా చేయించేవారిగా అయ్యారు. చేసేవారిగా అవ్వటం ద్వారా స్వతహాగానే నిమిత్తులు కనుక నిర్మానంగా అవుతారు. ఇప్పుడు కూడా బాప్‌దాదా పిల్లలు సేవను నిమిత్తంగా అయ్యి చేస్తున్న కారణంగా ఎవరైతే సేవాధారి పిల్లలు ఉన్నారో వారి మస్తకంలో సేవా ఫలం యొక్క సితార మెరుస్తూ ఉండటం చూశారు. ఎక్కువమంది పిల్లల యొక్క సేవను చూసి బాప్‌దాదా సంతోషి స్తున్నారు. అందువలన అటువంటి పిల్లలకు విశేషంగా బ్రహ్మాబాబా ఓహో పిల్లలూ ఓహో!! అంటూ శుభాకాంక్షలు ఇస్తున్నారు.

విశేషంగా బ్రహ్మాబాబా సంతోషిస్తున్నారు కూడా మరియు ఇక ముందు కూడా నిమిత్తంగా అయ్యి సేవను పెంచాలని శుభాకాంక్షలు ఇస్తున్నారు. బ్రహ్మాబాబా ఇప్పుడు కూడా పిల్లలను తన సమానంగా ఫరిస్తా స్థితిలో ఉండాలని సూచిస్తున్నారు. బాప్‌దాదా చూశారు, పిల్లలకు ధ్యాస ఉంది - ఎలాగైతే **2.** బ్రహ్మాబాబా సదా **జీవితంలో ఉంటూ జీవన్ముక్తిగా ఉన్నారో, ఎంతో భాధ్యత ఉన్నా కానీ, ఇంత పెద్ద పరివారాన్ని సంభాళించటం,** అందరిని యోగి జీవితం కలవారిగా తయారు

Created by Universal Document Converter

చేయటం, సేవా భాద్యతను నిర్వర్తించటం, సేవలో సదా ముందుకి తీసుకు వెళ్ళటం... ఇలాంటి ఎన్నో బాద్యతలు ఉన్నప్పటికీ జీవన్ముక్త స్థితి యొక్క మజాలో ఉన్నారు అందువలనే భక్తిమార్గంలో బ్రహ్మకి కమలాసనం చూపించారు. జీవన్ముక్తులై ఇప్పుడే జీవన్ముక్త స్థితి యొక్క మజాను పొందారు అలాగే పిల్లలైన మీరందరు కూడా ఆవిధంగానే తయారవ్వాలి. బ్రహ్మబాబా ఇప్పుడు కూడా పిల్లలైన మీకు ఫరిస్తాగా అయ్యేటందుకు రకరకాల యుక్తులను చెప్తూ తన సమానంగా తయారు చేయాలనుకుంటున్నారు.

బాప్‌దాదా చూశారు, ప్రతి ఒక్కరికీ లక్ష్యం అయితే బావుంది, మీ లక్ష్యం ఏమిటి అని ఎవరిని అడిగినా కానీ మీరందరు ఏమంటారు? ఏమంటారో గుర్తుందా? బాబా సమానంగా అవ్వవలసిందే. బాబా సమానంగా ఎలా అవుతారు? ఈ జీవితంలోనే జీవన్ముక్తి జీవితం యొక్క ఉదాహరణగా అవుతారు. బాప్‌దాదా చూశారు, బాబా ఏదైతే హోమ్‌వర్క్ ఇస్తున్నారో దానిపై ధ్యాస పెడుతున్నారు, అనుభవం కూడా చేసుకుంటున్నారు కానీ సదా చేసుకోవటం లేదు. ఇప్పుడు కూడా ఏదైతే పని చెప్పానో కొంతమంది పిల్లలు ఆ పురుషార్థం చేసి ఒకొక్క నెల ధ్యాస పెట్టారు. కొన్ని జోన్‌ల నుండి ఒక నెల మంచి ఫలితం వచ్చింది. ఏ జోన్ నుండి ఎవరైతే ఫలితం పంపారో వారి గురించి బాప్‌దాదా ఓహో పిల్లలూ ఓహో అని అంటున్నారు, శుభాకాంక్షలు ఇస్తున్నారు. కానీ ఇప్పుడు బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు?

బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డ నుండి కోరుకునేది ఏమిటంటే ఇప్పుడు అప్పుడప్పుడు సరిగ్గా ఉంటున్నారు కానీ బాబా సదా ఉండాలి అంటున్నారు. యోగిగా కూడా మంచిగా అయ్యారు కానీ సదా యోగిగా కావాలను కుంటున్నారు. ప్రస్తుతం బాప్‌దాదా పిల్లలకు పని అప్పగించారు. సదా ఉండే టందుకు ప్రతి గంట మీ కోసం మీరు ఏదొక యుక్తి పెట్టుకోండి, దాని ద్వారా అప్పుడప్పుడు అనే మాట మారిపోయి సదా అనే మాట రావాలి. బాప్‌దాదా ఇప్పుడు ఇదే కోరుకుంటున్నారు, మన్‌జీత్‌లే (మనస్సుని జయించినవారు) జగజ్జీత్‌లు. మనస్సుకి ఏ సంకల్పం ఇస్తే అదే చేయాలి. ఎందుకు? ఇతర కర్మేంద్రియాలు ఎప్పుడు కావాలంటే, ఎలా కావాలంటే అలా చేస్తున్నాయి కదా అదేవిధంగా మనస్సు కూడా ఎలా ఆజ్ఞాపిస్తే అలాగే చేయాలి. అభ్యాసం చేస్తున్నారు కానీ అప్పుడప్పుడు చేయటం లేదు కూడా. బాప్‌దాదా ఇప్పుడు కోరుకునేది ఏమిటంటే మనస్సుని శక్తులనే కళ్ళెంతో ఏవిధంగా నడిపించాలంటే ఆవిధంగా నడిపించండి. మన్‌జీత్‌లే జగజ్జీత్ అని ఏదైతే మహిమ ఉందో అది ఎవరిది? ప్రతి కల్పం చేశారు కనుకనే మహిమ ఉంది ఎందుకంటే ఇతర కర్మేంద్రియాలను ఎలాగైతే నావి అంటున్నారో అలాగే మనస్సుని కూడా నాది అంటున్నారు కదా! నాది అనటం అంటే యజమానిగా అవ్వండి. మనస్సులో ఏ సంకల్పం చేయాలనుకుంటే, ఎంత సమయం చేయాలనుకుంటే అంత సమయం ఆ సంకల్పం చేయడానికి అది బంధింపబడి ఉంది ఎందుకంటే అది మీది. బాప్‌దాదా ఈ స్నేహ దినోత్సవమున ఇదే హోమ్‌వర్క్ ఇస్తున్నారు-ఏ సంకల్పం చేయాలనుకుంటే అదే చేయాలి, ఒకవేళ మీరు శుద్ధ సంకల్పం చేయాలనుకుంటే వ్యర్థ సంకల్పం రాకూడదు. శుద్ధ సంకల్పం వ్యర్థ సంకల్పాన్ని సమాప్తి చేయాలి. యోగం జోడించాలి కానీ సంస్కారాల కారణంగా వ్యర్థ సంకల్పాలు నడుస్తున్నాయి లేదా యోగ సిద్ధి లభించటం లేదు అనకూడదు, అదుపు ఉండాలి. ఒక గంట యోగం చేయాలనుకుంటే ఆ గంటసేపు మనస్సు అలజడి చేయకూడదు. ఆత్మ యజమాని, మనస్సు యజమాని కాదు, మనస్సు

Created by Universal Document Converter

ఆత్మకు సహయోగి. సహయోగిని ప్రేమతో ఆజ్ఞాపించండి. మనస్సుని జయించినవారిగా అవ్వండి ఎందుకంటే వ్యర్ధ సంకల్పాలు వచ్చేస్తున్నాయి అని బాప్‌దాదా దగ్గరకి చాలామంది పిల్లల యొక్క సమాచారం వస్తుంది. వద్దనుకుంటున్నారు కానీ వచ్చేస్తున్నాయి. అంటే యజమాని అని అంటారా? బ్రహ్మాబాబా అంటే స్నేహం ఉంది కదా, ఆ స్నేహంలో బాబా తన మనస్సులోని కోరిక చెప్తున్నారు ఇప్పుడు మనస్సుని జయించినవారిగా అయ్యి జగత్తుని జయించేవారిగా అవ్వవలసిందే. అయితే బ్రహ్మాబాబాకి స్నేహంతో ఈ బహుమతినిస్తారా? స్నేహం ఉంటే ఏమి ఇస్తారు? కానుక ఇస్తారు కదా! ఈరోజు బ్రహ్మాబాబా ఈ బహుమతి ఇవ్వండి అని పిల్లలతో చెప్తున్నారు. తయారేనా? తయారేనా? చేతులెత్తండి. అయితే ఈరోజు నుండి మీరు ఎప్పుడు ఆజ్ఞాపించినా వ్యర్ధ సంకల్పాలు రాకూడదు. చేయగలరా? ఈరోజు రెండు గంటలు లేదా నాలుగు గంటలు యోగస్థితిలో కర్మ చేయండి, యోగం కూడా చేయండి, చేయగలరా? చేయగలరా, చేస్తారా? జరిగిపోయిందేదో జరిగిపోయింది, ఇప్పుడు ఆజ్ఞాపించండి; ఈరోజు వ్యర్ధ సంకల్పాలకు బిందువు పెట్టాలి. ఈ పని చేయవలసి ఉంటుంది.

ఈరోజు యోగంలో ఇదే లక్ష్యం పెట్టుకోండి దాని అనుసారంగానే రోజంతా పురుషార్ధం కూడా చేయవలసి ఉంటుంది. బాబాపై స్నేహం కనుక బాబా ఏది చెప్తే అది చేయాలి. వ్యర్ధ సంకల్పాలు ఆపివేయాలి. దీనికి యుక్తి ఏమిటంటే బ్రహ్మాబాబా యొక్క స్నేహాన్ని మనస్పూర్వకంగా జ్ఞాపకం చేస్కోండి. సాకారంలో చూసినా, చూడకపోయినా కానీ బుద్ధి బలం ద్వారా అయితే అందరు చూశారు కదా! చూశారా? లేదా? నేను బాబా ప్రేమను చూశాను, నేను బ్రహ్మాబాబా పాలనను చూడటం ఏమిటి, ఆ పాలనలోనే నడుస్తున్నాను అనేవారు చేయిఎత్తండి. మంచిది. చేయి ఎత్తి సంతోషం చేశారు. ధైర్యం పెట్టుకున్నారు కనుక బాప్‌దాదా సంతోషిస్తున్నారు. **3.ఎప్పుడైనా శక్తి తక్కువ అయిపోతే సదా బాబాతో సంబంధం జోడించండి, ఎన్ని సంబంధాలు ఉన్నాయి? ఒకొక్కసారి తండ్రి, ఒకొక్కసారి బిడ్డగా కూడా అవుతారు. అప్పుడప్పుడు తండ్రి, అప్పుడప్పుడు సఖుడు కూడా అవుతారు. అందువలన బాబా యొక్క సంబంధాలను లేదా ప్రాప్తులను గుర్తు చేస్కోండి. ఈరోజు మనస్పూర్వకంగా స్మృతి చేస్తున్నారు కదా అలాగే వీటిని కూడా గుర్తు చేసుకోండి. ఇలా జ్ఞాపకం చేసుకోవటం ద్వారా ప్రేమ ఉత్పన్నమవుతుంది. ఈరోజు కూడా అందరి మనస్సులో బ్రహ్మాబాబా యొక్క ప్రేమ వస్తూ ఉంది కదా! ఏదైనా తక్కువ ఎక్కువలు అయితే సంబంధాలు మరియు ప్రాప్తులను గుర్తు చేసుకోవాలి. ప్రతి బిడ్డకి బాబా సహయోగి, కేవలం మీరు గుర్తు చేసుకోవాలి అంతే.** ఈరోజు ఏమి చేయాలో అర్ధమైందా? మనస్సుని జయించినవారు జగత్తుని జయిస్తారు అని ఏదైతే మహిమ ఉందో ఆ స్వరూపాన్ని ధారణ చేయాలి. ఆజ్ఞతో నడిపించండి. ఇప్పుడు మనస్సుని కొంచెం తేలికగా వదిలేశారు అందువలన అది తన పని తాను చేస్తుంది. ఇప్పుడు ధ్యాస పెట్టండి. మనస్సు మీ ఆజ్ఞానుసారం నడవాలి కానీ మనస్సు యొక్క ఆజ్ఞ ప్రకారం మీరు నడవకూడదు. జ్ఞాన విషయాలు స్మరణ చేయాలి అనుకుంటారు కానీ వచ్చేవి తప్పుడు విషయాలు. అంటే ఇది ఏమయ్యింది? మనస్సు యజమాని అయ్యిందా లేక మీరు యజమాని అయ్యారా? ఇది హోమ్‌వర్క్ అందరికీ అర్ధమైందా? మన్‌జీత్‌లుగా అవ్వాలి. మీరు ఏది ఆజ్ఞాపిస్తే అది తప్పక అంగీకరిస్తుంది కానీ మీరు ధ్యాస పెట్టాలి అంతే. మాతలు, టీచర్స్, చేయగలరా? అవుతుందా? టీచర్స్ చేయి ఎత్తండి. టీచర్స్ చేయి ఎత్తుతున్నారు. అవుతుంది అని భావించేవారు

Created by Universal Document Converter

చేతులూపండి. మొదటి వరుసలోని వారు ఊపండి. ఓహో!! అంటే బ్రహ్మాబాబాకి స్నేహపూర్వక బహుమతి ఇచ్చారు. అయితే శుభాకాంక్షలు, శుభాకాంక్షలు.

మంచిది, బాప్‌దాదాతో స్నేహం చాలా సహయోగాన్ని ఇస్తుంది. మనస్సుతో నాబాబా అన్నారు, అయితే మరి మీరెవరు? బాబా యొక్క గారాభ పిల్లలు. అందరు నా బాబా, నా బాబా అని ఎన్నిసార్లు అంటారు? బాబా వింటారు కదా, అన్నీ వ్రాస్తారు. డబల్ విదేశీయులు కూడా వింటున్నారు కదా. బాప్‌దాదా చూశారు, సీజన్ అంతటిలో డబల్ విదేశీయులు హాజరు పడింది. ప్రతిసారి మధువనంలో హాజరు పడుతుంది. ఇప్పుడు కూడా 350మంది వచ్చారు. తమ మిలనం సమయంలోను వస్తారు మరియు ప్రతి మిలనానికి కొద్దిమంది ఎక్కడో చోట నుండి వస్తారు. ఇప్పుడు ఈ ఫలితాన్ని బాప్‌దాదా కూడా చూస్తూ ఉంటారు. మరియు మీరందరు కూడా సాక్షియై మీ ఫలితాన్ని మీరు చూసుకుంటూ ఉండాలి. యజమాని అవుతాం అని బాప్‌దాదాకి ప్రతిజ్ఞ చేశాం అని గుర్తు ఉంచుకోవాలి. బాప్‌దాదా ఇప్పుడు పిల్లలందరికీ, ఒకొక్క జోన్‌వారికి పని ఇస్తున్నారు, ప్రతి జోన్‌లో ఒక వారం లేదా 15 రోజుల ఫలితం ఇవ్వాలి. వ్యర్ధ సంకల్పాల గురించే కాదు, మనస్సుకి ఏదైతే పని ఇచ్చారో అది చేశారా? లేదా? అని.

బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే రోజూ మీరు ఏవైతే మహావాక్యాలు వింటున్నారో అవే మీ హోమ్‌వర్క్. రోజూ మురళీలో బాబా ఏది చెప్పారో అది పిల్లలు చేశారంటే అటువంటి పిల్లలు బాబాకి గారాభ పిల్లలు, ఆజ్ఞాకారి పిల్లలు. ఏమి చేయాలో దాని గురించి రోజూ మురళీ చదువుకోండి. ఎందుకంటే బాప్‌దాదా చూశారు, ఎక్కువమంది పిల్లలకు మురళీపై ప్రేమ పెట్టుకుంటున్నారు. బాప్‌దాదాతో చాలామంది పిల్లలు అంటారు - బాబా నీవంటే మాకు ప్రేమ అని, కానీ బాబా ప్రేమ దేనితో ఉంటుంది? మురళీతో ఉంటుంది. మురళీ కోసం ఎంతో దూరం నుండి వస్తారు. చదువు చెప్పడానికి ఇంత దూరం నుండి వచ్చే టీచర్ వేరెవరైనా ఉంటారా? బాబా ప్రేమ మురళీతో ఉన్నప్పుడు నా బాబా అనేవారికి మొదట బాబాపై ప్రేమతో పాటు బాబా యొక్క మురళీపై కూడా ప్రేమ ఉండాలి. చూడండి, **4. బ్రహ్మాబాబా ఒకరోజు కూడా మురళీని మిస్ చేయలేదు. దేని కారణంగానైనా బొంబాయి వెళ్తున్నా కానీ మురళీ వ్రాసి వెళ్ళేవారు, దానిని మాతేశ్వరి (మమ్మా) చదివేవారు. ఆఖరు రోజు ఆరోగ్యం సరిలేదు, ఉదయం క్లాస్ చేయలేదు కానీ సాయంత్రం క్లాస్ చేసిన తర్వాత అవ్యక్తమయ్యారు. అంటే బ్రహ్మాబాబాకి దేనిపై ప్రేమ ఉంది? మురళీతో. బ్రహ్మాబాబాపై మాకు చాలా ప్రేమ ఉంది కొంతమంది పిల్లలు భావిస్తున్నారు కానీ బాబాకి దేనిపై ప్రేమ ఉందో మీకు కూడా దానిపై ప్రేమ ఉండాలి కదా!** అందువలన మురళీ చదువుకోవాలి, క్లాస్‌లో చదవాలి. సాకులు కాకుండా ఏదైనా కష్టం లేదా కారణం ఉండి మురళీ వినకపోతే ఎవరి ద్వారానైనా వినండి. మురళీకి ఇంత గొప్పతనం ఇస్తాం అనేవారు చేయిఎత్తండి. మంచిది, ఇక్కడ అందరు కనిపిస్తున్నారు, వెనుక ఉన్నవారిని కూడా బాబా చూస్తున్నారు. మంచిది, చాలా మంచిది. మధ్యమధ్యలో బాబా పరీక్ష పెడతారు. ఈరోజు మురళీ ఎవరు వినలేదో టీచర్ వ్రాసి పంపాలి. ఇష్టమే కదా! మంచిది.

ఈరోజు బ్రహ్మాబాబా ప్రతి బిడ్డను కలుసుకుని, నయనాల ద్వారా చాలా చాలా స్నేహాన్ని ఇస్తున్నారు. మంచిది. నలువైపుల పిల్లల నుండి సందేశం వచ్చింది. నలువైపుల నుండి వచ్చిన ప్రేమపూర్వక మదురాతి మధుర భావాలు లేదా భిన్న భిన్న యొక్క స్మృతి, నలువైపుల

Created by Universal Document Converter

నుండి రకరకాల ఉత్తరాలు వచ్చాయి. అందరికీ బాప్‌దాదా బదులు ఇస్తున్నారు ప్రతి ఒక్క బిడ్డ బాబా యొక్క స్నేహంలో, బాబా యొక్క మనస్సులో ఇమిడి ఉన్నారు. బాబా యొక్క మరియు పిల్లల యొక్క ఈ స్నేహం అవినాశి మరియు సంగమయుగం అంతా ఈ తండ్రి పిల్లల యొక్క కలయిక నిశ్చితం. మంచిది.

ఇప్పుడు సమ్ముఖంగా ఉన్న పిల్లలకు, దూరంగా ఉన్నా కానీ చూస్తు న్నారు. బాప్‌దాదా విన్నారు నలువైపుల ప్రతి దేశంలో సెంటర్‌కి వెళ్ళి చూస్తున్నారు, వింటున్నారు అందుకోసం ప్రయత్నాలు చేస్తున్నారు. రాత్రి ఎన్ని గంటలు అయినా కానీ చూస్తున్నారు. ఈ విజ్ఞాన సాధనాలు కూడా మీకోసమే వెలువడ్డాయి. మరియు మీకే లాభం కూడా. విజ్ఞానం ద్వారా వినాశనం కూడా అవుతుంది కానీ అది కూడా మీ రాజ్యం కోసమే. నలువైపుల ఉన్న స్నేహి పిల్లలకు విశేషంగా బ్రహ్మాబాబా యొక్క ప్రియస్మృతులు, మనస్పూర్వక పాలన, మనస్పూర్వక ప్రేమను స్వీకరించండి.

ప్రశ్నలు

1. సేవలో సఫలతకి సాధనం ఏమిటి?
2. భక్తిమార్గంలో బ్రహ్మకు కమలాసనం చూపించారు ఎందుకు?
3. ఆత్మలో శక్తి తక్కువ అయితే ఏమి చేయాలి?
4. బ్రహ్మాబాబాకి దేనిపై చాలా ప్రేమ ఉండేది?

## మీ భాగ్యం మరియు ప్రాప్తులను స్మృతిలో ఉంచుకుని సదా హర్షితంగా లేదా సంతుష్టంగా ఉండండి, దృష్టి, వృత్తి మరియు ప్రవృత్తి ద్వారా సంతుష్టతను అనుభవం చేయించండి ....02-02-11

ఈరోజు బాప్‌దాదా పిల్లలందరినీ చూసి సంతోషిస్తున్నారు. ప్రతి ఒక్కరు పరమాత్మ ప్రేమ ద్వారా చేరుకున్నారు. ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక్కరి మస్తకంలో భాగ్యరేఖలను చూస్తున్నారు. ఇటువంటి భాగ్యం మరియు ఇంత గొప్ప భాగ్యం కల్పమంతటిలో ఎవరికీ ప్రాప్తించలేదు ఎందుకంటే భాగ్యం ఇచ్చేవారు స్వయం భాగ్యవిధాత. ప్రతి ఒక్కరి మస్తకంలో భాగ్యసితార మెరుస్తూ కనిపిస్తుంది. నోటిపై మధుర మాట యొక్క రేఖ మెరుస్తూ ఉంది, పెదవులపై మధుర చిరునవ్వు యొక్క రేఖ మెరుస్తూ ఉంది. మనస్సులో మనోభిరాముని ప్రేమలో లవలీనం అయిపోయే రేఖ మెరుస్తూ ఉంది. చేతుల్లో సర్వ ఖజానాలతో శ్రేష్టత యొక్క రేఖ మెరుస్తూ ఉంది. పాదాలలో ప్రతి అడుగులో కోటానుకోట్ల సంపాదన చేసుకునే రేఖ మెరుస్తూ ఉంది. ఇప్పుడు ఆలోచించండి ఇటువంటి భాగ్యం మరెవరికైనా ఉంటుందా? అందువలనే మీ స్మృతిచిహ్న చిత్రాల దగ్గర కూడా మీ భాగ్యాన్ని వర్ణిస్తూ ఉంటారు. ప్రతి ఒక్క బిడ్డకి ఇటువంటి భాగ్యం స్వయంగా భాగ్యవిధాత తయారుచేశారు.

బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డ యొక్క భాగ్యాన్ని చూసి ఓహో పిల్లలూ ఓహో అంటూ శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఈ భాగ్యం ఈ సంగమయుగంలోనే లభిస్తుంది మరియు ఉంటుంది. సంగమయుగం యొక్క సుఖం అన్ని యుగాల కంటే శ్రేష్టమైనది. సత్యయుగ భాగ్యం కూడా సంగమయుగ

Created by Universal Document Converter

పురుషార్థానికి ప్రాలబ్ధమే అందువలన సంగమయుగం యొక్క ప్రాప్తి సత్యయుగ ప్రాలబ్ధం కంటే గొప్పది. మీ భాగ్యంలో లీనమైపోండి. ఏది జరుగుతున్నా కానీ మీ భాగ్యాన్ని స్మృతిలోకి తెచ్చుకోండి. అప్పుడు ఏ మాట వస్తుంది? ఓహో నా శ్రేష్ఠ భాగ్యం! ఎందుకంటే భాగ్యాన్ని ఇచ్చిన దాత స్వయంగా మీ తండ్రి. భాగ్యవిధాత ద్వారా ప్రతి ఒక్కరికి భాగ్యం లభించింది. మేము ఇంత భాగ్యవంతులం అని మీకు తెలుసా? అప్పుడప్పుడు తెలుస్తుందా? లేక సదా నషా ఉంటుందా? మిమ్మల్ని చూసి ప్రపంచం వారు అడుగుతారు మీకు ఏమి లభించింది అని. అప్పుడు మీరు ఏమి సమాధానం చెప్తారు? పొందవలసిందేదో పొందాము. పొందారు కదా, చేయి ఎత్తండి. పొందారు, మంచిది. పొందారా? గర్వంగా చెప్తున్నారా, మాకు ఏది లోటు లేదు అనే నషా ఉంది కదా? ఎలా లభించింది? కేవలం బాబాని తెలుసుకున్నారు, అంగీకరించారు, మీ వారిగా చేసుకున్నారు అంతే భాగ్యం లభించేసింది. ఈ భాగ్యాన్ని ఎంతగా స్మృతిలోకి తెచ్చుకుంటూ ఉంటారో అంతగా హర్షితంగా ఉండగలరు. భాగ్యవంత ఆత్మ యొక్క ముఖం సదా హర్షితంగా ఉంటుంది.
ఉంటాది కాదు, ఉంటుంది. వారి దృష్టి, వారి వృత్తి మరియు వారి ప్రవృత్తి సదా సంతుష్టంగా ఉంటాయి, స్వయం సదా సంతుష్టంగా ఉంటారు మరియు ఇతరులను కూడా సంతుష్టం చేస్తారు. మరయితే మీ అందరికీ సంతుష్టత యొక్క నషా ఉంటుందా? ఎందుకంటే సంతుష్టతకు ఆధారం సర్వప్రాప్తులు. అప్రాప్తియే అసంతుష్టతకు ఆధారం. మీరు ఏమి అనుభవం చేసుకుంటున్నారు? ఏ వస్తువైనా అప్రాప్తిగా ఉందా లేక సర్వప్రాప్తులు ఉన్నాయా? ప్రాప్తి యొక్క నషా ఉందా? ఉంది, సదా ఉందా లేక అప్పుడప్పుడు ఉంటుందా? పొందవలసిందేదో పొందాము అని అంటూంటారు. ఎక్కడ సర్వప్రాప్తులు ఉంటాయో అక్కడ అసంతుష్టత యొక్క పేరే ఉండదు.

అయితే బాప్‌దాదా దేశ విదేశాలు, ఎన్నో దేశాల నుండి పిల్లలందరు ఇక్కడ కలిసారు కానీ అందరి కంటే దూరం నుండి వచ్చిన వారు ఎవరు? అమెరికా వారు దూరం నుండి వచ్చినట్లా? మరయితే బాబా ఎక్కడి నుండి వచ్చారు? అమెరికా అయితే ఈ లోకంలోనే ఉంది కానీ బాప్‌దాదా ఎక్కడ నుండి వచ్చారు? పరంధామం నుండి, బ్రహ్మాబాబా కూడా సూక్ష్మవతనం నుండి వచ్చారు. మరయితే ఎవరు దూరం నుండి వచ్చినట్లు? అందరి కంటే దూరం ఎవరిది? ఇది తండ్రి మరియు పిల్లల యొక్క ప్రేమ దృశ్యం. నా బాబా అని మీరన్నారు మరియు నా పిల్లలు అని బాబా అన్నారు. కేవలం ఒకరిని తెలుసుకోవటం ద్వారా ఎంత వారసత్వం లభించింది! ప్రపంచంలోని వారు సుఖం కోసం, శాంతి కోసం వెతుకుతూ ఉన్నారు. ఎక్కడ శాంతి లభిస్తుంది, ఎక్కడ సుఖం దొరుకుతుంది అని వెతుకుతూ ఉన్నారు కానీ మీ జీవితం సుఖశాంతి సంపన్నంగా అయిపోయింది. ఇప్పుడు బాప్‌దాదా చెప్తున్నారు, బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు అని అడుగుతున్నారు పిల్లలు. బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డ నుండి కోరుకునేది ఏమిటంటే ప్రతి ఒక్కరు సదా స్వరాజ్యాధికారి అయ్యి ఉండాలి. అప్పుడప్పుడు కాదు ఎందుకంటే ఇప్పటి స్వరాజ్యం అధికారం యొక్క వరదానం బాబా ఈ సంగమయుగం అంతటికీ ఇచ్చారు. కొంచెంగా కాదు, అప్పుడప్పుడు కూడా కాదు, సదా. మరయితే ఆలోచించండి, సదాకాలికంగా స్వరాజ్యాధికారిగా ఉంటున్నారా? ఎందుకంటే బాప్‌దాదా చెప్పారు, మీరు కర్మేంద్రియాలన్నింటికీ అంటే మనస్సు, బుద్ధి, సంస్కారాలకు కూడా యజమాని. అన్నింటినీ నావి అంటారు కదా, నేను అని అనరు, నావి అని అంటారు. మనస్సు, బుద్ధి, సంస్కారాలు నావి అంటారు, నావి అనే దానిపై సదా అధికారం
Created by Universal Document Converter

ఉంటుంది కదా! మరయితే ఈ మనస్సు, బుద్ధి, సంస్కారాలపై పూర్తి అధికారులేనా, అటువంటి వారినే స్వరాజ్యాధికారి అని అంటారు. మీరు ఎలా ఆజ్ఞాపిస్తే దాని అనుసారంగా అవి కార్యం చేయడానికి నిమిత్తమవ్వాలి. కానీ దీని కొరకు నడుస్తూ, తిరుగుతూ యజమాని స్థితి యొక్క నషా ఉండాలి. నిశ్చయం మరియు నషా.

ఇప్పుడు ఆత్మలకు మనస్సు ద్వారా కూడా సేవ చేసే సమయం. ఓ పూర్వీకులూ! మాకు కొంచెం సుఖశాంతి కిరణాలను ఇవ్వండి! అని అరుస్తూ ఉన్నారు. అయితే ఓ పూర్వీకులూ! మీకు ఆ దు:ఖీల పిలుపు వినిపిస్తుందా? బాప్‌దాదా అయితే సూచన ఇచ్చేశారు; కొన్ని ఆపదలు అకస్మాత్తుగా రానున్నవి, దీని కొరకు సెకండులో బిందువు పెట్టాలి. అభ్యాసం కూడా చేస్తున్నారు ఎందుకంటే ఆ సమయం పురుషార్థం యొక్క సమయంగా ఉండదు, అభ్యాసం చేయండి. బిందువు పెడితే అది ఆశ్చర్యార్థకంగా కాకూడదు. అందువలన పురుషార్థానికి ఇప్పుడే సమయం లభించింది. ఆ సమయం ప్రత్యక్షంగా చేసే సమయం. అందువలన ఇప్పటి నుండి అభ్యాసం చేస్తూ ఉన్నారు. బాప్‌దాదా ఫలితం చూస్తున్నారు. ఇది ధ్యాసలో ఉంది, చేస్తున్నారు కూడా కానీ మరింత ధ్యాస పెట్టాలి అని అండర్‌లైన్ చేస్కోండి. చూడండి, పురుషార్థం ఎంత సహజమో! నేను బిందువు, పెట్టాల్సింది కూడా బిందువే; కేవలం ధ్యాస పెడితే సరి.

**1. బాప్‌దాదా పిల్లలకు విశేష బహుమతి ఇస్తున్నారు - పిల్లలూ! సదా నేను మీకు తోడుగా ఉన్నాను. బాబా అనగానే పిల్లల కోసం బాబా సదా హాజరవుతారు. భగవంతుడు హాజరు అని అంటూంటారు కదా, బాబా సర్వవ్యాపి కాదు కానీ పిల్లల ముందు హాజరవుతారు. భగవంతుడు తోడుగా ఉన్నప్పుడు విజయీగా అవ్వటం కష్టమేమిటి! విజయం మీ జన్మసిద్ధ అధికారం. కేవలం నా బాబా అన్నారంటే ఇక విజయీలే. అందువలన ఎవరైతే స్మృతిలో ఉంటారో వారికి సదా విజయీగా అవ్వటం అతి సహజం. కష్టమేమీ లేదు. ఎక్కడ భగవంతుడు ఉంటారో అక్కడ విజయం ఉండే ఉంటుంది.** ఈరోజు బాప్‌దాదా పిల్లలందరిని చూసి సంతోషిస్తున్నారు; ఎంత స్నేహంతో, ఎన్ని సాధనాలతో వచ్చారు? శరీరం ద్వారా అయితే రైలులో లేదా విమానంలో వచ్చారు కానీ ప్రేమ అనేది మనస్సు ద్వారా ఇక్కడికి తీసుకువచ్చింది. ధైర్యం మీది, సహాయం బాబాది. ఇప్పుడు బాప్‌దాదా ఇదే కోరుకుంటున్నారు - ప్రతి బిడ్డ ప్రతి కర్మలో తన యొక్క స్వరాజ్య ఆసనంపై ఆసీనులై ఉండాలి. మంచిది.

ఈరోజు మొదటిసారిగా ఎవరైతే వచ్చారో వారు చేతులెత్తండి. చాలామంది ఉన్నారు. మంచిది, రావటం ఎలాగైతే మొదటిసారో అలాగే మొదటి నెంబరులోకి రావాలి.రావాలి కదా? బాబా యొక్క వరదానం ఏమిటంటే ఎవరైతే ధైర్యం పెట్టుకుంటారో వారికి బాబా యొక్క సహాయం లభిస్తుంది మరియు ధైర్యంతో ఎంత ముందుకి వెళ్ళాలంటే అంత ముందుకి వెళ్ళే అవకాశం ఉంది. ఎందుకంటే బాగా ఆలస్యం అనే బోర్డు ఇంకా పెట్టలేదు. **2. స్మృతిలో ఉండండి మరియు మీకు ఏవైతే ప్రాప్తులు లభించాయో ఆ ప్రాప్తులతో ఇతరులకు సేవ చేయండి. ఎంత సేవ చేస్తారో అంతగా ఆశీర్వాదాలు లభించి అవి మిమ్మల్ని ముందుకి తీసుకువెళ్తాయి. సందేశం ఇస్తూ వెళ్ళండి ఆ తర్వాత వారి అదృష్టం. కానీ మీరు సందేశం ఇవ్వండి. మీ పుణ్యాన్ని జమ చేసుకుంటూ ఉండండి. ఆ పుణ్యమే మిమ్మల్ని ముందుకి తీసుకువెళ్తూ ఉంటుంది.** మంచిది. అన్నివైపుల ఉన్న పిల్లలకు బాప్‌దాదా ప్రియస్మృతులతో పాటు శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు. సదా ఉత్సాహ

Created by Universal Document Converter

ఉల్లాసాలతో ముందుకి వెళ్తూ ఉన్నారు మరియు వెళ్తూ ఉండాలి. ఏ కారణంగానైనా, ఏ విషయం వలన అయినా ఉత్సాహ ఉల్లాసాలు తక్కువ అవ్వకూడదు. విషయాలు జరుగుతాయి కానీ పురుషార్థం మరియు బాబా ప్రేమ మీవి అందువలన ఎప్పుడూ కూడా మీ బుద్ధిని బాబాపై తప్ప మరే విషయాలలో బిజీగా ఉంచ కూడదు. బాబా మరియు బాబా మురళీ మరియు బాబా సేవ చేస్తూ ఉండాలి. మంచిది. ఇప్పుడు చెప్పేది ఏముంది, వెంటే ఉండాలి కదా. కనుక సెలవు తీసుకుంటున్నాను అని కూడా చెప్పలేను ఎందుకంటే వెంటే ఉంటాము, వెంటే వెళ్తాము మరియు వెంటే వస్తాము. మంచిది.

ప్రశ్నలు

1. అతి సహజంగా విజయీగా అవ్వటం ఎలా?
2. ఆశీర్వాదాలను, పుణ్యాన్ని జమ చేసుకోవటం ఎలా?

## మనసాసేవ ద్వారా ఆత్మలకు సహాయాన్నిచ్చే సేవ చేస్తూ, చాలాకాలం నుండి తీవ్ర పురుషార్థం చేసి ఎవరెడీగా ఉంటే మాలలో మణిగా అవుతారు ....17-02-11

ఈరోజు స్నేహ సాగరుడు తన స్నేహి పిల్లలను కలుసుకునేటందుకు వచ్చారు. నా బాబా రండి! అంటూ పిల్లలు బాబాని గుర్తు చేసుకున్నారు, బాబా కూడా నా స్నేహి పిల్లలూ! అంటూ స్నేహానికి ఆకర్షితం అవుతారు. ప్రతి ఒక్క బిడ్డ బాబాని తమవారిగా చేసుకున్నారు మరియు బాబా ప్రతి బిడ్డను నా బిడ్డా! అంటూ తనలో నింపుకున్నారు. అద్భుతం. పిల్లలు నా బాబా అన్నారు, ఆ నా అనే మాటలో ఎంత స్నేహం నిండి ఉందంటే బాబా కూడా నా పిల్లలు అనేశారు. స్నేహం ఎలా తయారుచేసిందో కదా! ప్రతి బిడ్డ యొక్క మస్తకంలో ఈరోజు స్నేహం యొక్క అలలు వస్తూ కనిపించాయి. అవి చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు. స్నేహమే మనస్సుని తనదిగాచేసుకునే సాధనం. ప్రతి ఒక్క బిడ్డలో ఈరోజు స్నేహం యొక్క అలలు వస్తూ ఉండటం చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు.

**1.** ఇప్పుడు ఒక అయిదు నిమిషాలు అందరిచే ఒక వ్యాయామాన్ని బాప్‌దాదా చేయిస్తున్నారు. మీ మనసా శక్తి ద్వారా సృష్టిలో ఎవరైతే మీ భక్తులు ఉన్నారో లేదా అనేక దు:ఖి, అశాంతి ఆత్మలు ఉన్నారో వారు మిమ్మల్ని జ్ఞాపకం చేస్తూ ఉన్నారు. ఓ పూర్వీకులూ మాకు కొంచెం సమయం శాంతినివ్వండి, దోసిలితో కొంచెం సుఖం ఇవ్వండి, రక్షించండి అంటున్నారు. కనుక ఇక్కడ కూర్చుని ఉండగానే ఆ ఆత్మలను ఎదురుగా తెచ్చుకోండి. రక్షించండి! రక్షించండి! అనే పిలుపు వినవస్తూ ఉంది. అటువంటి ఆత్మలకు మీ మనసాశక్తి ద్వారా సుఖశాంతి కిరణాలను ప్రసరింపజేయండి. రోజంతటిలో మాటిమాటికి ఈ మనసాసేవ చేస్తూ ఉండండి. ఎందుకంటే బాబాతో పాటు పిల్లలైన మీరు కూడా విశ్వసేవకులు. రోజంతా వాణి ద్వారా ఎలాగైతే సేవకు నిమిత్తమవుతున్నారో అలాగే మధ్యమధ్యలో మనసాసేవ యొక్క అభ్యాసం కూడా చేస్తూ ఉండండి. దీనిలో మీకు కూడా లాభం ఉంది, ఎందుకంటే మీ మనస్సు సదా సేవలో నిమగ్నమై ఉంటే

Created by Universal Document Converter

**మధ్యమధ్యలో మీ దగ్గరకి వచ్చే మాయా తప్పు సంకల్పాలు లేదా వ్యర్థ సంకల్పాల నుండి రక్షించబడతారు. శ్రమించవలసి ఉండదు.** ఇప్పుడు బాప్‌దాదా అడుగుతున్నారు, ఎలా ఉన్నారు? అని అంటే ఏమి జవాబు ఇస్తున్నారు? పురుషార్థం చేస్తున్నాం కానీ అప్పుడప్పుడు... అంటున్నారు. సదాకాలిక పురుషార్థం నడవటం లేదు. కనుక బాప్‌దాదా పిల్లలందరి నుండి ఈ రికార్డ్ చూడాలనుకుంటున్నారు, అప్పుడప్పుడు అనే మాట సమాప్తి అయిపోవాలి. ఇది జరుగుతుందా? అప్పుడప్పుడు అనేది సమాప్తి అయిపోతుందా? సమయానికి తయారైపోతారా? అవుతున్నారు మరియు అవ్వవలసిందే.... ఇలా అనడానికి బదులు ఇప్పుడు ఎవరెడీగా కాగలరా? ఎందుకు? ఎవరెడీగా ఉండే అభ్యాసం, మాయాజీత్, మన్‌జీత్, జగత్‌జీత్ యొక్క సంస్కారం కూడా చాలా సమయం నుండి తయారుచేసుకుంటేనే అంతిమ సమయంలో కూడా ఈ చాలాకాలం యొక్క అభ్యాసం విజయిగా తయారుచేసి మిమ్మల్ని మాలలో విశేష మణిగా చేస్తుంది. పాస్‌విత్‌ఆనర్ అవుతారు. కేవలం పాస్ కాదు, పాస్‌విత్‌ఆనర్, అయితే చెప్పండి, ఈ ధైర్యం ఉంది కదా? ద్వాపరయుగం నుండి మొదలుకుని ఇప్పటి వరకు పూజ్యులుగా అవుతారు అంటే మాలలో మణిగా అవుతారు. మిమ్మల్ని మీరు మాలలో మణిగా చేసుకోవాలనే శుద్ధ సంకల్పం ఉంది కదా!

బాప్‌దాదా కూడా రోజూ అమృతవేళ తన యొక్క మాలలోని మణులను చూస్తారు మరియు విశేషంగా కలుసుకుంటారు. అయితే మీరందరు మిమ్మల్ని మీరు మాలలో మణిగా భావిస్తున్నారా? 16 వేల మాల మరొకటి కూడా ఉంది అయినా కానీ అది కూడా రెండవ మాల అయ్యింది కదా! ఎవరైతే మహిమ మరియు పూజకు యోగ్యంగా అవుతారో వారే మొదటి మాల. అయితే ఈరోజు బాప్‌దాదా ఆ మణులను చూస్తున్నారు. ఎందుకంటే బ్రహ్మాబాబాతో పాటు విశేష రాజ్యాధికారులుగా వారే అవుతారు. కనుక ఈరోజు బ్రహ్మాబాబా తన యొక్క ఇప్పటి తీవ్ర పురుషార్థి మరియు భవిష్య రాజ్యాధికారులను చూస్తున్నారు. సింహాసనంపై అయితే ఇద్దరే కూర్చుంటారు కానీ వారితో పాటు ఉండేవారే మొదటిమాల. అయితే మిమ్మల్ని మీరు పరిశీలించుకున్నారా? బాప్‌దాదాతో పాటు వెళ్తారు ఎందుకంటే ఇప్పుడు మీ అందరిది తిరుగుప్రయాణం. వెళ్ళవలసినప్పుడు ఇక బాబాతో పాటు వెళ్ళాలి, ఒంటరిగా వెళ్ళకూడదు. అయితే **2. బాబా వెంట వెళ్ళే సమీప మణులుగా ఎవరు అవుతారు? ఎవరైతే చాలాకాలం నుండి తీవ్రపురుషార్థిగా ఉంటారో వారు అవుతారు. పురుషార్థి కాదు, అప్పుడప్పుడు చేసేవారిగా కూడా కాదు. చాలాకాలం నుండి బాబా సమానంగా ఉండేవారే రాజ్యాధికారి అవుతారు.** అయితే మిమ్మల్ని మీరు ఏమని భావిస్తున్నారు? తీవ్రపురుషార్థులేనా? నేను పురుషార్థి వరుసలో ఉన్నాను అని ఎవరైతే అనుకుంటున్నారో వారు చేయిఎత్తండి. తీవ్రపురుషార్థులు పెద్దగా చేయి ఎత్తండి. చేయి చిన్నగా ఎత్తుతున్నారు. మంచిది. చాలామంది ఎత్తుతున్నారు. చేయి పెద్దగా ఎత్తండి, చిన్నగా కాదు. మంచిది.

బాప్‌దాదా అయితే రోజూ పిల్లల యొక్క చార్ట్ చూస్తారు. ఎక్కువమంది తీవ్రపురుషార్థిగా కూడా ఉన్నారు. కానీ దాంతోపాటు అప్పుడప్పుడు అనే మాట కూడా కలపవలసి వస్తుంది. కానీ బాబా ఎందుకు చెప్తున్నారు? దయచేసి ధ్యానపెట్టండి, సూక్ష్మ సంకల్పంలో కూడా అలజడి ఉండకూడదు. అచంచలం మరియు స్థిరం, చాలాకాలం నుండి శుద్ధ సంకల్పధారిగా అవ్వవలసిందే. కొంతమంది పిల్లలు చాలా మధురాతి మధుర ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. బాబా మేము తయారైపోతాం అంటున్నారు. కానీ **3. సమయం సమీపంగా వచ్చే కొలదీ పరిస్థితులు**

Created by Universal Document Converter

అలజడిలోకి తీసుకువస్తాయి. అప్పుడు వైరాగ్యం స్వతహాగానే వస్తుంది కానీ అప్పుడు మీ టీచర్ ఎవరు అయినట్లు? సమయమా లేక బాబాయా? సమయం అయితే మీ రచన. బాప్‌దాదా ఇప్పుడు సూచన ఇస్తున్నారు చాలాకాలం యొక్క తీవ్రపురుషార్థం అంతిమంలో పాస్‌విత్‌ఆనర్‌గా చేస్తుంది. పాస్ అయితే అందరు అవుతారు కానీ పాస్‌విత్‌ఆనర్‌గా అయ్యేవారు చాలా సమయం యొక్క నిరంతర తీవ్ర పురుషార్థిగా ఉండటం అవసరం. అందువలన ఈరోజు తారీఖుని నోట్ చేసుకోండి. ఒకవేళ ఇప్పుడు కూడా అప్పుడప్పుడు... ఏదొకటి... అయిపోతాము... చేసేస్తాము... ఇలాంటి మాటలు ఇక ముందు కూడా చెప్తారా. బాబా ప్రేమ అయితే సదా ఉంటుంది, చివరి పూసపై కూడా బాబాకి ప్రేమ ఉంటుంది. ఎందుకు? మనస్సుతో నా బాబా అన్నారు కనుక ఈనాటి గొప్ప గొప్ప ఆత్మలు కూడా నా బాబా అని అనటం లేదు కానీ వారు నా బాబా అని అంగీకరించారు అందువలన వారంటే కూడా బాబాకి ప్రేమ. పిల్లలతో బాబా ప్రేమ సదా ఉంటుంది. అంతిమం వరకు ఉంటుంది, చివరి వారిపై కూడా ఉంటుంది. స్నేహమే మిమ్మల్ని బాబావారిగా చేసింది. బాప్‌దాదా ఇది కూడా చెప్పారు – స్నేహం అనేది ఎక్కువమంది పిల్లలకు ఉంది కానీ కేవలం స్నేహమే కాదు, శక్తి కూడా కావాలి. తీవ్రపురుషార్థం కూడా కావాలి. ఇప్పుడిక శివరాత్రి కూడా రానే వచ్చింది, బాబా యొక్క అవతరణతో పాటు పిల్లల యొక్క అవతరణ కూడా. అయితే బాప్‌దాదా అనుకుంటున్నారు – ఈ శివరాత్రికి ప్రతి బిడ్డ తమని తాము సాధారణ పురుషార్థి నుండి తీవ్ర పురుషార్థిగా చేసుకునే సంకల్పం తీసోవాలి. జరుగుతుందా? శివరాత్రికి మీతో మీరు ధృడ సంకల్పం చేయండి. వ్రాయనవసరం లేదు, క్లాసులో చెప్పక్కర్లేదు కూడా కానీ బాబాతో మనస్సులో సంకల్పం చేయండి శివరాత్రికి మేము అప్పుడప్పుడు అనే మాటను మా పురుషార్థం అనే నిఘంటువు నుండి తీసేస్తాం అని. జరుగుతుందా? ఇదేమి గొప్ప విషయం అనేవారు చేయిఎత్తండి. ఆలోచించారు మరియు అయ్యారు, ధైర్యం పెట్టుకునేవారు చేయి ఎత్తండి. మంచిది, సంతోషం చేశారు.

బాప్‌దాదాకి అయితే పిల్లలపై నమ్మకం ఉంది. ఇప్పటి నుండే కోటానుకోట్ల కోటానుకోట్ల రెట్లు శుభాకాంక్షలను పిల్లలకు ఇస్తున్నారు. ఓహో పిల్లలూ ఓహో!! ధైర్యం గల పిల్లలు. మీ ధైర్యం మరియు బాబా సహాయం అయితే తప్పక ఉంటుంది. ఇప్పుడు ఒక విషయం చేయండి. మీ మనస్సుని బిజీగా ఉంచు కునేటందుకు ఇంతకు ముందు బాబా చెప్పారు కదా సెకండులో ఆపేయాలి, మీరు బిందువు మరియు బిందువు పెట్టాలి మరియు అందరినీ బిందు రూపంలో చూడాలి. చూసేదే బిందువుని అయినప్పుడు మరే సంకల్పాలు రావు. మనసాసేవపై ధ్యాస పెట్టాలి. ఇంతమంది దు:ఖి ఆత్మలు అరుస్తూ ఉన్నారు, వారికి కిరణాలు ఇచ్చే సేవలో కూడా అదనంగా మనస్సుని ఉపయోగించండి. మనసాసేవ చాలా శ్రేష్ఠ సేవ. దాని ద్వారా దు:ఖిలకు లాభం మరియు మీకు కూడా లాభం. రెండు లాభాలు. వాచా ద్వారా సేవ చేస్తున్నారు, సేవ పెరుగుతుంది కూడా, మనస్సుతో చేస్తున్నారు, సంఖ్య కూడా పెరుగుతుంది, సేవాకేంద్రాలు కూడా పెరుగుతున్నాయి. అదేవిధంగా ఇప్పుడు మనస్సు ద్వారా విశేషాత్మలకు సహాయాన్ని అందించే సేవ కూడా చేస్తూ ఉండండి. మనస్సుని తేలికగా వదిలేయకండి. మనస్సు ద్వారా శక్తులను ఇవ్వటం, నోటి ద్వారా వాచా సేవ, కర్మలో గుణాల ద్వారా సేవ, సంబంధ సంప్రదింపుల ద్వారా సంతోషాన్ని ఇచ్చే సేవ ఇలా రకరకాల సేవలతో పాటు సేవలో మనస్సుని నిమగ్నం చేయండి.

Created by Universal Document Converter

ఎందుకంటే విశ్వమంతటిలో ధనవంతులు ఎవరు? మీరే కదా! మీకు ఎన్ని ఖజానాలు లభించాయి! కనుక ప్రతి ఖజానాతో సేవ చేయండి. ఖజానాలను ఎంతగా సేవలో ఉపయోగిస్తారో అంతగా ఖజానాలు పెరుగుతూ ఉంటాయి అందువలన ఇప్పుడు ఎలాగైతే స్వ సేవ గురించి ధ్యాస పెడుతున్నారో అదేవిధంగా మీ దు:ఖీ ఆత్మలకు, మీ భక్తులకు మనస్సు ద్వారా కిరణాలను ఇచ్చే సేవపై కూడా ధ్యాస  పెట్టి రోజంతా  చేస్తూ ఉండండి. బాగా అరుస్తున్నారు, మీకు వినబడటం లేదా? ఎక్కువమందికి ప్రతి ఇంట్లో ఏదొక కారణంగా దు:ఖం. ఇటువంటి దు:ఖీలకు సుఖం ఇచ్చేవారు ఎవరు? చెప్పండి, ఎవరు? మీరు కదా! కనుక రోజంతటిలో పరిశీలించుకోండి ఎంత సమయం స్వయానికి ఇస్తున్నారో అంతగానే మనసాసేవ కోసం కూడా సమయాన్ని ఇస్తున్నారా? దయాహృదయులు కదా! కనుక దు:ఖీలపై దయ చూపించండి. ఓ తల్లీ తండ్రీ దు:ఖీలపై దయ చూపండి అంటూ పాట  కూడా ఉంది కదా! బాప్‌దాదా అయితే చాలా పిలుపులు వినవలసి వస్తుంది. మీకు తక్కువగా వినిపిస్తున్నాయి కానీ ఇప్పుడు వినండి. వారు ఎక్కడికి వెళ్తారు. వారు మీ సోదరీ సోదరులే కదా! మీకు మీరు కూడా లాభపడండి, మనస్సుని బిజీగా ఉంచండి మరియు దు:ఖీల యొక్క దు:ఖాన్ని హరించండి. అరుస్తున్నారు, మనస్సు అరుస్తూ ఉంది. బాప్‌దాదా అయితే వింటున్నారు, పిల్లలను జ్ఞాపకం చేసుకుంటున్నారు ఓ నా ప్రియమైన పిల్లలూ, గారాభ పిల్లలూ! ఇప్పుడు దయాహృదయాన్ని ధారణ చేయండి. మీ బ్రాహ్మణులలో కూడా ఒకరికొకరు సహయోగి అవ్వండి. ఎటువంటి సంస్కారం ఉన్నా కానీ మీ పని ఏమిటి? సంస్కారాలతో ఘర్షణ పడటమా లేక వారిని కూడా సంస్కారాల ఘర్షణ నుండి విడిపించటమా? దు:ఖహర్త సుఖకర్త అని మీకు  బిరుదు కూడా ఉంది కదా! మీరు బాబాకి సహాయకారులు కదా! బాబా సహాయకారులూ ఏమి సంకల్పం చేశారు? ఈ విశ్వంలో దు:ఖం అశాంతి నుండి సుఖ శాంతులను స్థాపించాల్సిందే. స్థాపించాలి కదా! చేయి ఎత్తండి. చేయాలా? కేవలం చూడాలా, అవుతూ ఉంది, ఇప్పుడు మారనున్నది అని. బ్రాహ్మణాత్మ అయినా కానీ వీరు ఇలా చేస్తున్నారు అని కేవలం చూస్తూ ఉండి పోకండి, వారిని వాచా ద్వారా మరియు మనసా సంకల్పం ద్వారా పరివర్తన చేయండి. బాప్‌దాదా వింటూ ఉంటారు, బాప్‌దాదాకి విషయం ఇచ్చేశారు, ఇచ్చేసిన తర్వాత ఇక మీరు బాప్‌దాదా యొక్క ఆజ్ఞానుసారం నడవండి, బాధ్యులు బాప్‌దాదా, ఆయనతో పాటు అమూల్యమైన నిమిత్త పిల్లలు. మీ మనస్సుని వ్యర్ధ సంకల్పాలతో నింపుకోవడానికి బదులు దు:ఖీ ఆత్మలకు, వారు బ్రాహ్మణులైనా మరెవరైనా కానీ అలజడిలో ఉన్న ఆత్మకు సహయోగాన్నివ్వండి. సహయోగి అవ్వండి. మంచిది.

ఇప్పుడు ఈరోజు మొదటిసారిగా వచ్చినవారు నిల్చోండి. అందరు చూశారు. మొదటిసారిగా వచ్చిన వారి యొక్క సభలో బాప్‌దాదా జన్మదినోత్స వాన్ని జరుపుకుంటున్నారు. సంబంధంలోనే ఉన్నారు కానీ బాబాని కలయిక జరుపుకునేటందుకు వచ్చారు అంటే ఇక్కడ బ్రాహ్మణ పరివారంలో జన్మదినోత్స వం జరుపుకుంటున్నారు. బాప్‌దాదాకి సంతోషంగా ఉంది, మొదటి నుండే సంబంధంలో ఉన్నవారి గురించి చెప్పటం లేదు, మధువనానికి మొదటిసారిగా వచ్చినవారికి బ్రాహ్మణుల మధ్య మహోత్సవం జరుపుతున్నారు. ఇంతమంది బ్రాహ్మణాత్మల యొక్క శుభాకాంక్షలు మీకు లభిస్తున్నాయి. కానీ దానికంటే ముందు ఇది ఆలోచించండి, స్థాపన సమయం తర్వాత ఆలశ్యంగా ఇక్కడికి వచ్చారు కదా అందువలన ఏదైతే ఇక మిగిలిన సమయం ఉందో దానిలో

Created by Universal Document Converter

తీవ్ర పురుషార్ధం చేయాలి, సమయాన్ని వ్యర్థం చేయకూడదు. ఒక నిమిషంలో పది నిమిషాల పని చేయాలి. ధ్యాస పెట్టాలి. తీవ్ర పురుషార్ధం చేసి ఎంత ముందుకి వెళ్ళాలనుకుంటే అంత ముందుకి వెళ్ళగలరు. మీ అందరికీ బ్రాహ్మణుల తరపున, బాబా తరపున ఇదే శుభ భావన, శుభ కామన. మంచిది.

**ఎదురుగా కూర్చున్నా కానీ లేక ఎక్కడో ఉండి వింటున్న పిల్లలందరికీ బాప్‌దాదా హృదయపూర్వక ప్రాణప్రదమైన ప్రేమపూర్వక ప్రియస్మృతులు మరియు నమస్తే.**

ప్రశ్నలు

1. మనసాసేవ ఎలా చేయాలి? దాని వలన లాభం ఏమిటి?
2. బాబా వెంట వెళ్ళే సమీప మణులుగా ఎవరవుతారు?
3. పాస్‌విత్‌ఆనర్‌గా ఎవరు అవుతారు?

## ఈ జన్మదినోత్సవమున అందరూ పరస్పరంలో ఉత్సాహ ఉల్లాసాలను ఇచ్చుకుంటూ, సహయోగి అవుతూ వ్యర్థ సంకల్పాలు అనే జిల్లేడు పూలను అర్పించండి. మాస్టర్ సర్వశక్తివాన్ అనే స్వమానం యొక్క ఆసనంపై ఆసీనులై దీనిలో మొదటి నెంబరు బహుమతి పొందండి ....02-03-11

ఈరోజు మీరందరు మరియు నలువైపుల ఉన్న పిల్లలందరు అమృతవేళ నుండి చాలా స్నేహపూర్వక ప్రియస్మృతులతో తమ ప్రేమ మరియు సంతోషాన్ని తెలియజేస్తున్నారు. బాబా కూడా తన గారాభపిల్లలైన మీ అందరికీ కూడా జన్మదిన శుభాకాంక్షలు ఇచ్చేటందుకు వచ్చారు. ఒకొక్క బిడ్డ బాబాకి అతిప్రియం. అందువలన బాప్‌దాదా తన బాహువుల యొక్క మాలతో మీ అందరికీ శుభాకాంక్షలను ఇస్తున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు - మీరైతే ఎదురుగా శుభాకాంక్షలు ఇస్తున్నారు మరియు తీసుకుంటున్నారు కానీ నలువైపుల ఉన్న పిల్లలందరు అనేక స్థానాల నుండి శుభాకాంక్షలు ఇస్తున్నారు. దేశవిదేశాలలో అన్ని వైపుల ఉన్న పిల్లలందరికీ బాప్‌దాదా కూడా స్నేహ పూర్వక శుభాకాంక్షలు ఇస్తున్నారు. బాప్‌దాదా చూస్తున్నారు - ప్రతి ఒక్కరు సంతోషవంతమైన ముఖంతో ప్రేమ సాగరంలో తేలియాడుతున్నారు. బాప్‌దాదాకి సంతోషంగా ఉంది, తండ్రి ఒంటరిగా రారు, పిల్లలతో పాటు వచ్చారు. ఈ జయంతి అన్ని జయంతిల కంటే అద్భుతమైనది. కల్పమంతటిలో తండ్రి మరియు పిల్లలు కలిసి జన్మించే జయంతి ఇది ఒక్కటే. అందువలనే ఈ జయంతిని వజ్రతుల్యజయంతి అని అంటారు. బాబా కూడా విశేషంగా ఆది రత్నాలైన పిల్లలకు విశేష శుభాకాంక్షలు ఇస్తున్నారు. మీరందరు కూడా ఈరోజు శుభాకాంక్షలను తీసుకునేటందుకు వచ్చారా లేక ఇచ్చేటందుకు వచ్చారా? బాబా మాట ఏమిటంటే కలిసే ఉంటాము, కలిసే ఎగురుతాము, కలిసే వస్తాము మరియు బ్రహ్మాబాబాతో పాటు కలిసే రాజ్యం చేస్తాం. వెంటే ఉంటాం అనేది ప్రతిజ్ఞ. మీరు కూడా ఏమంటారు? మేము కూడా ఎక్కడ బాబా ఉంటే అక్కడే కలిసి ఉంటాం అంటారు కదా! తండ్రి పిల్లలతో మరియు పిల్లలు తండ్రితో చేసిన ప్రతిజ్ఞ ఇది.

Created by Universal Document Converter

శారీరకంగా ఎక్కడ ఉన్నా కానీ మీ మనస్సుతో సదా బాబా వెంట ఉన్నారు కదా! అందువలనే బాబాని మనోభిరాముడు అని అంటారు. దీనికి స్మృతిచిహ్నంగా ఇక్కడ దిల్‌వాడా మందిరం ఉంది. అందరి మనస్సుల్లో మనోభిరాముడు ఉన్నారు. **1. బాబా సదా పిల్లలకి చెప్తూ ఉంటారు ఎప్పుడూ కూడా ఒంటరిగా అవ్వకండి. సదా వెంట ఉన్నారు మరియు సదా వెంట ఉండాలి. ఒంటరిగా అయితే మాయ అవకాశం తీసుకుంటుంది. బాబాతో పాటు ఉండటం అంటే లైట్‌హౌస్‌తో పాటు ఉండటం; దాని ద్వారా మాయ దూరం నుండే పారిపోతుంది, మీ దగ్గరకి రాలేదు.** అందువలన పిల్లలు తండ్రితో మరియు తండ్రి పిల్లలతో కలిసే ఉంటారు అనేది ప్రతిజ్ఞ. ఇది మీ అందరి ప్రతిజ్ఞ కూడా కదా! కలిసి ఉన్నాము, కలిసే ఉంటాము. కలిసి ఉండటం బావుందా! చేతులెత్తండి! బాప్‌దాదా చూశారు – ప్రతి ఒక్క బిడ్డ అమృతవేళ బాబాతో మనస్సులోని విషయాలు చాలా చెప్తున్నారు. మామూలుగా అయితే సమయం దొరకదు కానీ అమృతవేళ సమయంలో ప్రతి ఒక్కరు చాలా మధురాతి మధురమైన మనస్సులోని విషయాలు చెప్తున్నారు. బాబా కూడా అందరి మనస్సులోని విషయాలను వింటున్నారు, సమాధానం కూడా ఇస్తున్నారు. **2. అందరికీ ఒక విషయం గురించి చాలా సంతోషం ఉంది, మేము మనస్సుతో నా బాబా అని అంటే బాబా హాజరైపోతున్నారు అని. భగవంతుడు హాజరవుతున్నారు. దీని కోసం కేవలం మనస్సు అవసరం. ఇంకేమీ చేయవలసిన పనిలేదు. మనస్పూర్వకంగా "నా బాబా" అన్నారంటే భగవంతుడు హాజరైపోతారు.**

ఈరోజు బాప్‌దాదా చెవులకు నలువైపుల నుండి ఒక మధురమైన పాట వినబడుతుంది. అది ఏ పాట? నా బాబా, ప్రియమైన బాబా, మధురమైన బాబా. బాప్‌దాదా కూడా పిల్లల స్నేహంలో లీనమైపోయారు మరియు లీనమై ఉన్నారు. మీరు స్నేహంతో చేసిన దివ్యకర్తవ్యాలను బాప్‌దాదా చూశారు. ఇక భక్తులు, వారు కూడా తక్కువ బుద్ధి కలిగినవారేమీ కాదు, వారు కూడా మిమ్మల్ని అనుసరించి మీ స్మృతిచిహ్నాన్ని చాలా మంచిగా తయారుచేశారు. ద్వాపరయుగంలో మొట్టమొదటి జన్మ, సహజంగానే సతోప్రధానంగా ఉంటారు ఎందుకంటే పరంధామం నుండి ఆత్మ అప్పుడే వస్తుంది కనుక. ఈరోజు భక్తుల వైపుకి కూడా బాబా దృష్టి వెళ్ళింది. చాలా యుక్తీయుక్తంగా కాపీ చేశారు భక్తులు. మొట్లమొదట్లో ఉండే మీయొక్క విశేష భక్తులు మీ ప్రత్యక్ష కర్మ ఏవిధంగా ఉందో అదేవిధంగా స్మృతిచిహ్నాన్ని చాలా మంచిగా తయారుచేశారు. మీది ప్రత్యక్షమైనది, వారిది స్మృతిచిహ్నం. మీరు వ్రతం తీసుకున్నారు కదా, ఏ వ్రతం తీసుకున్నారు? పవిత్రత యొక్క వ్రతం తీసుకున్నారు. అందుకని వారు కూడా వ్రతం తీసుకుంటారు. వ్రతాన్ని అయితే కాపీ చేశారు. మీరు ఒక్క జన్మ వ్రతం తీసుకోవటం ద్వారా అనేక జన్మలు ఆ వ్రతం నడుస్తుంది. ఒక్కరోజుకి వారు పవిత్రంగా ఉంటారు మరియు ఆహార పానీయాల శుద్ధత కూడా అవలంభిస్తారు. మీది 21 జన్మల యొక్క వ్రతం వారిది కొద్ది సమయం యొక్క వ్రతం. అదేవిధంగా జాగరణ, మీరు వెలుగులోకి వచ్చారు, విశ్వమంతటి అంధకారాన్ని తొలగించారు. అర్ధకల్పం అంధకారం రానే రాదు. మనస్సు యొక్క అంధకారాన్ని తొలగించారు మరియు బాహ్యంగా ప్రకృతిపరంగా దు:ఖం అనే అంధకారాన్ని తొలగించారు. దీనిని కూడా వారు అనుసరించారు కనుక వారు కూడా జాగరణ చేస్తారు. మరో విషయం, మీరు బాబాకి బలిహారం అయిపోయారు. బలి అయిపోయారు అంటే పూర్తిగా అర్పణ అయిపోయారు. దీనిని వారు అనుసరించి తమని

Created by Universal Document Converter

తాము బలి చేసుకోరు కానీ ఎవరిని బలి ఇస్తారు? తెలుసు కదా! మేకను బలి ఇస్తారు. మేకనే ఎందుకు ఎంచుకున్నారు, ఇంకో జంతువుని ఎందుకు ఎంచుకోలేదు? అందరు నవ్వుకుంటున్నారు, అంటే మీకు తెలుసు. పిల్లలైన మీకు బాబా మాటిమాటికి సైగ చేస్తుంటారు – నేను అనే భావాన్ని వదిలి నిమిత్తభావాన్ని ధారణ చేయండి అని అందువలన వారు కూడా మేకను ఎంచుకున్నారు. ఎందుకంటే అది కూడా మే, మే (హిందీలో మై మై... అంటే నేను, నేను అని అర్థం) అంటుంది కనుక. అంటే భక్తుల బుద్ధి కూడా అద్భుతమైనది కదా! మీ భక్తులే కదా! బాబా యొక్క మరియు మీ యొక్క భక్తులు వారు. అందువలన బాబా భక్తులకు కూడా సత్యమైన మనస్సుతో ఏది చేసినా ఎంతోకొంత ఫలితాన్ని ఇస్తుంటారు. భక్తి కారణంగా వారు కూడా సత్యంగా, సాత్వికంగా, సంతోషంగా ఉంటారు. దు:ఖంలో కూడా దు:ఖించరు ఎందుకంటే సత్యమైన మనస్సుతో భక్తి చేశారు కనుక. **3.** ఈరోజుల్లో బాబా కూడా మీకు ఇదే సైగ చేస్తున్నారు – నేను అనే భావాన్ని తీసుకురాకండి. నేను చెప్పిందే జరగాలి, నేనే సరిగ్గా చెప్తాను కనుక అదే జరగాలి.... ఇదే నేను, నేను అనే భావం. నేను అనే భావంలో **1.** సాధారణ రూపం **2.** లోతైన రూపం ఉంటుంది. నేను శరీరధారిని, దేహధారిని అనేది సాధారణ రూపం, బాబా ఇచ్చిన దానిని కూడా నేను చేశాను, నేను చెప్పాను, నేను చేస్తున్నాను ఇలా బాబా ఇచ్చిన విశేషతలలో కూడా నేను అనే భావం వచ్చేస్తుంది, ఇది లోతైన రూపం. జ్ఞానం యొక్క తెలివి, విశేషతల యొక్క తెలివి రూపంలో కూడా లోతైన నేను అనే భావం వస్తుంది. ఇక మూడవది హద్దులోని రూపం అంటే  నా పేరు, నా గౌరవం... వీటన్నింటినీ సమాప్తి చేసి నేను బాబావాడిని, బాబా నావాడు అని అనండి. అప్పుడు ఎంత సంతోషం వస్తుందో! భగవంతుడు నావాడు అయ్యారంటే ఇంకేమి కావాలి? ఒకటి సాధారణ రూపం, రెండు లోతైన రూపం. లోతైన రూపంలో నేను అనే భావం వస్తే అది మురికిగా చేసేస్తుంది, నా బాబా అని అంటే అది సంపన్నంగా తయారుచేస్తుంది.

ఈరోజు జన్మదినోత్సవాన్ని జరుపుకునేటందుకు వచ్చారు. మీ జన్మదినోత్సవాన్ని కూడా జరుపుకునేటందుకు వచ్చారు కదా! పిల్లలు లేకుండా బాబా ఏమీ చేయలేరు. అందువలన బాబా ఈరోజు పిల్లల యొక్క జన్మదినోత్సవ శుభాకాంక్షలను ఇచ్చేటందుకు వచ్చారు ఓహో నా పిల్లలూ ఓహో!! ఇప్పుడు ఒక విషయం చెప్పనా, తయారేనా? చెప్పనా? మీరు చేయవలసి ఉంటుంది మరి. చేతులెత్తండి, చేస్తారా? డబల్ విదేశీయులు చేస్తారా? టీచర్స్ చేస్తారా? మంచిది. స్మృతిచిహ్నంలో శివపరమాత్మ యొక్క స్మృతిచిహ్నంపై (శివలింగం) జిల్లేడు పూలు వేస్తారు. గులాబీ పువ్వులు లేదా మరో పువ్వులు వేయరు, జిల్లేడుపూలనే వేస్తారు. అయితే ఈరోజు మీరు బాప్‌దాదాకి ఏ విషయాన్ని అర్పించాలో ఆ హోమ్‌వర్క్ ఇవ్వాలనుకుంటున్నాను. తయారే కదా! మంచిది.

పిల్లలందరూ అలాగే అని అంటారు, ఇది బాబాకి మంచిగా అనిపిస్తుంది. **4.** ఈరోజు జన్మదినోత్సవమున బాబా యొక్క సంకల్పం ఏమిటంటే అందరూ ఒకరికొకరు ఉత్సాహ ఉల్లాసాలను ఇచ్చుకుంటూ, ఒకరికొకరు సహయోగి అవుతూ వ్యర్థ సంకల్పాలు అనే జిల్లేడు పూలను అర్పించండి. వ్యర్థ సంకల్పాలు చేయకూడదు, వినకూడదు మరియు సాంగత్యంలోకి వచ్చి వ్యర్థ సంకల్పాలనే రంగుని అంటించుకోకూడదు. ఎందుకంటే ఎక్కడ వ్యర్థ సంకల్పాలు ఉంటాయో అక్కడ స్మృతి సంకల్పాలు, జ్ఞానం యొక్క మధుర మాటలు అంటే మురళిలోని శుద్ధ సంకల్పాలు స్మృతిలో ఉండవు. మురళీ వింటారు, చదువుకుంటారు అది అవసరమే, ఎందుకంటే అది బ్రాహ్మణుల యొక్క

Created by Universal Document Converter

నియమం. కానీ కేవలం వినటం వరకే ఉండిపోతారు, మనస్సులో మననం జరగదు. ఈరోజు మురళీ చాలా బావుంది అని అనుకుంటారు, అంటారు. వరదానం బావుంది అంటారు కానీ ఆలోచించేది ఏమిటి? వ్యర్థ సంకల్పాలు మనస్సు, బుద్ధిని తమ వైపుకి ఆకర్షించుకుంటాయి. **బాబా ముందు ఏమి చెప్తున్నారో తెలుసా, బాబా ఆసక్తికరమైన విషయాలు వినాలి కదా అంటున్నారు. జ్ఞాన సాగరులుగా అవ్వాలి కానీ వ్యర్థ విషయాలు పదవి యొక్క ప్రాప్తిలో నష్టం తీసుకువస్తాయి.** మరయితే మీరందరు వ్యర్థ సంకల్పాలు వదిలేస్తాం అని బాబాతో ప్రతిజ్ఞ చేస్తారా? మేము వద్దనుకుంటున్నాం కానీ అవే వచ్చేస్తున్నాయి అని మీరంటారు. వద్దనుకున్నా వచ్చేస్తున్నాయి. కనుక వీటిని ధృఢ సంకల్పంతో బాబాకి ఇచ్చేయాలి. ఇవ్వటం వస్తుందా? బాబాకి ఇచ్చేశారు. ఇచ్చేసిన వస్తువు తిరిగి మీ దగ్గరికి వస్తే మీ దగ్గర ఉంచుకుంటారా లేక మరలా తిరిగి ఇచ్చేస్తారా? మీ ఇష్టపూర్వకంగా, ధృడంగా బాబాకి ఇచ్చేయండి మరియు ఇచ్చేసినవి తిరిగి మాటిమాటికి మీ దగ్గరకి రావటం లేదు కదా అని పరిశీలించుకోండి. ఇతరుల వస్తువుని మనం తీసుకోవటం బావుండదు. కనుక ప్రతిరోజు విశ్రాంతి తీసుకునేముందు పరిశీలించుకుని ఆ తర్వాత విశ్రాంతి తీసుకోవాలి. ఈరోజు రోజంతటిలో ఏ వ్యర్థ సంకల్పాలు రాలేదు కదా? వ్యర్థ సంకల్పాలు చేయలేదు కదా? ఇచ్చేసిన వాటిని తిరిగి తీసుకోలేదు కదా? అని పరిశీలించుకోండి.

ఈరోజు పుట్టినరోజు కనుక ఈ బహుమతినిచ్చే ధైర్యం ఉంది కదా! ఉందా ధైర్యం? చేతులెత్తండి, ధైర్యం ఉందా! ఎక్కడ ధైర్యం ఉందో అక్కడ బాప్‌దాదా కూడా మీకు బహుమతినిస్తారు. మీరు మనస్సుతో నా బాబా! దయాసాగర, కృపాసాగర బాబా! వీటిని తీసేసుకో అని అనగానే బాబా మీకు అదనపు బహుమతినిస్తారు. ఎందుకంటే మీరు ధైర్యం పెట్టుకున్నారు కనుక బాబా అదనపు సహాయాన్నిస్తారు. ఎక్కడ ధైర్యం ఉంటుందో అక్కడ బాబా సహాయం తప్పక ఉంటుంది. ఇది అనుభవం చేసుకున్నారు కదా. ఎందుకంటే **5. బాప్‌దాదా చాలా సమయం నుండి సూచన ఇస్తున్నారు – ఇప్పుడు తీవ్ర పురుషార్థానికి మార్గం మూడు బిందువులను పెట్టడం. మీరు బిందువు, బిందువైన బాబాని జ్ఞాపకం చేయటం మరియు జరిగిపోయినవాటికి బిందువు పెట్టడం. ఫుల్‌స్టాప్ అంటే బిందువు. బిందువుగా అవ్వాలి, బిందువుని చూడాలి మరియు బిందువు పెట్టాలి.** అందువలన బిందువుకి చాలా గొప్పతనం ఉంది. ఈరోజుల్లో ప్రపంచంలో కూడా బిందువుకి (సున్న) గొప్పతనం ఉంది. డబ్బు లెక్కిస్తారు కదా! ఈరోజుల్లో అందరికీ ఎక్కువ ప్రేమ దేనిపై ఉంది? ధనంపై ఉంది. డబ్బు లెక్క ఎలా పెరుగుతుంది? సున్నలు పెడుతూ వెళ్తే పెరుగుతుంది 10 ప్రక్కన ఒక బిందువు (సున్న) పెడితే 100 అవుతుంది ఇంకో బిందువు పెడితే 1000 అవుతుంది. అంటే గొప్పతనం బిందువుది కానీ అసలు బిందువు ఏమిటో మర్చిపోయారు. ఈరోజు బాప్‌దాదాకి జన్మదినకానుక ఇచ్చారా? మనస్సుతో ఇచ్చారా? ఎందుకు, ఏమిటి అని అనరు కదా! ఏవిధంగా చేయను, ఎందుకు చేయను ఇలాంటి భాష చెడ్డది. ఎందుకు చేయాలి, ఎలా చేయను, ఇలా ఎందుకు, ఏమిటి అని అనకండి. బహుమతి ఇస్తాం అని చాలా సంతోషంగా చేతులెత్తారు కదా లేక సంఘటనలో ఉన్నారు కనుక కష్టంతో ఎత్తారా? ఎందుకంటే కష్టంతో చేసేది ఏదైనా సదాకాలికంగా ఉండదు. అప్పుడప్పుడు మాత్రమే చేస్తారు. మనస్సుతో చేసేవారు చేయాల్సిందే, తయారవ్వవలసిందే అని అంటారు. బహుమతి ఇచ్చారు, ఇవ్వాల్సిందే. ఇలా సంతోషంతో సంకల్పం చేస్తే సర్వశక్తివంతుని పిల్లలు మాస్టర్ సర్వశక్తివంతులైన మీకు కష్టమైన విషయము ఏముంటుంది! ఆసనంపై [illegible]

Created by Universal Document Converter

ఉండాలి, మాస్టర్ సర్వశక్తివాన్ అనే ఆసనంపై ఆసీనులై ఉండాలి. మర్చిపోకూడదు. ఇది స్వమానం కదా! మీ స్వమానాన్ని మీరు వదలకూడదు. స్వమానం కోసం పోట్లాడుకుంటారు. అందువలన ఈరోజు బాబాకి పిల్లలపై ప్రేమ కలిగింది. మీ స్వమానం పరమాత్మ ద్వారా లభించిన స్వమానం, ప్రజల ద్వారా లభించిన స్వమానంలో ఎంత నషా ఉంటుంది! మాస్టర్ సర్వశక్తివంతులు; ఈ స్వమానం మీకు పరమాత్మ ద్వారా లభించింది. మాస్టర్ సర్వశక్తివంతులు ఏది కావాలంటే అది చేయగలరు. ఉంది కదా ధైర్యం? తల ఊపండి. చేతులు కాదు, తల ఊపండి. ధైర్యం ఉందా? టీచర్స్, మీరు వారిచే చేయించాలి, ధ్యాస పెట్టాలి. మీరు చేయాలి మరియు ధ్యాస ఇప్పించి వారిచే చేయించాలి. నిమిత్తులు కదా! ఏ క్లాస్, ఎవరి క్లాస్ నెంబరు తీసుకుంటారో చూస్తాను. చేస్తే మంచి బహుమతి ఇవ్వబడుతుంది.ఏ బహుమతి ఇస్తారో అది చెప్పటం లేదు కానీ పెద్ద బహుమతే ఇవ్వటం జరుగుతుంది. మొత్తం క్లాసులో అందరూ చేయాలి. ఒకరు చేసి మరొకరు చేయకుండా ఉండకూడదు. ఎక్కువమంది చేయాలి.

ఈరోజు బాప్‌దాదాకి ఒకొక్క బిడ్డపై ప్రేమ వస్తూ ఉంది, అందరూ మొదటి నెంబరులోకి రావాలని. రెండవ నెంబరులోకి కాదు. మొదటి రాజ్య సింహాసనంపై అయితే కూర్చోరు, సింహాసనంపై అయితే ఇద్దరే కూర్చుంటారు కానీ మొదటి రాజధాని, మొదటి రాజవంశం యొక్క సంబంధంలోకి రావాలి. రెండు నెంబర్లు అయితే నిర్ణయించబడ్డాయి కానీ రాజ్యం చేయాలి, రాజ్యాధికారిగా అవ్వాలంటే మొదటి రాజ్యంలోకి రావాలి. పిల్లల పట్ల బాప్‌దాదాకి ఉన్న ప్రేమ ఇదే - ఒకొక్క బిడ్డ ఏదొక విశేషతలో మొదటి నెంబరు అవ్వాలి. నెంబరువారీగా అవ్వకూడదు, నెంబర్‌వన్ అవ్వాలి. ఉల్లాసం ఉందా? మొదటి నెంబరులోకి రావాలా లేక ఏది లభిస్తే అదే మంచిదా? నాలుగు సబ్జక్టులు ఉన్నాయి, ఏదొక సబ్జక్టులో మొదటినెంబరుగా అవ్వవలసిందే. ఇదయితే సహజమే కదా! ఈరోజు అమృతవేళ బాప్‌దాదాని కలుసుకున్న ప్రతి ఒక్క బిడ్డ యొక్క ముఖం చాలా సంతోషంగా, నవ్వుతూ, హర్షితంగా కనిపించింది. మరియు బాబా కూడా ప్రతి ఒక్క బిడ్డకి సదా ఎగిరేకళలో ఉండండి అనే వరదానాన్ని ఇచ్చారు. నడిచేకళ కాదు, ఎగిరేకళ. కనుక ఈరోజు బాప్‌దాదా ఇచ్చిన ఈ వరదానాన్ని గుర్తు ఉంచుకోవాలి. బాప్‌దాదా మీకు మీ జయంతి రోజున ఏమి వరదానం ఇచ్చారు? ఎగిరేకళలో ఉండండి. మీరందరు కూడా రోజంతా శివరాత్రి పండుగను మనస్సులో జరుపుకున్నారు కదా! అయితే అందరు మంచిగా ఉన్నారు, మంచిగా ఉంటారు, ఇంకా మంచి రాజ్య పదవిని ప్రాప్తింప చేసుకుంటారు. అందరు మంచిగా ఉన్నారు కదా! బాబా అయితే మంచినే చూస్తారు. మంచిది.

**నలువైపుల ఉన్న అందరినీ అంటే ఎదురుగా కూర్చున్నా లేక మీ మీ స్థానాలలో ఉండి జరుపుకుంటున్నా అందరినీ చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు మరియు పిల్లలు కూడా బాబా కలయికను చూసి సంతోషిస్తున్నారు. కానీ ఈరోజు, సదా సంతోషంగా ఉంటాం అనే సంకల్పం తీసోకోండి. అప్పుడప్పుడు సంతోషం కాదు, సదా సంతోషం. ఎవరు చూసినా కానీ, మీ ముఖం చూసి అనుకోవాలి - వీరు చాలా భాగ్యశాలి ఆత్మగా కనిపిస్తున్నారు అని. అంటే మీ భాగ్యం మీ ముఖం మరియు నడవడిక ద్వారా కనిపించాలి. మనస్సులో చాలా ఉంది అని అనకండి. మీ భాగ్యవంతమైన ముఖం, సంతోషవంతమైన ముఖం ఇతరులకు పరిచయాన్ని ఇప్పిస్తుంది. మీ ముఖం చెప్తుంది ఏదో ఉంది అని, మీ ముఖం సేవ చేయాలి, వారిని బాబా దగ్గరకు తీసుకురావాలి.**

Created by Universal Document Converter

సంతోషంగా ఉండటం కూడా సేవకు సాధనం. నలువైపుల ఉన్న పిల్లలందరికీ జన్మదిన కోటానుకోట్ల శుభాకాంక్షలు, శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. మంచిది.

ప్రశ్నలు

1. ఏ సమయంలో మాయ అవకాశం తీసుకుంటుంది?
2. ఎలా పిలిస్తే బాబా హాజరవుతారు?
3. నేను అనే భావం ఎన్ని రకాలు? వాటిని ఏవిధంగా సమాప్తి చేసుకోవాలి?
4. వ్యర్థ సంకల్పాలు ఎంత నష్టాన్ని కలిగిస్తాయి?
5. తీవ్ర పురుషార్థానికి మార్గం ఏమిటి?

## మనస్సు ద్వారా ప్రకృతిని సతోగుణిగా తయారుచేసే సేవ చేయండి, శుభ భావన, శుభ కామన ఉంచుకుని సంస్కారాల కలయిక యొక్క నృత్యం చేయండి మరియు మీ పాత సంస్కారాలను కాల్చేసి, ప్రభువు యొక్క సాంగత్యమనే రంగుని అంటించుకుని సత్యమైన హోలీ జరుపుకోండి..... 16-03-11

ఈరోజు పవిత్ర తండ్రి తన పిల్లలతో హోలీ జరుపుకునేటందుకు వచ్చారు. మీరందరు కూడా హోలీ జరుపుకునేటందుకు వచ్చారు. దూరంగా ఉన్నా కానీ నలువైపుల పిల్లలందరు కూడా హోలీ జరుపుకునేటందుకు కూర్చున్నారు. మీరందరు ఏ రంగుల హోలీ జరుపుకునేటందుకు వచ్చారు? తెలుసా మీకు, అన్నింటికంటే శ్రేష్ట రంగు పరమాత్మ సాంగత్యం యొక్క రంగు. ఈ రంగు శ్రేష్టాతి శ్రేష్టంగా తయారుచేసేది. ఎలాగైతే తండ్రి ఉన్నతోన్నత మైనవారో అదేవిధంగా పరమాత్మని సాంగత్యం ఉన్నతోన్నతంగా తయారుచేసేది. ప్రతి ఒక్క బిడ్డ యొక్క మస్తకంలో మెరుస్తున్న భాగ్యసితారను చూస్తున్నారు. ఈ భాగ్య సితార కల్పమంతటిలో భాగ్యవంత పిల్లలైన మీరు తప్ప మరెవ్వరు ప్రాప్తింప చేసుకోలేరు. ఆ శ్రేష్ట భాగ్యం ఏమిటంటే పిల్లలైన మీరే డబల్ పవిత్రంగా అంటే హోలీగా అవుతున్నారు. వాస్తవానికి ధర్మాత్మలు కూడా ఉన్నారు కానీ వారు శరీరంతో పవిత్రంగా అవ్వరు. బ్రాహ్మణాత్మలైన మీకు భవిష్యత్తులో ఆత్మ కూడా పవిత్రంగా ఉంటుంది, శరీరం కూడా పవిత్రంగా ఉంటుంది. ఈ డబల్ పవిత్రతకు గుర్తుగానే డబల్ కిరీటాలను చూపిస్తారు. కల్పమంతటిలో డబల్ కిరీటధారులైన మీరు సంగమయుగంలో పరమాత్మ సాంగత్యమనే రంగుతో డబల్ పవిత్రంగా అవుతున్నారు. సంగమయుగం యొక్క పరమాత్మ సాంగత్యం డబల్ పవిత్రంగా తయారు చేస్తుంది. బాబాతో పాటు ఉండటం వలన, బాబాని కంబైండ్‌గా చేసుకోవటం వలన మీరు డబల్ పవిత్రంగా అవుతున్నారు, ఇదే మీ హోలీ. మీ మనస్సులో సదా బాబా యొక్క సాంగత్యం ఉంటుంది. ఈ రంగు ఎంత శ్రేష్టమైనది అది మిమ్మల్ని ఇంత శ్రేష్టంగా తయారుచేస్తుంది. ప్రజలైతే స్థూల రంగులతో హోలీ జరుపుకుంటారు కానీ మీరు బాబా సాంగత్యమనే రంగుతో హోలీగా అవుతున్నారు. అది కూడా డబల్ హోలీగా (పవిత్రంగా) అవుతున్నారు. కనుక మీ హోలీ

Created by Universal Document Converter

ప్రపంచానికి అతీతమైనది మరియు పరమాత్మకు ప్రియమైనది. పరమాత్మ సాంగత్యం అర్ధకల్పం మమ్మల్ని పవిత్రంగా తయారుచేస్తుంది అని నషా ఉంటుంది కదా! ఇప్పటి వరకు కూడా మీ చిత్రాలను నియమపూర్వకంగా పూజిస్తారు. మరెవరి చిత్రాలను ఇంత ప్రేమపూర్వకంగా పూజించరు. స్వయంగా మీ చిత్రాలను మీరు చూస్తున్నారు. ఇతరులు కూడా పూజింపబడుతున్నారు కానీ ఇంత సమయం మరియు ఈవిధమైన విధిపూర్వకంగా పూజించరు. మీరు సదా ఉత్సాహ ఉల్లాసాలలో ఉంటున్నారు. ఉంటున్నారు కదా! ఉత్సాహ ఉల్లాసాలలో ఉంటున్నారా? చేతులెత్తండి. ఉంటున్నారు, అప్పుడప్పుడా లేక సదా? మేము ఉత్సాహ ఉల్లాసాలలో ఉంటున్నాం, ఇతరులను కూడా ఉత్సాహ ఉల్లాసాలలోకి తీసుకువస్తున్నాం అనేవారు చేయి ఎత్తండి. అప్పుడప్పుడు కాదు, సదా. సదా అనే మాటను అండర్‌లైన్ చేసుకుంటున్నారు కదా! మీకు ఏ స్థితి అయితే ఉండేదో ఆ స్థితికి స్మృతిచిహ్నంగా మీ భక్తులు ఉత్సవ రూపంలో జరుపుకుంటున్నారు. మీరు ప్రభువు సాంగత్యం యొక్క రంగు అంటించుకున్నారు అందువలన వారు కూడా రంగులు చల్లుకుంటారు. కానీ దేహాభిమానం కనుక స్థూల రంగులు పూసుకుంటారు. ఆ రంగులకు ఖర్చు కూడా ఎక్కువ మరియు వాటి ఫలితం కొన్ని బావుంటాయి, కొన్ని బావుండవు అలా జరుపుకుంటారు వారు. కానీ మీ ఉత్సాహానికి స్మృతిచిహ్నంగా పండుగను అయితే తప్పక జరుపుకుంటారు. మీరు పరమాత్మ వారిగా అయ్యేటందుకు మీలో ఉన్న చెడు సంస్కారాలను కాల్చుకుంటారు ఆ తర్వాత ప్రభువు సాంగత్యం యొక్క రంగుని అంటించుకోవటం ద్వారా సదా జరుపు కుంటూనే ఉంటారు. అందువలన వారు కూడా మొదట కాలుస్తారు తర్వాత జరుపుకుంటారు. కానీ మీరు జరుపుకోవటంలో వారు జరుపుకోవటంలో రాత్రికి పగలుకి ఉన్నంత తేడా ఉంది. వారు దేహాభిమానం, మీది ఆత్మాభిమానం; వారు దేహాభిమానంలో మీరు ఆత్మాభిమానంలో జరుపుకుంటారు.

మీకు బాప్‌దాదా ఇచ్చిన ఆజ్ఞ ఏమిటంటే హోలీ అంటే జరిగి పోయిందేదో జరిగిపోయింది. హో లీ అని వారు కూడా అంటారు కానీ దాని అర్థాన్ని ప్రత్యక్షంలోకి తీసుకురాలేరు. మీరందరు హో లీ అంటే జరిగి పోయిందేదో జరిగి పోయింది అని భావిస్తారు. ఆవిధంగా చేస్తున్నారు కదా! లేక అప్పుడప్పుడు చేస్తున్నారా? ఎందుకంటే జరిగిపోయిన దానిని జ్ఞాపకం చేసుకోవటం వలన వ్యర్థ సంకల్పాలు ఎక్కువ నడుస్తాయి. సమయం కూడా వ్యర్థమైపోతుంది. చాలాకాలం యొక్క సంస్కారం ఏదైతే ఉందో అది వద్దనుకున్నా కానీ అలాగే జరుగుతూ ఉంటుంది కదా! మరయితే ఈ సంగమయుగంలో ఒకొక్క నిమిషం ఒక్క జన్మలో 21 జన్మల ప్రాలబ్ధం తయారుచేసేది. కనుక ఒకొక్క సంకల్పం, ఒకొక్క నిమిషం ఎంత విలువైనది! ఒక్క సెకండు వ్యర్థంగా పోయిందంటే ఆ ఒక్క సెకండే పోలేదు కానీ అనేక జన్మల ప్రాలబ్ధంలో తేడా వచ్చేస్తుంది. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు - సంగమయుగం యొక్క సమయం మరియు సంకల్పం ఎప్పుడూ వ్యర్థం చేసుకోకూడదు. సదా ప్రభువు యొక్క సాంగత్యమనే రంగులో ఉంటే సంగమయుగం యొక్క ఒకొక్క సెకండు లేదా ఒకొక్క సంకల్పాన్ని సఫలం చేసుకోగలరు. కనుక మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి - ఒకొక్క నిమిషం, ఒకొక్క సంకల్పం సఫలం అవుతున్నాయా? లేక వ్యర్థంగా కూడా వెళ్తున్నాయా? ఎందుకంటే ఒక్క నిమిషం కాదు ప్రతి నిమిషానికి, ప్రతి సంకల్పానికి 21 జన్మలతో సంబంధం ఉంది. అంత విలువైనవి. కనుక మీ మనస్సులో ఆలోచించండి నేను సదా ఇంత విలువ ఇస్తున్నానా? ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు అని ఈ సంగమయుగం గురించే

Created by Universal Document Converter

చెప్పబడింది. ఇంత విలువ సదా స్మృతిలో ఉండాలి. మీరందరు ఈరోజు హోలీ జరుపుకున్నారు అంటే సదా బాబా సాంగత్యమనే రంగుని అంటించుకున్నారు. రోజంతా బాబా రంగు అంటి ఉందా అని పరిశీలించుకున్నారా? పరమాత్మ సాంగత్యంలో ఉన్నారా లేక మరెక్కడికైనా మీ సమయం సంకల్పం వెళ్ళాయా? పరిశీలించు కున్నారా? తలలూపండి, చేతులు కాదు.

బాప్‌దాదా సదా సూచన ఇస్తూ ఉంటారు - మీ మనసా శుభ సతోగుణి సంకల్పాల ద్వారా ప్రకృతిని కూడా సతోగుణిగా తయారుచేస్తూ ఉండండి. అయితే మనసాసేవ గుర్తుంటుందా? ఎందుకంటే ఇప్పుడు ప్రకృతి చాలా పెద్దరూపంలో తన పని తాను చేయనున్నది. ఇవన్నీ చిన్న విషయాలు కానీ ప్రకృతిని మనష్యాత్మలు విసిగిస్తున్నారు కనుక అది కూడా విసిగించటం మొదలుపెడుతుంది. అందువలన బాబా చెప్తున్నారు, మాయాజీత్‌గా అయ్యే ధ్యాన పెట్టుకుంటున్నారు కదా! పెట్టుకుంటున్నారు కదా! మాయతో మీరు చేసిన శపథం ఏమిటంటే నీ పని రావటం, మా పని విజయం పొందటం. ఈ శపథం అందరు చేశారు కదా! చేశారా? మాయాజీత్‌గా అవ్వాలి కదా! అదేవిధంగా ప్రకృతిజీత్‌గా కూడా అవ్వాలి ఎందుకంటే మీరు రాజ్యం చేయాలి కదా! మీ రాజ్యం రాబోతుంది కదా! నషా ఉంది కదా! ఏమవుతుందో అని పాపం ప్రజలు భయపడతారు. కానీ మీకు తెలుసు, ఇప్పుడు సంగమయుగం అనగా అమృతవేళ నడుస్తూ ఉంది, అమృతవేళ తర్వాత ఏమి వస్తుంది? ఉదయం. ఆ ఉదయంలోనే మన రాజ్యం రానున్నది. ఉంది కదా నషా. మీ రాజ్యం కూడానా లేక కేవలం మహారథీల రాజ్యమేనా? మీ అందరి రాజ్యం. ఏమవుతుందో అనే చింత మీకు లేదు. అంతా మంచి, మంచిగానే జరుగు తుంది. మీ రాజ్యంలో ప్రకృతి కూడా సతోప్రదానంగా ఉంటుంది. మరయితే ప్రకృతిని తమోప్రదానం నుండి సతోప్రదానంగా ఎవరు తయారుచేస్తారు? లేక ప్రకృతి ఎలా ఉన్నా కానీ పర్వాలేదా? మీ రాజ్యంలో ఎలా ఉన్నా పర్వాలేదా? పర్వాలేదా? అవును అని చెప్పండి లేదా కాదు అని చెప్పండి. అలా కుదరదా? **1. మరయితే ప్రకృతిని తమోప్రధానం నుండి సతోప్రదానంగా తయారుచేసేవారు ఎవరు? మీరే తయారుచేస్తారు కదా! అందువలన ఇప్పుడు అకస్మాత్తు యొక్క మొదటి దృశ్యం ఇది(జపాన్ సంఘటన), ఇది చిన్నది, మొదలైంది అంతే. ఇప్పుడికి పెద్ద పెద్దవి రానున్నవి మరియు అకస్మాత్తుగానే రానున్నవి. ఆలోచనలో కూడా లేనివి జరగనున్నవి.**

బాప్‌దాదా అయితే చాలా సమయం నుండి అకస్మాత్తు పాఠాన్ని చదివించారు. కానీ ఇప్పుడు ప్రత్యక్ష రూపంలో చూసి ఇప్పుడు మీ పని మీరు మొదలుపెట్టండి. భయపడకండి. కథ చెప్తారు కదా - నలువైపుల అగ్ని అంటుకుంది కానీ పరమాత్మ పిల్లలు రక్షణగా ఉన్నారు. ఇప్పుడు కూడా పిల్లలు రక్షణగా ఉన్నారు కదా! **2. పరీక్షలు అయితే రావలసిందే కానీ మీకు డబల్ పని. 1.** నిర్భయంగా అయ్యి ఎదుర్కోండి **2. మీ భక్తులు మరియు మీ దు:ఖీ సోదరీ సోదరులకు సేవ ఎవరు చేస్తారు? మీరు ప్రభువు యొక్క సాంగత్యంలో ఉన్నారు అయితే మీరు పరమాత్మ సాంగత్యం ద్వారా ప్రాప్తింప చేసుకున్న వాటిని మీ సోదరీ సోదరులకు, భక్తులకు బాగా ప్రేమతో మనస్సుతో పంచిపెట్టండి.** దు:ఖ సమయంలో ఎవరు జ్ఞాపకం వస్తారు? పరమాత్మ గురించి తెలిసినా, తెలియకపోయినా కానీ కష్టం వచ్చినప్పుడు ఓ తండ్రీ! ఓ పరమాత్మా! అని తప్పక అంటారు. కనుక పరమాత్మ పిల్లలైన మీరు దు:ఖీలకు సహాయకారులు కావాలి. వారికి శుభ భావన, శుభ కామన ద్వారా, బాబా ద్వారా ప్రాప్తించిన వాటిని కిరణాల ద్వారా ఇచ్చే సహాయకారులవ్వండి.

Created by Universal Document Converter

వారు కూడా మీ పరివారమే కదా! పరివారంలో ఒకరికొకరు సహాయం ఇచ్చుకుంటారు. పేరే సహ యోగం, శ్రేష్ఠ యోగం. సహాయం ఇచ్చేటందుకు అదే సాధనం. సమయం నిశ్చితం చేస్కోండి అని సందేశం కూడా పంపారు. **3. ట్రాఫిక్ కంట్రోల్, అమృతవేళ నిశ్చితమైనవి, ఆ సమయాలలో చేస్తున్నారు. అదేవిధంగా మీ పనులనుసారంగా మనసాసేవకి కూడా సమయాన్ని నిశ్చితం చేసుకోవటం ప్రస్తుత సమయాన్ని బట్టి చాలా అవసరం. సమయం తీయండి, దయాహృదయులు అవ్వండి. కళ్యాణకారి అవ్వండి. మీ స్వమానం ఏమిటి? విశ్వ కళ్యాణకారి. అయితే దయ వస్తుంది కదా? లేక దానికదే అయిపోతుందా? దీనిలో సోమరిగా అవ్వకండి ఎందుకంటే మీరు ఎందరికి శక్తినిస్తారో వారందరు మీ భక్తులవుతారు.** అందువలన ఏమి చేయాలి? ఉందా ధ్యాస? మాకు ధ్యాస ఉంది మరియు మరింత పెంచుకుంటాం అనేవారు చేయిఎత్తండి. చేతిని పైకి క్రిందకి కదుపుతున్నారు. ఇక్కడ కనిపిస్తూ ఉంది (టి.విలో). ఒకవేళ ఇంతమంది తమ స్వమానాన్ని ప్రత్యక్షంలోకి తీసుకువస్తే ఆత్మలు ఇప్పుడు కూడా అనగా సంగమయుగంలో మనస్సుతో మీ పాట పాడతారు ఓహో పరమాత్మ పిల్లలూ ఓహో!! మాకు సహాయం ఇచ్చారు అని. మీరు ఇచ్చిన ఇప్పటి సహాయం గురించి అర్ధకల్పం పాటలు పాడుతూ ఉంటారు. మీరు వారికి పూర్వీకులు అవుతారు. పూర్వీకులు. వృక్షంలో బ్రాహ్మణులు ఎక్కడ కూర్చున్నారు? క్రింద కూర్చున్నారు కదా! అంటే మీరు పూర్వీకులు కదా! అయితే భక్తుల పిలుపు వినిపిస్తుందా? దు:ఖీలకు సహాయకారిని అవ్వవలసిందే అని కొంచెం మిమ్మల్ని మీరు సంసిద్ధం చేసుకోండి, అప్పుడు వారి పిలుపు వినిపిస్తుంది.

అయితే అందరు హోలీ జరుపుకున్నారు. మీకయితే సంగమయుగం అంతా హోలీయే. పరమాత్మ సాంగత్యం యొక్క రంగులోనే ఉంటారు. వారు ఒకటి రెండు రోజులు స్మృతిచిహ్నాం జరుపుకుంటారు కానీ మీరు సంగమయుగం అంతా ప్రభువు యొక్క సాంగత్యంలో ఉండేవారు. నషా ఉంది కదా! పాపం ప్రజలు అడుగుతూ ఉంటారు – ఓ ప్రభూ, ఇది చేయి, అది ఇవ్వు అని కానీ మీకయితే 21 జన్మలకు గ్యారంటీ లభించింది. కలలో కూడా ఎప్పుడూ దు:ఖం యొక్క దృశ్యాలు రావు. సంకల్పంలో కూడా ఎప్పుడూ దు:ఖం యొక్క అల రాదు. కనుక సదా ప్రతి ఒక్కరు రాజ్యం పొందాలంటే ఇప్పుడు మీ పరివారాన్ని అనగా సత్యయుగంలో మీ వెంట ఉండే వారిని, ఉన్నత ప్రజలను, సాధారణ ప్రజలను అందరినీ తయారు చేసుకోగలరు. మీకు 21 జన్మలకు గ్యారంటీ. కొంచెం సేవ చేయండి, సమయం తీయండి ఎందుకంటే మీ దగ్గర సంకల్పశక్తి ఉంది కదా! బాబా నుండి ఏదైతే లభించిందో అది మీ సోదరీ సోదరులకు కూడా ఇవ్వండి.

బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు, సదా పరిశీలించుకోండి – నేను బ్రాహ్మణ పరివారం మధ్యలో సంస్కారాల కలయిక యొక్క నృత్యం చేయాలి. బాప్‌దాదా చెప్పారు ఆ నృత్యం ఎప్పుడు చేస్తారో ఆ తారీఖు నిర్ణయించండి. నిర్ణయించగలరా? అవుతుందా? మొదటి వరుసలోని వారు చెప్పండి. చేయి ఎత్తండి. అవుతుందా? పాండవులు కూడా ఎత్తండి. పాండవులు లేకుండా గతి లేదు. మంచిది. ఇప్పుడిక ఒక మిలనం మిగిలి ఉంది, చివరి మిలనం. అప్పుడు మీరందరి ధృడ సంకల్పం ఏమిటో నిర్ణయించుకుని వ్రాసి ఇవ్వండి. **4. బ్రాహ్మణ పరివారంలో ఎక్కడా కానీ, ఎప్పుడూ కానీ సంస్కారాలు రాకూడదు దానికి ఎంత సమయం పడుతుంది? నా సంస్కారం అయినా, ఇతరుల సంస్కారం అయినా నాపై ప్రభావం వేయకూడదు అని అనుకోండి.**

Created by Universal Document Converter

దీనికి తారీఖు నిర్ణయించగలరా? నిర్ణయిస్తారా? చేయి ఎత్తండి. మంచిది, అందరి ఫోటో తీసారు. ఎందుకంటే ఇప్పుడు అకస్మాత్తు దృశ్యం (జపాన్ గురించి) ఒకటి చూశారు కదా! అదేవిధంగా అన్నీ అకస్మాత్తుగానే జరగనున్నవి. అందువలన బాప్‌దాదా తయారీలు చూస్తున్నారు. ఇతరులకు శుభ భావన, శుభ కామన ఇస్తున్నారు. బాప్‌దాదా చూశారు ఇతరుల సేవ కోసం కూడా కార్యక్రమం తయారుచేశారు. **5. ప్రతి ఆత్మ పట్ల సదా శుభ భావన మరియు శుభ కామన పెట్టుకోండి. నెంబరువారీగా అయితే అవ్వవలసిందే. మాలలో కూడా అందరు ఒకే నెంబరుగా ఉంటారా ఏమిటి? నెంబరువారీగా ఉంటారు కానీ మాలలో అయితే గ్రుచ్చబడ్డారు కదా! నెంబరు ఎందుకు వచ్చింది? రకరకాల సంస్కారాలు ఉంటాయి కానీ మనం ఆ సంస్కారాలను చూడడానికి బదులు శుభ భావన, శుభ కామన పెట్టుకోవాలి. ఆఖరు నెంబరు అయినా కానీ బ్రాహ్మణ పరివారమే కదా! ఎలా ఉన్నా కానీ మీ పరివారమే కదా! నా బాబా అని ఎలాగైతే అంటున్నారో అలాగే నా పరివారం కూడా.** మంచిది, ఎక్కువమంది చేతులెత్తారు. అందరికీ ఉత్సాహ ఉల్లాసాలు ఉన్నాయి అందుకే చేతులెత్తారు. కనుక ఒకరికొకరు సహయోగి అయ్యి శుభ భావన, శుభ కామన యొక్క దృష్టి, వృత్తి, స్మృతి పెట్టుకోవటం ద్వారా ఈ నృత్యం జరగటం గొప్ప విషయమేమీ కాదు. దీంట్లో ఎవరైతే మంచి నెంబరు తీసుకుంటారో, తారీఖు ప్రకారం ప్రత్యక్షంగా చేసి చూపిస్తారో వారికి అతీతమైన మరియు ప్రియమైన బహుమతి లభిస్తుంది. బహుమతి ఏమిటో ఇప్పుడు చెప్పను. కానీ బాప్‌దాదా బహుమతి ఇస్తారు. ఎందుకు? సేవ చేయడానికి సమయం తీయాలి కదా! సంస్కారాల ఘర్షణే సమయాన్ని అంతటినీ తనవైపుకి లాగేసుకుంటుంది. అందువలన ఇప్పుడు సేవకి సమయం తీయటం అవసరం. సరేనా! వీరందరు మధువనం వారు కదా, మీకు ఇష్టమేనా? ఎందుకంటే మధువననివాసీలు విశేషమైనవారు. బాప్‌దాదాకి కూడా మధువననివాసీలంటే మనస్ఫూర్వక ప్రేమ. మధువనం వారికి కూడా ఉంది. వారికి బాబాతో ప్రేమ ఉంది మరియు ఉంటుంది. ప్రేమ తొలగదు. దీంట్లో అమరంగా ఉంటారు. అందువలనే మధువననివాసీయులుగా అయ్యారు కదా! మధువన నివాసీయులు ఎక్కడికి వెళ్ళినా కానీ ఏ గౌరవంతో చూస్తారు? మధువనం వారు, మదువనం వారు అని అనుకుంటారు. అందువలన ఈ విషయంపై ధ్యాస ఉంచండి - చివరి మిలనానికి ముందుగా మధువనంలో ఏదొక స్థానాన్ని నిర్ణయించుకుని అక్కడ చీటీ వ్రాయాలి. కానీ చివరి మిలనానికి ముందుగా. అందరు హోలీ జరుపుకున్నారా? మీకయితే రోజూ హోలీయే. ఏదో బాహ్యంగా కొద్దిగా జరుపుకునేటందుకు ఇది చేస్తున్నారంతే. జరుపుకోవడానికి ఇక ఎక్కడికి వెళ్తారు? ఇక్కడే జరుపుకుంటారు కదా! కానీ ఇది ఏమిటంటే ఏదో ఆచారం.

**నలువైపుల ఉన్న అతి స్నేహీ, అతి ప్రియమైన, గారాభమైన, స్వమాన ధారులైన ప్రతి ఒక్కరికీ బాప్‌దాదా యొక్క కోటానుకోట్ల రెట్లు ప్రియస్మృతులు మరియు మనస్ఫూర్వక ప్రేమను కూడా ఇస్తున్నారు.**

Created by Universal Document Converter

# ధృడ సంకల్పం ద్వారా ఆందోళనాముక్తుల యొక్క ఉదాహరణయై ఆధారమూర్తి అవ్వండి, మనసా శక్తి ద్వారా దుఃఖి ఆత్మలకు సుఖం యొక్క వరదానం ఇవ్వండి ....31-03-11

ఈరోజు తాత ముత్తాతలకు తాత (గ్రేట్ గ్రేట్ గ్రాండ్‌ఫాదర్) తన యొక్క కోట్లలో కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమంది అయిన పిల్లల యొక్క భాగ్యరేఖలను చూస్తున్నారు. ప్రతి ఒక్కరి మస్తకంలో మెరిసే దివ్యసితార మెరుస్తూ కనిపిస్తుంది. నయనాలలో స్నేహం యొక్క రేఖను చూస్తున్నారు. నోటిలో జ్ఞానం యొక్క రేఖను చూస్తున్నారు. మనస్సులో మనోభిరామునిలో లవలీనం అయ్యే రేఖను చూస్తున్నారు. చేతులలో జ్ఞాన ఖజానాల యొక్క రేఖను చూస్తున్నారు. పాదాలలో ప్రతి అడుగులో కోటానుకోట్ల సంపాదన యొక్క రేఖను చూస్తున్నారు. ప్రతి ఒక్క బిడ్డ ఈ రేఖలలో నెంబరువారీగా సంపన్నులు. ఇటువంటి భాగ్యం మీకు తప్ప మరెవ్వరికీ లేదు. మీకు ఎంత శ్రేష్ఠ భాగ్యం అంటే ప్రతి ఒక్క బిడ్డ మెరుస్తూ కనిపిస్తున్నారు. ఈ భాగ్యం అవినాశి అయిపోతుంది ఎందుకు? ఎందుకంటే ఇచ్చేవారు అవినాశి తండ్రి. ఈ సంగమయుగంలోనే ఇటువంటి శ్రేష్ఠ భాగ్యం ప్రాప్తిస్తుంది. ఇది భవిష్యత్తులో కూడా వస్తుంది. సంగమయుగం సర్వప్రాప్తుల యుగం. ఎవరు ఎంత తమ భాగ్యాన్ని జమ చేసుకుంటారో అంత అనేక జన్మలు భాగ్యానికి ఫలం లభిస్తుంది. ఈ సంగమయుగం యొక్క మహిమ పిల్లలైన మీకే తెలుసు. సంగమయుగం యొక్క ప్రాప్తులు కల్పమంతటిలో శ్రేష్టాతి శ్రేష్టమైనవి.

బాప్‌దాదా చూస్తున్నారు, ప్రతి ఒక్క బిడ్డ ఈ సంగమయుగ ప్రాప్తులతో ఎంత సంపన్నం! మీరందరు కూడా సర్వప్రాప్తుల యొక్క అనుభవంలో సదా ఉంటున్నారా లేక అప్పుడప్పుడా? అవినాశి తండ్రి కనుక ప్రాప్తులు కూడా అవినాశి. బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డను ఏ రూపంలో చూడాలనుకుంటున్నారు? తెలుసా? బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే ప్రతి బిడ్డ స్వరాజ్యాధికారి రాజు అవ్వాలి. స్వయంపై అంటే కర్మేంద్రియాలపై, మనస్సు, బుద్ధి, సంస్కారాలపై రాజు అయ్యి రాజ్యం చేయాలి. భవిష్యత్తులో అయితే రాజ్యాధికారి అవుతారు కానీ ఇప్పుడు స్వరాజ్యాధికారి రాజు అవ్వాలి. ఏ కర్మేంద్రియం అయినా కానీ మీ అదుపులో ఉండాలి, ఎందుకంటే బాబా ద్వారా సర్వశక్తుల యొక్క ఖజానా ప్రాప్తించింది. బాబా ప్రతి ఒక్క బిడ్డను స్వరాజ్యాధికారి రాజుగా చూడాలనుకుంటున్నారు. అయితే మీరందరు స్వరాజ్యాధికారిగా అయ్యారా? మనస్సు, బుద్ధి, సంస్కారాలపై రూలింగ్ చేసే శక్తి, కంట్రోల్ చేసే శక్తి వచ్చాయా? ఆధీనత లేదు కదా? అధికారులు.

**6. బాప్‌దాదాని తోడు పెట్టుకుంటున్నారు, ఒంటరిగా ఉండటం లేదు, బాబాని సదా తోడు పెట్టుకుంటే మనస్సు, బుద్ధి, సంస్కారాలలో దేనికీ ధైర్యం చాలదు, మీ కంట్రోల్ నుండి తప్పుకోవడానికి. అందువలన బాప్‌దాదా సదా శక్తులకు చెప్తుంటారు - మీ యొక్క ఏ స్వరూపాన్ని గుర్తు ఉంచుకోవాలి, దాని ద్వారా ఎప్పుడూ కూడా బాబాతోడుని మర్చిపోకూడదు. అది ఏమిటంటే శివశక్తిని. శివుడు మరియు శక్తి కలిసి ఉన్నాయి. ఈ స్మృతి మాయాజీత్‌గా, ప్రకృతిజీత్‌గా స్వతహాగా తయారు చేస్తుంది.** ఎందుకంటే బాప్‌దాదా మీకు చెప్పేశారు, వర్తమాన సమయంలో ప్రకృతి తన పని తాను చేస్తుంది. ఎందుకంటే మనుష్యాత్మలు ప్రకృతిని కూడా విసిగిస్తున్నారు అందువలన ప్రకృతి కూడా విసిగిస్తుంది. ఈరోజుల్లో చూస్తున్నారు కదా! ప్రకృతి ఎక్కడో ఒక చోట తన కార్యం

Created by Universal Document Converter

చేస్తూ ఉంది కానీ మీరు ప్రకృతిజీత్‌లై ప్రకృతిని కూడా సతోప్రధానంగా తయారుచేస్తున్నారు.
**7.ప్రజలైతే ప్రకృతి యొక్క అలజడి చూసి రేపు ఏమవుతుందో అని భయపడతారు. కానీ మీకు తెలుసు, జరగబోయేది అంతా మంచిదే అని ఎందుకంటే సృష్టిచక్రంలో ఇప్పుడు సంగమయుగం అంటే అమృతవేళ జరుగుతుంది. అమృతవేళ తర్వాత ఏమి వస్తుంది? ఉదయం. అంధకారం సమాప్తి అయిపోయి వెలుగు వస్తుంది. అందువలన మీకు సంతోషం, మా రాజ్యం, సుఖమయ రాజ్యం అక్కడ ప్రకృతి కూడా సుఖమయంగా ఉంటుంది అటువంటి రాజ్యం ఇక రానే వచ్చింది అని సంతోషంగా ఉంది కదా! ఆ రాజ్యంలో దు:ఖం, అశాంతి యొక్క నామరూపాలు ఉండవు. ఎందుకంటే ఇప్పుడు సంగమయుగంలో మీరు ప్రకృతిజీత్‌గా అవుతున్నారు.** అందరికీ సంతోషంగా ఉంది కదా? మా రాజ్యం రానున్నది అని చెప్పండి. ఈ సంతోషం ఉందా? సంతోషంలో ఉన్నవారు చేతులెత్తండి. చాలా మంచిది. మీరు సంతోషంగా ఉంటున్నారు శుభాకాంక్షలు కానీ ఇటువంటి సంతోషాన్ని, మీ సంతోషాన్ని దు:ఖం అశాంతిలో ఉన్న మీ సోదరీ సోదరులకు బాబా ద్వారా మీరు తీసుకున్న కిరణాల ద్వారా వారికి సంతోష కిరణాలను ప్రసరింపచేయండి. బాప్‌దాదా చెప్పారు, ఈ మనసాసేవ కొరకు ప్రతి ఒక్కరు తమ దినచర్యలో సమయాన్ని నిర్ణయించుకోవాలని. ఎలాగైత ఇతర కార్యాల కొరకు సమయం నిశ్చయించబడి ఉందో అలాగే మీ సంతోష భోజనం ద్వారా దు:ఖి అశాంతి ఆత్మలకు మనసా శక్తి ద్వారా ఎంతోకొంత వరదానాన్ని ఇచ్చి వారిని కూడా సంతోషపరచండి. అయితే మనసా సేవ కొరకు సమయాన్ని నిర్ణయించుకున్నాం అనేవారు చేయిఎత్తండి. మంచిది, నిర్ణయించుకోనివారు కూడా ఉన్నారు కానీ తక్కువమంది. కానీ దీనికి సమయాన్ని నిర్ణయించుకోవాలి. ఎందుకంటే వారు మీ సోదరీ సోదరులే కదా! మరయితే మీకు దయ రావటం లేదా? వస్తుంది కదా! బాప్‌దాదా అందరినీ ఏవిధంగా చూడాలనుకుంటున్నారంటే సంగమయుగంలో రెండు విషయాలు అమూల్యమైనవి 1. సంకల్పశక్తి 2. సంగమయుగం యొక్క సమయం. ఎందుకంటే సంగమయుగ సమయంలో ఒక జన్మలో అనేక జన్మల ప్రాలబ్ధాన్ని తయారు చేసుకోవాలి.

ప్రస్తుతం బాప్‌దాదా చూశారు, ఎక్కువమందికి అశుద్ధ సంకల్పాలు తక్కువ నడుస్తున్నాయి కానీ వ్యర్థ సంకల్పాలు వస్తూ ఉన్నాయి. ఈ ఒక్క జన్మ యొక్క విలువను అనుసరించి వ్యర్థ సంకల్పాలు ఇప్పుడు సమాప్తి అయిపోవాలి ఎందుకంటే సంగమయుగం యొక్క గొప్పతనం యొక్క లెక్కతో చూస్తే ఒక్క సెకండు కూడా ఎంతో విలువైన సమయం యొక్క అధికారాన్ని ఇప్పిస్తుంది. అందువలన ప్రతి ఒక్కరు ఈ రెండు విషయాలపై అనగా సమయం మరియు సంకల్పం రెండింటి యొక్క విలువను తెలుసుకుని సమయాన్ని మరియు సంకల్పాన్ని సఫలం చేస్కోండి. స్థూల ఖజానాని ఎలాగైతే సఫలం చేసుకుంటారో, ఒక్క జన్మలో సఫలం చేసుకోవటం ద్వారా అనేక జన్మలకు ఆ ప్రాప్తి జమ అవుతుంది అని మీకు తెలుసు. అదేవిధంగా ఈ రెండు విషయాలపై ధ్యాస పెట్టి సఫలం చేసుకుని సఫలతామూర్తి అవ్వండి.

ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక్క బిడ్డకి విశేషంగా ఒక వరదానం ఇస్తున్నారు, ప్రతి ఒక్క బిడ్డ ఈరోజు నుండి స్వయాన్ని ఆందోళన నుండి ముక్తిగా తయారు చేసుకోగలరా? ధృడ సంకల్పం చేయండి – ఈరోజు నుండి అటెంక్షన్ ఉంది, టెంక్షన్ లేదు. పిల్లలు ఆందోళనలో ఉన్నప్పుడు చూసి బాప్‌దాదా అనుకుంటున్నారు ఇప్పుడిప్పుడే వీరిని ఫోటో తీసి పంపాలి అనుకుంటున్నారు.

Created by Universal Document Converter

అప్పుడు మీరు ఎలా అయిపోయారో మీకే అర్ధమవు తుందని. బాప్‌దాదా పిల్లలను మన్‌జీత్‌గా, జగజ్జీత్‌గా తయారు చేయాలను కుంటున్నారు. ఆందోళన ఎక్కడ వస్తుంది? మనస్సులోనే వస్తుంది కదా! మీరయితే రాజులు కదా, స్వరాజ్యాధికారులు కదా! మనస్సు మీదా లేక మనస్సు మీకు యజమానియా? మీరు ఏమంటున్నారు? నా మనస్సు అని రోజంతా అంటూంటారు కదా! మనస్సు యజమాని కాదు కదా! అయితే ఎవరు ధైర్యం పెట్టుకుంటారు? బాబా యొక్క వరదానం సహజంగా లభిస్తుంది కానీ కొద్దిగా ధ్యాస పెట్టుకోవలసి ఉంటుంది. బాబా వరదానం యొక్క సహాయాన్ని అనుభవం చేసుకుని చూడండి. అందరి ముఖం ఎప్పుడు చూసినా కానీ ఎలా కనిపించాలి? ఆందోళన నుండి ముక్తిగా, కమలపుష్ప సమానంగా లేదా వికసించిన గులాబీపుష్పం వలె ఉండాలి.

బాప్‌దాదా చూశారు, ఇంతకు ముందు శాతం వ్రాసి ఇవ్వమని ఒక పని ఇచ్చాను; అన్ని చోట్ల నుండి సమాచారం వచ్చింది. ఇక్కడ కూడా ఫలితం తీశారు. అంటే ధ్యాస పెట్టారు కనుక బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. కానీ ఇప్పుడు బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే ప్రస్తుత సమయాన్ని బట్టి వాణి ద్వారా చెప్తే వినే సమయం కూడా తక్కువ లభిస్తుంది అందువలన మనస్సు ద్వారా మరియు మీ ముఖం ద్వారా మరియు నడవడిక ద్వారా సేవ చేయండి. ఇప్పటి ఈ అభ్యాసం రాబోయే సమయంలో చాలా పనికొస్తుంది. అయితే ఈరోజు నుండి ఆందోళన ముక్తి యొక్క సంకల్పం చేయగలరా? చేయగలరా? చేయగలరా? చేయి ఎత్తండి. ఆందోళన నుండి ముక్తులవ్వాలి. మంచిది, అందరినీ ఫోటో తీయండి. చాలా మంచిది. **8. ఈనాడు ప్రపంచంలో ఆందోళన బాగా పెరిగిపోతూ ఉంది, పరిస్థితులను అనుసరించి అనేకాత్మలు చాలా ఆందోళనపడుతున్నారు. కనుక మీరు ఆందోళన నుండి ముక్తులైన అనుభవం మరియు నడవడిక మరియు ముఖం వారికి ఒక ఆధారంగా అవుతుంది. ప్రపంచం అంతా తిరిగి చూస్తే లేదా వార్తలు వింటే ఏమి కనిపిస్తుంది? అల్పకాలికంగా తమని తాము సంతోషం చేసుకునే సాధనాలు తయారుచేసుకుంటున్నారు. కనుక ఆందోళనలో ఉన్నవారికి ఆందోళన ముక్తుల యొక్క ఉదాహరణ చూపండి,దాని ద్వారా వారికి కూడా సహాయం కనిపించాలి.** అయితే సంకల్పం చేశారు, ఆందోళనముక్తులుగా ఉంటాం అని మనస్సులో సంకల్పం చేశారా? ధృడంగా చేశారా లేక సాధారణంగా చేశారా? ఎక్కడ ధృడత ఉంటుందో అక్కడ సఫలత లభించి తీరుతుంది. చేస్తాం అనకూడదు, చేసి తీరుతాం. ఇష్టమేనా? దీనిలో చేతులెత్తండి. బాప్‌దాదా ఒక విషయం చూశారు, చేతులెత్తి చాలా సంతోషపెడుతున్నారు. చేతులెత్తి సంతోషం చేశారు సరే కానీ ఇప్పుడు ఏమి చేస్తారు? ధృడ సంకల్పం మరియు సాధారణ సంకల్పం వీటిలో రాత్రికి పగలుకి ఉన్నంత తేడా ఉంది. చేస్తాం మరియు చేసి తీరుతాం వీటిలో తేడా ఉంది కదా! ఈ సంవత్సర సీజన్‌లో ఇది చివరి మిలనం కదా కానీ తర్వాత సీజన్ వచ్చేసరికి చాలా సమయం ఉంది ఆ సమయానికి చిన్న పెద్ద సెంటర్స్‌లో అందరిలో కారణాలు ఉండకూడదు నివారణా స్వరూపులుగా కనిపించాలి. మరి ఎంత ధైర్యం మరియు ఉల్లాసం ఉన్నాయి? బ్రాహ్మణ పరివారంలో ఆందోళన యొక్క నామరూపాలు ఉండ కూడదు. అలా కాగలరా? కాగలనా అని ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు అడగండి. ఈ సంతోషకర వార్త బాప్‌దాదా వినాలనుకుంటున్నారు. బాప్‌దాదా చూశారు, చేస్తాం అనే కోరిక అయితే అందరు పెట్టు కుంటున్నారు కానీ సమస్య వచ్చినప్పుడు ఆ సమస్య తనకు వశం చేసేసు

Created by Universal Document Converter

కుంటుంది. ఆ తర్వాత చాలా మధురమైన విషయాలు చెప్తున్నారు ఇలా జరిగిపోతుంది కదా, ఇలా జరుగుతుంది కదా, ఇలా అవుతుంది కదా అని బాప్‌దాదాకి చాలా మదురాతి మధుర విషయాలు వినిపిస్తున్నారు. అన్నింటికీ కారణం రాజుగా అయిపోండి చాలు. స్వరాజ్యాధికారి అయిపోండి. ఈరోజు బాప్‌దాదా పిల్లలందరినీ అంటే ఎదురుగా కూర్చున్న వారిని, దూరంగా ఉండి మనస్సులో కూర్చున్న వారిని, మీరయితే కళ్ళెదురుగా ఉన్నారు దూరంగా కూర్చున్న వారిని హృదయంలో చూస్తున్నాను.

బాప్‌దాదాకి తెలుసు, ఈరోజు మధువనంలో కూడా చిన్న చిన్న గీతాపాఠశాలలు పెట్టారు. పిల్లలు వచ్చారు, క్రింద కూర్చున్నవారికి, అక్కడక్కడ కూర్చున్న వారికి బాప్‌దాదా చాలా చాలా మనస్ఫూర్వక పాలనను మరియు ప్రియస్మృతులను ఇస్తున్నారు. (ఈరోజు శాంతివనంలో 28 వేలమంది కంటే ఎక్కువ అన్నయ్యలు, అక్కయ్యలు కూర్చున్నారు) బాప్‌దాదా చూశారు, పిల్లలకు కొద్దిగా కష్టంగా అనిపించటం కనిపించింది కానీ ఆ కష్టాన్ని సంతోషంగా అనుభవం చేసుకోవటం లేదు. అయినా కానీ విశ్రాంతిగా నిద్రపోవడానికి మూడు అడుగుల చోటు ఉంది కదా! పట్టారాణిగా అయిన పిల్లలకు బాప్‌దాదా విశేషంగా ప్రియస్మృతులు ఇస్తున్నారు. మంచిది, ఈరోజు మొదటిసారిగా వచ్చిన పిల్లలకు బాప్‌దాదా కొత్తగా బ్రాహ్మణ పరివారంలో వచ్చినందుకు మీ తరపు నుండి మరియు బ్రాహ్మణ పరివారం తరపు నుండి చాలా చాలా శుభాకాంక్షలు ఇస్తున్నారు ఎందుకంటే బాగా ఆలశ్యంగా వచ్చారు అయినా కానీ వచ్చారు. బాప్‌దాదా మరియు పరివారాన్ని చూశారు. బాప్‌దాదా అనుకుంటున్నారు ఈరోజు వచ్చిన వారికి వరదానం ఏమిటంటే ఒకవేళ మీరు మనస్సులో కోరుకుంటే చివర వచ్చినా కానీ తీవ్రంగా, తీవ్రం నుండి మొదటికి రాగలరు. బాప్‌దాదా మరియు పరివారానికి ఆత్మలైన మీరంటే ప్రేమ. కనుక సహయోగి అవుతారు, స్నేహమిస్తారు మరియు మిమ్మల్ని ముందుకి తీసుకువెళ్తారు. అవకాశమిస్తారు. అందువలన ఈరోజు వచ్చిన వారికి డ్రామానుసారం చాలా మంచిగా ముందుకి వెళ్ళే అవకాశం లభించింది. ఎవరు ఎక్కడ నుండి వచ్చినా కానీ పరివారం అందరూ మీకు సహయోగి అవుతారు మీరు సహజయోగి అవ్వాలి, మంచిది.

## ప్రశ్నలు

1. ముందు ముందు ఎలాంటి దృశ్యాలు రానున్నవి?
2. ప్రకృతి పరీక్షల సమయంలో ఏ రెండు కర్తవ్యాలు నిర్వర్తించాలి?
3. ఇప్పుడు దేని కొరకు సమయం తీయటం తప్పనిసరి?
4. మనపై వేటి యొక్క ప్రభావం పడకూడదు?
5. సదా ప్రతీ ఆత్మ పట్ల ఏ భావం ఉండాలి?
6. మనస్సు, బుద్ధి, సంస్కారాలు సహజంగా అదుపులోకి వచ్చేదెలా?
7. ప్రకృతి అలజడి చూసి మీకు భయం అనవసరం, ఎందుకు?
8. ఇతరులకు మనం ఏ విషయంలో ఉదాహరణగా అవ్వాలి?

Created by Universal Document Converter

**జ్వాలాముఖి అగ్ని స్వరూప యోగశక్తి ద్వారా సంస్కారాల యొక్క సంస్కారం చేయండి, మీ నడవడిక, ముఖం, దృష్టి, వృత్తి మరియు సంకల్పం ద్వారా బాబాని ప్రత్యక్షం చేయండి ....13-04-11**

ఈరోజు పిల్లల యొక్క ప్రేమ ప్రేమ సాగరుడిని కూడా తన దగ్గరకి పిలిచింది. బాప్‌దాదాకి సంతోషంగా ఉంది, పిల్లలకు తండ్రిపై మనస్పూర్వకమైన ప్రేమ బావుంది మరియు సదా ఈ ప్రేమ ఆధారంగానే బాబా సమానంగా అయిపోతారు. మామూలుగా కూడా బాప్‌దాదా ప్రేమ అనే సబ్జక్టులో పిల్లలను ముందుంచారు. ఈరోజు పిల్లలు తమ ప్రేమ యొక్క త్రాడుతో బంధించి ప్రేమ సాగరుడిని విశేషంగా మధువనం పిలిచారు. ఈ ప్రేమ సదా ప్రత్యక్ష రూపంలో ఉండాలి. మనోభిరాముడైన బాబాకి కూడా మనస్పూర్వక ప్రేమ సదా చేరుతూ ఉంటుంది నెంబరువారీ తప్పదు. బాబా అనుకుంటున్నారు, ప్రేమకు గుర్తు ఏమిటంటే సదా ప్రతి ఒక్కరి హృదయంలో మనోభిరాముడు లీనమై ఉండాలి. ఏ బిడ్డ కూడా ఒంటరివారు కాదు, కలిసి ఉన్నారు. అయితే పరిశీలించుకోండి, సదా కలిసే ఉంటున్నారా లేక అప్పుడప్పుడు ఒంటరివారు కూడా అవుతున్నారా? ఒంటరితనంలో మాయ అవకాశం తీసుకుంటుంది అందువలన బాప్‌దాదా సదా చెప్తారు, మనోభిరాముడిని మనస్సులో కొలువుంచుకోండి. దీనినే సత్యమైన మరియు సదా ప్రేమ అని అంటారు. అయితే ఎప్పుడైనా ఒంటరిగా అవుతున్నారా లేక సదా కలిసి ఉంటున్నారా? మీ ప్రతి ఒక్కరి ప్రతిజ్ఞ ఏమిటి? విశేషంగా మధువన నివాసీయులకు నషా ఉంది, కలిసి ఉన్నాము, కలిసి వెళ్తాము, కలిసి రాజ్యం చేస్తాం అని. అదేవిధంగా ఎవరైతే విశేష మధురాతి మధుర నిమిత్త పిల్లలు కూర్చున్నారు. వారు బాబాతో చేసిన మనస్పూర్వక ప్రతిజ్ఞ ఇదే మరియు ఎక్కువమంది ప్రత్యక్షంగా కూడా ఆవిధంగానే ఉంటున్నారు. సదా కంబైండ్ రూపంలోనే ఉంటున్నారు కానీ నెంబరువారీ. బాబా అనుకుంటున్నారు, ప్రతి ఒక్క మహారథి, నిమిత్త పిల్లలు తమ ముఖం ద్వారా ఇతరులకు బాబాను సాక్షాత్కారం చేయించేవారని. వారి యొక్క ముఖం మరియు నడవడిక ద్వారా బాబా యొక్క ప్రకాశమయ ముఖం మరియు దాంతోపాటు బాబావంటి అతీత మరియు ప్రియమైన నడవడిక యొక్క సాక్షాత్కారం అవుతూ ఉండాలి.

బ్రహ్మాబాబాని చూశారు, బ్రహ్మాబాబా అంతిమం వరకు బాబా యొక్క శ్రీమతానుసారంగా ప్రతి మురళీలో ఎన్నిసార్లు బాబా, బాబా అని అనేవారు! లెక్కించండి. ప్రతి మురళీలో బాబా, బాబా అని ఎన్నిసార్లు అనేవారు? మరియు బాబావంటి ముఖం ద్వారా, మూర్తి ద్వారా, వచనం ద్వారా, విశేషంగా నయనాలు మరియు మస్తకం ద్వారా బాబాని ప్రత్యక్షం చేశారు! పిల్లలైన మీరు అనుభవీలు కదా, బ్రహ్మాబాబాను చూస్తుంటే ఏమి అనుభవం అయ్యేది? బాప్‌దాదా అనుభవం అయ్యేవారు. కేవలం బాప్ అనే మాట ఎవరూ అనేవారు కాదు, సదా ప్రతి ఒక్కరి నోటి నుండి బాప్‌దాదా, బాప్‌దాదా అని కలిసి అనేవారు మరియు అనుభవమయ్యేది. ఈవిధంగా తండ్రిని అనుసరించండి. మీ ముఖం ద్వారా, మాట ద్వారా, నడవడిక ద్వారా, దృష్టి ద్వారా బాబా యొక్క స్మృతి స్వతహాగానే రావాలి చూసినవారికి. ఇప్పుడు బాబా చూశారు, మీ అందరికీ, ఎక్కువమంది ఉన్న సంకల్పం ఏమిటంటే మేము మా ముఖం, మాట లేదా కర్మ ద్వారా బాబాని ప్రత్యక్షం చేయాలని. కనుక తండ్రిని అనుసరించండి. ఏవిధంగానైతే బ్రహ్మాబాబా తన నడవడిక, ముఖం

Created by Universal Document Converter

ద్వారా, దృష్టి ద్వారా, వృత్తి ద్వారా, సంకల్పం ద్వారా సదా బాబాని ప్రత్యక్షం చేశారో మీ అందరికీ అనుభవం ఉంది కదా! బ్రహ్మాబాబా ఒక్కరినే చూసేవారు కాదు, బాప్‌దాదాయే కనిపించేవారు. కారణం ఏమిటి? బ్రహ్మాబాబా సదా తన నయనాలలో, మస్తకంలో బాబాని నింపుకున్నారు. కనుక మీ ముఖం, నడవడిక బాప్‌దాదాని ప్రత్యక్షం చేయాలి. **1. ప్రతి మాటలో నేర్పించేవారు అనుభవమవ్వాలి. వీరు ఏదైతే మాట్లాడుతున్నారో వీరికి నేర్పించినవారు, వీరిలో శక్తినింపేవారు సర్వశక్తివంతుడైన తండ్రి, భగవంతుడు అని తెలియాలి. వీరు భగవంతుని పిల్లలు, భగవంతుని విధ్యార్థులు, భగవంతుడిని అనుసరించే అనుచరులు కాదు, ఒక అడుగులో కోటానుకోట్ల సంపాదన చేసుకునేవారు.** ఇప్పుడు సమయం కూడా మీకు సహయోగి అవ్వడానికి తయారుగా ఉంది. పరిస్థితులు మారుతున్నాయి. ఆ పరిస్థితులు భగవంతుని స్మృతిని ఇప్పిస్తున్నాయి. 1. సమయం మరియు 2. నిమిత్తమైన మీ రెండు గ్రూపుల విశేషత. విశేషంగా నిమిత్తంగా తయారైన గ్రూపు మీటింగ్‌కి వచ్చారు.

బాప్‌దాదా చూశారు, వచ్చినటువంటి పిల్లలలో ఎక్కువమంది మనస్సులో మేము బాబాని ప్రత్యక్షం చేసి తీరవలసిందే అని ఉత్సాహ ఉల్లాసాలు ఉన్నాయి. ముఖం ద్వారా లేదా మూర్తి ద్వారా, వాణి ద్వారా, ఏ ఆత్మలు సంబంధ సంప్రదింపుల్లోకి వచ్చినా కానీ ఈరోజుల్లో మీరు చేసే మనసు యొక్క కళ్యాణ భావన ద్వారా ఆత్మలు మీ సంబంధంలోకి వస్తున్నారు మరియు రావాలను కుంటున్నారు కూడా. బాప్‌దాదా మనసాసేవ యొక్క పనిని అప్పగించారు, దానిలో కూడా చూసిందేమిటంటే యోగయుక్తంగా అయ్యి మనసాసేవ యొక్క అభ్యాసం చేస్తున్నారు; ఇప్పుడు ఆ తరంగాలు నలువైపుల ఎవరొకరికి చేరుతున్నాయి. మాకు ఎక్కడి నుండో ప్రకాశ కిరణాలు, సుఖ శాంతి అలలు వస్తూ ఉన్నాయి కానీ ఎక్కడి నుండి వస్తున్నాయి అనేది వారికి స్పష్టం కాలేదు. వస్తున్నాయి అంటున్నారు కానీ భారతదేశంలో ఉన్న బాప్‌దాదా యొక్క పిల్లల నుండి వస్తున్నాయి అనేది స్పష్టం కాలేదు. స్పష్టం అయితే పరుగున వచ్చేస్తారు. ఇప్పుడు ఇటువంటి ఆత్మలపై మరింత శక్తిశాలి కిరణాలను ప్రసరింపచేయండి దాని ద్వారా వారికి ఇది స్పష్టంగా తెలియాలి. చేరుతున్నాయి, మొదలైంది కానీ ఇప్పుడు కొంచెం కొంచెం కొన్ని కిరణాలు చేరుతున్నాయి ఇప్పుడు దీనిని మరింత శక్తిశాలిగా చేయండి. వారికి చేరటంలో, స్పష్టం అవ్వటంలో ఏవైతే విఘ్నాలు వస్తున్నాయో, ఏవి కారణమవుతున్నాయో వాటిని తొలగించండి, **2. యోగం జోడిస్తున్నారు, అమృతవేళ కూర్చుంటున్నారు కానీ జ్వాలాముఖి యోగం ఉండాలి; అది తక్కువగా ఉంది. దీని కారణంగా ఏ భక్తులకు లేదా ఆత్మలకు మీరు కిరణాలు పంపిస్తున్నారో ఆ కిరణాలు అంత స్పష్టంగా ఉండటం లేదు. మరియు జ్వాలాముఖి అగ్ని స్వరూప యోగశక్తి లేనికారణంగా లేదా తక్కువగా ఉన్న కారణంగా మధ్యలో విఘ్నం వేసే సంస్కారాలు సమాప్తి అవ్వటం లేదు.** పరివర్తన అయిపోవాలి అని పురుషార్థం చేస్తున్నారు, అవి చనిపోతున్నాయి కానీ వాటిని కాల్చటం లేదు. రావణుడిని కేవలం చంపరు, చంపిన తర్వాత కాల్చేస్తారు ఎందుకంటే చంపిన తర్వాత శరీరం అయితే మిగిలిపోతుంది కదా! అదేవిధంగా **3. మీరు అమృతవేళ బాబా స్మృతిలో కూర్చుంటున్నారు కానీ యోగం అగ్ని రూపంలో, జ్వాలా రూపంలో తక్కువగా ఉంటుంది. బాబాని కలుసుకుంటున్నారు, ఆత్మిక సంభాషణ చేస్తున్నారు, తమ తమ జీవితంలోని విషయాలను కూడా చెప్తున్నారు. కానీ యోగం నిరంతరం అగ్ని రూపంలో ఉండాలి.** సంస్కారాలను తప్పకుండా చంపుతున్నారు కానీ

Created by Universal Document Converter

మధ్యమధ్యలో అవి లేస్తున్నాయి. కాల్చేస్తే ఇక నామరూపాలు సమాప్తి అయిపోతాయి.
ఇప్పుడు పిల్లలందరు ఆత్మిక సంభాషణలో చెప్తున్నారు; ఎంత కావాలనుకుంటున్నామో అంత ఉండటం లేదని; కనుక బాప్‌దాదా ఈరోజు మీకు సూచన ఇస్తున్నారు ఎందుకంటే విశేష మహావీర్ పిల్లలు మీటింగ్‌కి వచ్చారు కదా మరియు మధువననివాసీయులు అంటే మధువనంలో ఏమి ఉంది? మధువనం అంటే బాబా. మధువనం అని అంటే అందరికీ ఏమి గుర్తు వస్తుంది? మధువనంలోని బాబా. అందువలన మధువనం వారు విశేషంగా ఈ ధ్యాస పెట్టుకోవాలి, ఎలాగైతే మధువనం అని అంటే మధువనంలోని బాబా గుర్తు వస్తారో; అందరు మధువనం వారిని ఏ దృష్టితో చూస్తారు? మధువనం వారు చేతులెత్తండి. చాలామంది ఉన్నారు. క్రింద ఉండేవారు అయినా, పైన ఉండేవారు అయినా ఈనాటి ఈ సభలో అందరికంటే ఎక్కువమంది మధువన నివాసీయులు ఉన్నారు. బాప్‌దాదాకి సంతోషంగా ఉంది, మధువన నివాసీయులు ఈ అద్భుతం తప్పక చేసి చూపిస్తారని. మధువననివాసీయుల యొక్క ముఖం మరియు మూర్తి ద్వారా బాబాయే బాబా కనిపించాలి. మాట ద్వారా బాబా కనిపించాలి ఎందుకంటే మధువనంలో యజ్ఞసేవకు బలం మరియు ఫలం చాలా లభిస్తుంది. తీసుకునేవారు తీసుకోవాలే కానీ లభిస్తూనే ఉంటుంది. సంస్కారాలను చూడటం లేదా సంస్కారాలను కలుపుకోవటంలో సదా ధ్యాస పెట్టవలసిన అవసరం ఉంది. **4. మధువనంలో ఉండే ప్రతి బిడ్డపై బాప్‌దాదాకి విశేష ప్రేమ ఉంటుంది, ఎందువలన? బాబా స్థాపన చేసిన యజ్ఞం యొక్క సేవలో స్వయాన్ని సమర్పితం చేసుకున్నారు. మధువనం వారికి 1. తమ పురుషార్థం యొక్క ఫలం లభిస్తూ ఉంది మరియు 2. మధువనానికి వచ్చే బ్రాహ్మణులు లేదా కొత్తఆత్మలకి సేవ చేస్తారు, యజ్ఞ సేవ ఇది, సాధారణ సేవ కాదు కనుక ఆ యజ్ఞసేవకు కూడా అదనపు పుణ్యం లభిస్తుంది. ఏ మధువన నివాసీ అయినా కానీ అమృతవేళ నుండి రాత్రి వరకు బాప్‌దాదా యొక్క శ్రీమతానుసారంగా నడిస్తే దానికి అదనపు పుణ్యం లభిస్తుంది, అది వారికి తెలిసినా తెలియకపోయినా, ఈ విషయంలో సోమరిగా ఉన్నా కానీ మధువన సేవ యొక్క పుణ్యం తప్పక లభిస్తుంది. మధువననివాసి అవ్వటం సాధారణ విషయం కాదు. ఎవరు ఏ పని చేస్తున్నా కానీ, శుభ్రం చేయిస్తున్నా కానీ ఆ సాధారణ పని యొక్క పుణ్యం కూడా ఎక్కువే లభిస్తుంది ఎందుకంటే స్వయంగా బాబా రచించిన యజ్ఞం కనుక. ఈ యజ్ఞం ద్వారానే మధువనంలో అందరికీ పరమాత్మ ప్రేమ ప్రాప్తిస్తుంది. అందువలన మధువనంలో తప్ప బాబా మరెక్కడా రారు. బాబా రావటం, కలుసుకోవటం అనే పాత్ర మధువనానికే నిర్ణయం అయ్యి ఉంది.** కనుక మధువనంలో ఉండే ప్రతి ఒక్కరు మీ పుణ్యఖాతా గురించి తెలుసుకోండి, గ్రహించండి మరియు ఆ మహాన్ ప్రాప్తి స్వరూపులు అవ్వండి. ఇక్కడ ఏది జరిగినా కానీ మీ పని ఏమిటంటే అది పెద్దవారికి చెప్పటం. పెద్దవారికి చెప్పేశారు అంటే మీ మనస్సు నుండి తీసేశారు. మీ భాధ్యత పూర్తయిపోయింది. ఏదైనా సరిగ్గా జరగటం లేదు అని మీకుఅనిపిస్తే దానిలో మీకు పాపం తయారవ్వదు. ఎవరు భాధ్యులో వారికి తయారవుతుంది. మీరు నిశ్చింతగా ఉండండి. పెద్దవారికి చెప్పట మీ పని, కానీ ఆ తర్వాత ఏమి జరిగింది, ఏమి జరగలేదు, ఇలా ఎందుకు అవ్వలేదు, అలా ఎందుకు అవ్వలేదు వీటి గురించి మీకు అవసరం లేదు, వీటి వలన మరిన్ని వ్యర్థ సంకల్పాలు వస్తాయి. మీ భాధ్యత మీరు నెరవేర్చండి. విషయం పెద్దవారికి వరకు చేర్చండి, అది కూడా పద్ధతి ప్రకారం మధువననివాసి బ్రాహ్మణులు మీరు, ఉన్నతమైన వారు మీరు కనుక మీ కర్తవ్యం

Created by Universal Document Converter

ఏమిటో తెలుసుకుని ఆ కర్తవ్యాన్ని చేయండి. మీ కర్తవ్యం గురించి విని అందరు నేర్చుకునేవిధంగా ఉండాలి. బాప్‌దాదాకి తెలుసు, మధువనం వారిలో కొందరు చాలా మర్యాదాపూర్వకంగా స్వ పురుషార్థంతో బాబాకి స్నేహి అయ్యి సహయోగం ఇచ్చే పిల్లలు కూడా ఉన్నారు. కానీ బాప్‌దాదా కోరుకునేది, మధువనం వారి గురించి బాప్‌దాదా యొక్క కోరిక ఏమిటి? మధువన నివాసీ అయిన ప్రతి బాబా బిడ్డ యజ్ఞ స్నేహి, సహయోగియై తమ నడవడిక ద్వారా అందరికీ బాబా పరిచయాన్ని ఇవ్వాలి. మధువన నివాసీలైన మీకు ఎంత గొప్ప భాగ్యం! కనుక మీ భాగ్యాన్ని ప్రసిద్ధి చేయండి ఎందుకంటే యజ్ఞ నివాసులు. పరమాత్మ మొదట ఏమి రచించారు? యజ్ఞాన్ని రచించారు. యజ్ఞభూమిగా మధువనం నిమిత్తమైంది. మధువనం యొక్క మహిమ తెలుసు కదా, మధువనం యొక్క మహిమ తెలిసినవారు చేతులెత్తండి. బాప్‌దాదా ఇక్కడ చూస్తారు. మంచిది, చాలా మంచిది.

బాప్‌దాదా ప్రతి మధువన నివాసికి చాలా చాలా శక్తిశాలి మనస్పూర్వక ప్రేమ మరియు మనస్పూర్వక ఆశీర్వాదాలను ఇస్తున్నారు. మరియు మహారథీలను, మీటింగ్‌కి వచ్చిన వారిని చూసి ఓహో పిల్లలూ ఓహో అని మనస్సులో పాడుకుంటున్నారు. **5. ఎవరైతే మీటింగ్‌కి వచ్చారో వారందరు ఒక విషయంలో ముందుకి వెళ్ళాలి. ఎవరు, ఎంతమంది మీకు సేవ కోసం సహయోగిగా ఉన్నారో వారిని సదా మీ సంతోషం మరియు ప్రాప్తి ద్వారా సంతుష్టంగా ఉంచాలి. ఒకవేళ వారికి శిక్షణ ఇస్తున్నా కానీ శిక్షణతో పాటు స్నేహాన్ని కూడా ఇవ్వండి. ఆ స్నేహం ఆధారంగా వారు తమని తాము ముందుకి తీసుకువెళ్ళగలరు. మీ స్నేహాన్ని వారు లోకువగా తీసుకునేటంత ఇవ్వకండి, స్నేహం కారణంగా ఏది చేసినా కానీ క్షమించేయటం లాంటి స్నేహం ఇవ్వకండి.** బాప్‌దాదాకి సంతోషంగా ఉంది, నిమిత్తమైన వారు ధ్యాస పెడుతున్నారు, ధ్యాస పెట్టి సంతుష్టం కూడా చేయండి మరియు విశ్వానికి సంతుష్టత యొక్క కిరణాలు చేరాలి. నిమిత్తమైనవారు ఈ పని కూడా చేయాలి. నిమిత్తమైనవారు తమ తమ సహయోగుల సంస్కారాలను పరివర్తన చేయటంలో కొంచెం శ్రమించవలసి ఉంటుంది. సేవ చేయిస్తున్నారు, ఉండడానికి, తినడానికి సౌకర్యాలు సెంటర్‌లో కల్పిస్తున్నారు కానీ వారిలో ఎంత శక్తి నింపాలంటే వారు బాబా నుండి శక్తిని తీసుకుని మీ సేవాస్థానం యొక్క వాయుమండలాన్ని బాగా తయారుచేయాలి దాని ద్వారా అక్కడికి ఎవరు వచ్చినా కానీ మొదట ఆ వాయుమండలం యొక్క ఆకర్షణలోకి వచ్చేయాలి. ఎందుకంటే ఈరోజుల్లో అందరు ఇదే కోరుకుంటున్నారు రాగానే ఏదో అనుభవం అయ్యేవిధంగా ఉండాలనుకుంటున్నారు. చూడగానే ఏదో అనుభవం అవ్వాలి. వినే అనుభవం అయితే అవుతుంది, యోగం యొక్క అనుభవం కూడా అవుతుంది కానీ వాయుమండలం యొక్క అనుభవమవ్వాలి. ఈ ధ్యాస నిమిత్త ఆత్మలు పెట్టుకోవాలి, వారికి ఇది విశేష సేవ. స్వయం యోగయుక్తంగా అయ్యి వాయుమండలంలో మంచి స్థితిలో ఉంటే కనుక ఆ ప్రభావం సేవాస్థానంపై స్వతహాగానే పడుతుంది. **6. ఎలాగైతే బాప్‌దాదా లేదా నిమిత్తమైన ఉన్నత ఆత్మల యొక్క వాయుమండలం, తరంగాలు ప్రభావం వేస్తాయి కదా! బాప్‌దాదా వచ్చినప్పుడు వాయుమండలం మారిపోతుంది కదా! అలాగే ప్రతి బిడ్డ వాయుమండలాన్ని తయారుచేయాలి. ఎందుకంటే ఇప్పుడు మీ సేవాకేంద్రాల యొక్క వాయుమండలం మారినప్పుడే విశ్వం యొక్క వాయుమండలం మారుతుంది. మీ సేవాస్థానాలే నిమిత్తం.** పురుషార్థం ఉంది, లక్ష్యం ఉంది కానీ ఈ లక్ష్యాన్ని మరింత శక్తిశాలిగా తయారుచేస్తోంది.

Created by Universal Document Converter

ఎవరిని చూసినా కానీ ప్రజలు ముఖం ద్వారా, తరంగాల ద్వారా తెలుసుకుంటున్నారు ఈరోజుల్లో ఎందుకంటే వారి బుద్ధిలో ఆసురీ శక్తి యొక్క ప్రభావం కూడా ఉంది, జ్ఞానం యొక్క ప్రభావం కూడా ఉంది అందువలన మీటింగ్‌కి వచ్చిన ప్రతి ఒక్కరికీ భాధ్యత ఉంది. బాప్‌దాదాకి తెలుసు అలా చేయడానికి ప్రయత్నిస్తున్నారు కూడా కానీ మీ ప్రయత్నాన్ని మరి కొంచెం పెంచండి. అర్ధమైందా!

ఈరోజు ప్రత్యేకంగా పిలిచారు. ప్రేమ పాఠంలో అయితే గెలిచారు. మధువనం వారి సంకల్పం కావచ్చు వారి సంకల్ప శక్తి, మిమ్మల్ని పిలిచిన ప్రత్యక్ష శక్తి, ప్రేమతో, నషాతో మాట్లాడారు. మధువనం వారి పిలుపే కానీ మీరు కలవటం వలన డబల్ అయ్యింది. మంచిది. ఇప్పుడు చెప్పాల్సింది మరేమైనా ఉందా! ఇప్పుడు బాప్‌దాదా అందరి ఫలితాన్ని చూడాలను కుంటున్నారు. మధువనం వారి యొక్క మరియు మీటింగ్ వారి యొక్క ఇద్దరి ఫలితాన్ని చూడాలనుకుంటున్నారు. జగదాంబ యొక్క విశేష పురుషార్ధం ఏమిటంటే బాబా చెప్పటం మరియు జగదాంబ చేయటం. మీ దాదీ యొక్క మాట కూడా ఇదే - ఇప్పుడు ఇంటికి వెళ్ళిపోవాలి, ఇప్పుడు ఇంటికి వెళ్ళిపోవాలి. మీ దాదీ యొక్క సంకల్పం ఇదే-ఇప్పుడు కర్మాతీతంగా అవ్వాలి, కర్మాతీతంగా అయ్యేటందుకు క్లాస్ చేయటం, కర్మాతీతం యొక్క ఉల్లాసాన్ని ఇవ్వటం. ఎవరైతే పాండవులు వెళ్ళిపోయారో వారి మనస్సులో కూడా ఇదే సంకల్పం - మేము పాండవులం, పాండవులను విజయీలు అని అంటారు, మీ మహిమ విజయీ పాండవులు, పాండవులు అనగానే ఏమి గుర్తు వస్తుంది? విజయం. అక్షోణిసైన్యం ఉన్నా కానీ పాండవులు అనే మాట అనగానే విజయం గుర్తు వస్తుంది. పాండవులు అయిదుగురే కానీ విజయీలు. ఎటువంటి వాయుమండలం అయినా కానీ, అక్షోణి సైన్యం యొక్క వాయుమండలం ఉన్నా కానీ పాండవులు, పాండవపతి యొక్క శ్రీమతంతో విజయీగా అయ్యారు మరియు విజయం యొక్క పేరు ప్రసిద్ధం చేశారు. ఇప్పుడు ఆ పాండవులే విజయీలై ఇతరులకు కూడా విజయాన్ని ఇచ్చేవారు. అందువలన పాండవులను చూసి బాప్‌దాదా సంతోషిస్తారు. ఏ విషయంలో సంతోష పడతారు? శక్తులకు తోడుగా ఉంటారు. శక్తులకు సహయోగాన్నిచ్చి ముందుకి తీసుకెళ్ళడంలో తోడుగా ఉంటారు. బాబా శక్తులకు శివశక్తి అనే మంత్రాన్నిచ్చి కంబైండ్‌గా తయారుచేశారు, అదేవిధంగా పాండవులు కూడా శక్తులకు సహయోగమిచ్చి వారిని ముందుపెట్టే మంచివారు మరియు సదా ఇంకా మంచివారిగా అయ్యి ముందుకి వెళ్ళేవారు. మంచిది.

బాప్‌దాదా ఈరోజు మీ స్నేహాన్ని చూసి మీ అందరికీ కూడా స్నేహ హారాన్ని వేస్తున్నారు. అలాగే మీరు కూడా అందరికీ స్నేహం సహయోగం అనే హారాన్ని వేయండి చాలు. చేతులతో హారాన్ని వేయటం కాదు, మనస్సుతో సహయోగం అనే హారాన్ని వేయండి. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు, **7. ప్రతి ఒక్క బిడ్డ యొక్క జేబులో సహయోగం అనే నోటు ఉండాలి. పొరపాట్లు అనే నోటు కాదు, సహయోగం అనే నోట్లతో జేబు నిండి ఉండాలి. ఎక్కడ చూసినా కానీ సహయోగం ఇవ్వండి అంటున్నారు కనుక సహయోగమనే నోటు ఇవ్వండి.** ఉందా జేబులో? సహయోగం అనే నోటు ఉందా? నిండి ఉందా? నిండి ఉంది కదా, ఖాళీ లేదు కదా? మీరు సహయోగం అనే నోటు ఇవ్వండి మరియు వారు మీకు ఆశీర్వాదాలు అనే హారం వేస్తారు. తర్వాత సీజన్‌లో వచ్చేటప్పుడు ఏ సంతోషకర వార్త వినిపిస్తారు? సంస్కారాల యొక్క సంస్కారం

Created by Universal Document Converter

అయిపోయింది. తయారేనా? అందరు తయారేనా? రెడీయేనా? మొదటి వరుసలోని వారు చేయి ఎత్తటం లేదు. చేయి ఎత్తారు. వెనుక ఉన్నవారు ఎత్తారు. ముందుగానే ఈ సంతోషకరవార్త వినిపిస్తారు కదా! సంస్కారాలను తొలగించుకుంటున్నారు కానీ కాల్చటం లేదు అందువలన తిరిగి మరలా వచ్చేస్తున్నాయి. అందువలనే చెప్పాను సంస్కారాలను సంస్కారం చేసేయాలి. ఎందుకంటే సమయాన్ని మీరే సమీపంగా తీసుకురావాలి. మీ ఎడ్వాన్స్‌పార్టీ యొక్క విశేషాత్మలు సూక్ష్మవతనవాసి బాబా ఇద్దరు ఎదురుచూస్తున్నారు. మీకు వారి యొక్క సంకల్పం చేరుతుందా? వారు తారీఖు అడుగుతున్నారు. మీ యొక్క పెద్ద పెద్ద దాదీలు మరియు దాదాలు ఇద్దరు తారీఖు గురించి ఎదురుచూస్తున్నారు. మరయితే వారికి తారీఖు చెప్తారా? చెప్తారా? మొదటి వరుసలోని వారు చెప్పండి. తారీఖు చెప్తారా? లేక వేచి చూడండి అని చెప్తారా? ప్రతి ఒక్కరు దీనిలో ఏమి చేయాలి? ప్రతి ఒక్కరు మీలో మిగిలిపోయిన సంస్కారాలను సంస్కారం చేయండి. అప్పుడు సమయం సమీపంగా వచ్చేస్తుంది. సమయాన్ని సమీపంగా తీసుకువచ్చే పద్ధతి ఇదే. మిగిలిపోయిన సంస్కారాలే విఘ్నం వేస్తున్నాయి. మరలా సీజన్ మొదలయ్యేటప్పటికీ చాలా రోజులు ఉన్నాయి కనుక ప్రతి రోజు ఏదొక సంస్కారాన్ని సంస్కారం చేయాలి. ఇన్ని రోజులున్నాయి కనుక ఒకొక్కటి చేసుకుంటూ వెళ్ళండి. అయితే ఎవరు చెప్తారు, మరలాసారి బాప్‌దాదా వచ్చినప్పుడు మేము సంస్కారాల యొక్క సంస్కారం చేశాం అని చేతులెత్తుతాం అనే వారు ఇప్పుడు చేయి ఎత్తండి. అయిపోయిందా? చేయి అయితే ఎత్తుతున్నారు, బాప్‌దాదా ముందుగానే చాలా చాలా చాలా శుభాకాంక్షలు ఇస్తున్నారు. మంచిది. బాబా తన ప్రతిజ్ఞ నిలుపుకున్నారు కదా. మీరు కూడా ప్రతిజ్ఞను నిలుపుకోవటంలో తెలివైనవారు. తండ్రికి ప్రతి పిల్లవాడు ప్రియమే. బాప్‌దాదాకి మేమెక్కడ ప్రియమవుతాం, మేము వెనుక ఉన్నాం,మేము అలాంటి వాళ్ళం ఇలా ఎవరూ అనుకోకండి. వెనుక ఉన్నవారు కూడా బాబాకి అతి అతి ప్రియమైనవారు ఎందుకంటే బాబాని నా బాబా అని అన్నారు కదా!

నలువైపుల ఉన్న పిల్లలందరికీ, ఎవరికైతే తెలిసిందో, అలా దూరంగా కూర్చున్న పిల్లలకు కూడా బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు మరియు ముందుగానే విజయీలుగా అయ్యాం అనే సంతోషకరవార్త చెప్తారని హృదయంలో ఇముడ్చుకుంటున్నారు. ఆ తర్వాత సాకారంగా చూస్తాను. మంచిది. ఈరోజు ఇక చేయవలసింది ఏమీ లేదు. ఈనాటి పాత్ర కలుసు కోవటం మరియు సంతోషపరచటం. బాప్‌దాదాకి సంతోషంగా ఉంది.

## ప్రశ్నలు

1. మన ప్రతీ మాట ఎవరిని ప్రత్యక్షం చేయాలి?
2. మనసాసేవ అందరికీ తక్కువగా ఎందుకు చేరుతుంది? సంస్కారాల పరివర్తన ఎందుకు జరగటం లేదు?
3. సంస్కారాలు సమూలంగా సమాప్తి అయ్యేదెలా?
4. మధువన యజ్ఞసేవ యొక్క ఫలం ఎంత గొప్పది? మధువనం యొక్క మహిమ ఎంత గొప్పది?
5. సేవకి నిమిత్తమైన వారు సహయోగుల విషయంలో దేని గురించి ధ్యాస పెట్టాలి?
6. విశ్వం యొక్క వాయుమండలం ఎలా మారుతుంది?
7. జేబులో ఏ నోటు ఉండాలి?

Created by Universal Document Converter

# ఫాలోఫాదర్ చేసి బ్రహ్మాబాబా సమానంగా వ్యర్థ సమయం, వ్యర్థ సంకల్పాలపై విజయీగా, కర్మాతీతంగా అయ్యి ముక్తిద్వారాన్ని తెరిచేటందుకు నిమిత్తులవ్వండి, ఈ దీపావళికి ప్రతి ఒక్కరు పరస్పరం కలుసుకుని సంస్కారాల కలయిక యొక్క నృత్యం చేసే సంకల్పం చేయండి ....19-10-11

ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న తన మధురాతి మధురమైన, ప్రియాతి ప్రియమైన పిల్లలను చూస్తున్నారు. అందరు చాలా ప్రేమతో తమ స్మృతిని ఇస్తున్నారు. ఇంతగా కేవలం బాబానే ప్రేమిస్తున్నారు. ఈ పరమాత్మ యొక్క ప్రేమ కేవలం ఇప్పుడే ప్రాప్తిస్తుంది. ప్రతి ఒక్క బిడ్డ ప్రేమలో లవలీనమై ఉన్నారు. బాబా కూడా ప్రతి బిడ్డకు ప్రేమకు బదులు ఇస్తున్నారు. ఓహో పిల్లలూ, ఓహో!! ఎదురుగా ఉన్నా, దూరంగా ఉన్నా కానీ ప్రతి ఒక్క బిడ్డ బాబా హృదయంలో నిండి ఉన్నారు. ఇంత ప్రేమను ఎవరిస్తారు! అని అందరి మనస్సులో ఇదే పాట మ్రోగుతూ ఉంది. తండ్రి మరియు పిల్లల యొక్క ఈ ఆత్మిక ప్రేమ ప్రతి బిడ్డను దేహానికి అతీతంగా మరియు బాబాకి ప్రియంగా తయారుచేసేది. ఈ ప్రేమ ఇప్పుడే పిల్లలకు ప్రాప్తిస్తుంది. ఈ ప్రేమ పిల్లలను ఎలాంటి వారిని ఎలాంటి వారిగా తయారుచేసేదో! ఈ ప్రేమ కేవలం ఈ ఒక్క జన్మలోనే ప్రాప్తిస్తుంది. బాబా కూడా పిల్లల స్నేహాన్ని చూసి ఆ స్నేహంలో లీనమైపోతున్నారు.

ఈరోజు బాప్‌దాదా ప్రతి ఒక్కరి మస్తకంలో మూడు భాగ్యాలను చూస్తున్నారు. 1. తండ్రి స్వరూపంలో ప్రాప్తించిన వారసత్వం యొక్క భాగ్యం 2. శిక్షకుని రూపంలో శ్రేష్ఠ శిక్షణ యొక్క భాగ్యం 3. సద్గురువు రూపంలో వరదానాల యొక్క భాగ్యం. ప్రతి ఒక్కరి మస్తకం ఈ మూడు భాగ్యాలతో మెరుస్తూ ఉంది. బాప్‌దాదా కూడా తన భాగ్యశాలి పిల్లలను చూసి హర్షిస్తున్నారు. ఎదురుగా కూర్చున్నా కానీ, దూరంగా కూర్చున్నా కానీ మనస్సులో సమీపంగా ఉన్నారు. ఇటువంటి తండ్రి మరియు పిల్లల యొక్క ప్రేమ కల్పమంతటిలో ఈ సమయంలోనే ప్రాప్తిస్తుంది. ఈ ప్రేమను ఇతరులకు కూడా అనుభవం చేయిస్తున్నారు. ఈ బ్రాహ్మణాత్మలకు ఏదో లభించింది అని ఇప్పుడు కొందరు అనుకుంటున్నారు. ఏమి లభించింది, దాని స్పష్టీకరణ అవుతూ ఉంది. బాబా చూశారు, నలువైపుల ప్లాటినమ్ జూబ్లీ యొక్క ప్రభావం ఉంది మరియు పిల్లలు మనస్సుతో సేవ చేశారు, ఇక ముందు కోసం కూడా ప్లాన్ తయారుచేశారు. కనుక బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలకు ఓహో పిల్లలూ, ఓహో!! అని శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఈ 75వ సం॥రంలో మీ మీ పురుషార్థం అనుసారంగా నిర్విఘ్నంగా తయారై మరియు తయారుచేసి చేరుకున్నారు. ఇప్పుడు బాబా తన పిల్లల నుండి ఏమి కోరుకుంటున్నారు? బాబాకి ప్రతి బిడ్డపై ఉన్న ఆశ ఏమిటంటే ప్రతి బిడ్డ బాబా సమానంగా అవ్వాలి. ఎలాగైతే బ్రహ్మాబాబా విజయీగా అయ్యారో అదేవిధంగా ప్రతి బిడ్డ విజయీగా అవ్వాలి. దీని కోసం బ్రహ్మాబాబా ఏమి చేశారు? బ్రహ్మాబాబా ప్రతి బిడ్డ పట్ల, వారు పురుషార్థంలో, సేవలో బలహీనం అని తెలిసినా కానీ అటువంటి బలహీనులపై మరింత దయ మరియు కళ్యాణ భావన పెట్టుకునేవారు. అదేవిధంగా బాప్‌దాదా ప్రతి బిడ్డకు ఇదే చెప్తున్నారు – మీ పరివారంలోని ప్రతి అక్కయ్య, అన్నయ్య పట్ల శుభ భావన, శుభ కామన, దయ మరియు కళ్యాణ దృష్టి కలిగి వారికి కూడా సహయోగి అవ్వండి. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా

Created by Universal Document Converter

చెప్పారు, ప్రేమ అనే సబ్జక్టులో ప్రతి ఒక్కరు యథాశక్తి పాస్ అయ్యారు. ప్రేమ కారణంగానే ముందుకి వెళ్తున్నారు. ఇప్పుడు బాప్‌దాదా పిల్లల ప్రేమ చూసి సంతోషిస్తున్నారు. ప్రేమ కారణంగానే ప్రతి బిడ్డ నెంబరువారీగా నడుస్తున్నారు. ఇప్పుడు బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే ప్రేమలో కొంచెం అర్పణ కూడా చేస్తారు. బాబాపై ప్రేమ ఉంది అందువలన ఏమి అర్పణ చేయాలి? బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారో అది అయితే అర్థమైపోయింది, బాబా ఏమి కోరుకుంటున్నారో మీకు తెలుసు కదా? తెలుసా? చేతులూపండి. తెలుసా? అయితే చేయాలి, దీని కోసం కూడా ధైర్యం ఉంది కదా! ఉందా ధైర్యం చేతులెత్తండి. ధైర్యం ఉందా? మంచిది. ధైర్యవంతులైన పిల్లలకు బాబా సహాయకారిగా ఉంటారు.

ఇప్పుడు బాప్‌దాదా అనుకుంటున్నారు, ఫలితం చూస్తే ఇప్పటి వరకు సంపూర్ణ పవిత్రత యొక్క లెక్క ప్రకారం వ్యర్థ సంకల్పాలు కూడా అపవిత్రతకు బీజం. బాప్‌దాదా చూశారు, చాలామంది పిల్లలలో ఇప్పటి వరకు కూడా వ్యర్థ సంకల్పాలు నడిచే సంస్కారం మిగిలి ఉంది. ఒకటి – వ్యర్థ సంకల్పం మరియు రెండు – వ్యర్థ సమయం ఈ రెండూ ఎక్కువమంది పిల్లల్లో ఇప్పుడు కూడా కనిపిస్తున్నాయి. వ్యర్థ సంకల్పాలకు ఆధారం మనస్సు. ఇవి మన్మనాభవగా అవ్వనివ్వవు ఎందుకంటే బాప్‌దాదా చాలా సమయం నుండి సూచన ఇచ్చేశారు ఏదైతే జరగనున్నదో అది అకస్మాత్తుగా జరుగుతుంది. అకస్మాత్తు అనే లెక్కప్రకారం బాప్‌దాదా పరిశీలించారు, ఎక్కువమంది పిల్లలలో వ్యర్థ సంకల్పాల యొక్క సంస్కారం ఉంది. బ్రహ్మాబాబా వ్యర్థ సమయం, వ్యర్థ సంకల్పాలపై విజయీ అయ్యి కర్మాతీతంగా అయ్యారు, కనుక తండ్రిని అనుసరించండి.

బాప్‌దాదా చూశారు, మనస్సు అనేది మీ రచన, మీరు మనస్సుకి రచయిత అంటే మనస్సుని నడిపించేవారు. మనస్సు యొక్క కంట్రోలింగ్ పవర్, రూలింగ్ పవర్‌కి యజమానులు అయినా కానీ మనస్సు అక్కడక్కడ మోసం చేసేస్తుంది. అవ్వటానికి అది మీ రచన, నాది అంటున్నారు కదా. కానీ అదుపు చేసుకునే శక్తి తక్కువగా ఉన్న కారణంగా మోసం చేసేస్తుంది. మనస్సుని గుఱ్ఱం అని కూడా అంటారు కానీ మీ దగ్గర శ్రీమతం అనే కళ్ళెం ఉంది. కళ్ళెం ఉంది కదా! ఎప్పుడైనా కానీ మనస్సు వ్యర్థ సంకల్పాల వైపు తీసుకువెళ్తుంటే కళ్ళాన్ని బిగించటం ద్వారా మీలో ఉన్న వ్యర్థ సంకల్పాలనే చిన్నపాటి అపవిత్రతను సమాప్తి చేసుకోగలరు. మనస్సుకి యజమానియై, బ్రహ్మాబాబా రోజూ మనస్సుని పరిశీలించుకునేవారు, అలాగే మీరు కూడా రోజూ పరిశీలించుకోండి మరియు వ్యర్థ సంకల్పాలను సమాప్తి చేయండి. ఈరోజు బాప్‌దాదా కోరుకునేది ఇదే, ఈ వ్యర్థ సంకల్పాలను సమాప్తి చేయండి. చెడు సంకల్పాలు తక్కువే కానీ వ్యర్థం ఎక్కువ. దీంట్లో సమయం చాలా పోతుంది. మనస్సుకి యజమానియై మనస్సుని ఎంతగా బిజీ చేయాలంటే మనస్సు ఇతర వైపుకి ఆకర్షితమై శ్రీమతం అనే కళ్ళెం యొక్క బిగి సడలకూడదు. అవుతుందా ఇది? ఈరోజు బాప్‌దాదా వ్యర్థ సంకల్పాల యొక్క సమాప్తి గురించి అందరికీ సంకల్పం ఇస్తున్నారు. చేయగలరా? వ్యర్థ సంకల్ప సమాప్తి మహోత్సవాన్ని జరుపుకుంటాం అనేవారు చేతులెత్తండి. వ్యర్థసమయాన్ని కూడా రక్షించుకోవాలి. సమయం మరియు సంకల్పం రెండింటినీ రక్షించుకోవాలి ఎందుకంటే బాప్‌దాదా అందరి చార్ట్ చూస్తున్నారు. ఎక్కువమంది చార్ట్‌లో ఈ లోపం కనిపిస్తుంది. మనస్సుకి యజమాని అయిన వారే విశ్వ యజమానిగా అవుతారు. ఎలాగైతే బ్రహ్మాబాబా మనోజీత్‌లుగా అయ్యి విశ్వ యజమాని అయ్యారు, ఇప్పుడు పిల్లలైన మిమ్మల్ని ఆహ్వానిస్తున్నారు, మీ ఎడ్వాన్స్‌పార్టీ

Created by Universal Document Converter

వారు కూడా ఆహ్వానిస్తున్నారు. చెప్పాను కదా - 4 గం॥లకి (తెల్లవారుజాము) ఎడ్వాన్స్‌పార్టీ వారు వతనానికి వస్తారు. ముక్తి ద్వారాన్ని ఎప్పుడు తెరుస్తారు అని అడుగుతున్నారు. ఎవరు తెరవాలి? మీరందరు ముక్తి ద్వారాన్ని తెరిచేవారే కదా! మీరు సంపూర్ణంగా అవ్వటమంటే ముక్తి ద్వారాన్ని తెరవటం. ఎప్పటికి? అని ఎడ్వాన్స్‌పార్టీ వారు బాప్‌దాదాతో ఆత్మిక సంభాషణ చేస్తున్నారు. అయితే బాబా మిమ్మల్ని అడుగుతున్నారు ఎప్పుడు? ప్రతి పని కోసం తారీఖు నిర్ణయించుకుంటారు కదా! అయితే ఈ కార్యానికి తారీఖు ఏది? తారీఖు నిర్ణయించారా? పాండవులు చేతులెత్తండి, తారీఖు నిర్ణయించారా? లేదు. ఎందుకు? దీదీ చెప్తున్నారు - బాబా మాకు ఇంటికి వెళ్ళాలి, ఇంటికి వెళ్ళాలి, ఇంటికి వెళ్ళాలి అనే సంలగ్నత ఉండేది. దాదీ అంటున్నారు - కర్మాతీతంగా అవ్వాలి, కర్మాతీతంగా అవ్వాలి అని మాకు సంలగ్నత ఉండేది అని. మరయితే మీ అందరికీ దీదీ దాదీ అంటే ప్రేమ కదా. ప్రేమ అయితే అందరితో ఉంటుంది, ఎడ్వాన్స్‌పార్టీలోకి వెళ్ళిన వారందరితో మీకు ప్రేమ ఉంటుంది. ఇప్పుడు వారి ప్రశ్నకి జవాబివ్వండి. పరస్పరం ఆత్మిక సంభాషణ చేసుకుని ఏదో ఒక జవాబుని తయారుచేయండి. చేస్తారా?

ఈరోజు డబల్ విదేశీయులు కలుసుకునే రోజు కదా! డబల్ విదేశీయులు కూడా పరస్పరం సంప్రదింపులు చేసుకుని తారీఖు చెప్పాలి మరియు భారతదేశం వారు కూడా చర్చించుకుని తారీఖు చెప్పాలి. ఆ చెప్పండి, చెప్పండి...! చెప్పిన వారు చేతులెత్తండి. (న్యూయార్క్ మోహినీ అక్కయ్య అన్నారు - బాబా తారీఖు మీరు నిర్ణయించండి, మేము ఎవరెడీ) కాదు, మీరు నిర్ణయించండి. తయారవ్వవలసింది మీరు కదా! బాబా అయితే అంటారు, ఈ దీపావళికి దీపావళి చేయండి. ఎవరెడీ. ఎవరెడీయేనా? ఇంత త్వరగానా అని అంటారా? అందుకే మిమ్మల్ని చెప్పమంటున్నాను. ( డా॥ నిర్మల అక్కయ్య అన్నారు - బాబా ఒక సంవత్సరం ఇవ్వండి) మంచిది. దీనికి అందరు సరేనా, ఒక సంవత్సరం ఇవ్వమని ఈమె అంటుంది. ఒక్క సంవత్సరం కావాలి అనేవారు చేతులెత్తండి. పెద్దగా ఎత్తండి చేతులు. మంచిది. ఒక్క సంవత్సరం కావాలి అనినవారి పేర్లు వ్రాయండి. మంచిది. మిగిలినవారందరు నవ్వు తున్నారు. చెప్పండి. (నిర్వైర్ అన్నయ్య అన్నారు - ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు, ఈరోజు ఇప్పుడే అవ్వాలి) అయితే చప్పట్లు కొట్టండి. మంచిది, చాలా మంచిది. అయితే ఇప్పుడు అందరు మీ మనస్సులో ప్రామిస్ చేయండి - ఎప్పుడూ కూడా వ్యర్థ సంకల్పాలను రానివ్వం. ఇది చేయగలరా? ఇప్పటి నుండే ఇప్పుడు లేకున్నా మరెప్పుడు లేదు. తక్కువలో తక్కువ ఈ ప్రామిస్ అయితే చేశారు కదా, ఇప్పటి నుండి వ్యర్థ సంకల్పాలు రానివ్వం, వ్యర్థంగా సమయాన్ని పోగొట్టము. దీనికి ఎవరైతే తయారో వారు చేతులెత్తండి. ఎక్కువమంది చేతులెత్తారు. ఇంకా సమయం పడుతుంది అనేవారు చేతులెత్తండి. ఎవరూ లేరు. అలా అనేవారు కొద్దిమంది ఉన్నారు, కొంచెం కొంచెంగా చేతులెత్తుతున్నారు. మంచిది, ఈ దీపావళికి ఈ ధృడ సంకల్పం చేయాలి. ఎక్కువమంది ఎవరైతే చేతులెత్తారో వారు స్వాహా చేయాలి అందువలన మీ అందరి తరపున ధృడ సంకల్పం కోసం కేక్ కట్ చేస్తారు. ఇష్టమే కదా! ఈరోజు ఈ కేక్ ధృడ సంకల్పానికి గుర్తు. ఎందుకంటే అందరు అనుకుంటు న్నారు, ఇప్పుడు ఏదో చేయాలి, అవ్వాలి అని అజ్ఞానులు కూడా అనుకుంటు న్నారు కానీ శక్తి లేదు. పిల్లలైన మీలో సంకల్పాన్ని పూర్తి చేసుకునే శక్తి ఉంది. ఫాలోఫాదర్ కదా! మీ జన్మే బ్రహ్మాబాబా యొక్క ధృడ సంకల్పం ద్వారా జరిగింది. చేయాలి, ఆలోచిస్తాం అనుకోవటం, చేయటం, వృద్ధ

Created by Universal Document Converter

కాదు, చేయాలి. ఆయన ఒక్క ధృఢ సంకల్పం ఇంతమంది పిల్లల భవిష్యత్తుని తయారుచేసింది. ఒక్క బ్రహ్మాబాబా ఎంత ధైర్యం పెట్టుకున్నారు! అర్ధ భాగం లభించింది మరియు యజ్ఞం రచించారు. యజ్ఞం యొక్క బ్రాహ్మణులను రచించారు ఇప్పుడు దేశ విదేశాలలోని ఆత్మలు చేరుకున్నారు, ఇదంతా ఒక్క బ్రహ్మాబాబా యొక్క ధృఢ సంకల్పం కారణంగా. కనుక ధృఢ సంకల్పం చేయలేనిది ఏముంది! మీ ముందు ఇది ఒక ఉదాహరణ. సంకల్పాలు అయితే చేస్తున్నారు, చాలా మంచి మంచి సంకల్పాలు బాబా దగ్గరకి చేరుకుంటున్నాయి కానీ వాటిలో ధృఢత తక్కువగా ఉంటుంది. ఏదైనా విషయం ఎదురుగా వస్తే ధృఢత తక్కువైపోతుంది. ధృఢత సఫలతకి తాళంచెవి.

నలువైపుల ఉన్నవారందరికీ, ఎదురుగా కూర్చున్నా లేదా ఎక్కడ కూర్చున్నా కానీ అందరి ధ్యాస మధువనంవైపే ఉంది. బాప్‌దాదాని చూస్తున్నారు, ఎక్కువమంది చూస్తున్నారు, కనుక బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలందరికీ, సదా హర్షితంగా ఉండేవారికి, సదా డబల్ పురుషార్థిగా ఉండేవారికి, డబల్ పురుషార్థి అంటే స్వ పురుషార్థం మరియు సేవా పురుషార్థం రెండు పురుషార్థాలను చేసేవారికి, డబల్ నిశ్చయం మరియు నషాలో ఉండేవారికి, సదా బాబాతో పాటు ఉండేవారికి, సదా పరస్పరంలో కళ్యాణం మరియు దయాభావన, శుభ భావనలో ఉండేవారికి, ఒకొక్క బిడ్డకు పేరుపేరున బాప్‌దాదా హృదయపూర్వక ప్రియస్మృతులు ఇస్తున్నారు.

**ఇప్పుడు విషయాలను చూడకుండా తీవ్రపురుషార్థం చేసి బ్రహ్మాబాబా సమానంగా మరియు సంపూర్ణంగా తయారవ్వండి, నిర్విఘ్నం మరియు ఎవరెడీగా ఉండి 108 మాలను తయారుచేయండి ..... 15-11-11**

ఈరోజు సర్వశక్తివంతుడైన బాబా తన మాస్టర్ సర్వశక్తివంతులైన పిల్లలకు సర్వశక్తులనే ఖజానాను ఇచ్చేటందుకు వచ్చారు. సర్వశక్తుల ఖజానా ఎంత సహజంగా ప్రాప్తిస్తుంది! నా బాబా! అని ఒక్క సెకండులో తెలుసుకున్నారు, బాబా అన్నారు - నా పిల్లలు అని, ఇంతలోనే ఖజానాలకు అధికారి అయిపోయారు. ప్రతి ఒక్క బిడ్డ దగ్గర సర్వఖజానాలు సదా వెంట ఉన్నాయి కదా! బాబా ఖజానా ఏదైతే ఉందో అది నా ఖజానా అనే నషా ఉంది కదా! బాబా అయితే ప్రతి బిడ్డకు సర్వ ఖజానాలను ఇచ్చారు, ఒకటి కూడా తక్కువ చేయలేదు. కానీ ఆ సర్వఖజానాలు ప్రతి ఒక్కరి దగ్గర సదా వెంట ఉంటున్నాయా లేక కొన్ని ఖజానాలు ఉండి, మరికొన్ని ఖజానాలు తక్కువగా ఉన్నాయా? పరిశీలించుకోండి. బాబా అయితే ఇచ్చారు కానీ ప్రతి ఒక్కరి దగ్గర సర్వ ఖజానాలు సదా ఉంటున్నాయా మరియు సర్వ ఖజానాలను సమయానికి కార్యంలో ఉపయోగిస్తున్నారా? యజమానిగా ఆజ్ఞాపిస్తే సమయానికి ఖజానాలు అనుభవంలోకి వస్తున్నాయా? బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లల యొక్క సేవా ఉల్లాసాన్ని చూశారు కూడా, విన్నారు కూడా. నలువైపుల మంచి ఉత్సాహ ఉల్లాసాలతో ఈ 75 సం॥ల జయంతి జరుపుకుంటున్నారు. ఇప్పుడు ఇక పరివర్తన అయిపోయినట్లే అని శపథం చేస్తున్నారు, శపథం అయితే చాలా మంచిగా చేస్తున్నారు. బాప్‌దాదా పిల్లల యొక్క ఉత్సాహ ఉల్లాసాలను చూసి చూసి సంతోషిస్తున్నారు మరియు ఏ పాట పాడుకుంటున్నారు? ఓహో పిల్లలూ ఓహో!! దాంతోపాటు బాప్‌దాదా చూశారు, శపథం అయితే

Created by Universal Document Converter

చాలామంచిగా ఉత్సాహ ఉల్లాసాలతో చేస్తున్నారు కానీ దాంతోపాటు పిల్లలు స్వయంలో సర్వ ధారణల యొక్క సఫలతాస్వరూపాన్ని కూడా చూశారు. మీ అందరికీ మీ యొక్క సంపన్న మరియు సఫలతా స్వరూపం గురించి తెలుసా ఎందుకంటే నిమిత్తమైన పిల్లలందరు సదా సంపన్నంగా మరియు సఫలతా మూర్తులుగా అయిపోయారా లేక అవ్వాలా?

ఎందుకంటే సుఖమయ ప్రపంచానికి ఆధారస్వరూపులు పిల్లలైన మీరే. కనుక బాప్‌దాదా పిల్లలందరి యొక్క రిజల్ట్ చూశారు. మీరు ఆధారమూర్తులు, కేవలం కొద్దిమంది పిల్లలదే కాదు, పిల్లలందరి శపథం - మేము సుఖమయ ప్రపంచాన్ని తీసుకువచ్చే నిమిత్తులం. కనుక బాప్‌దాదా పిల్లలందరినీ అడుగుతున్నారు, సుఖమయ ప్రపంచాన్ని తీసుకువచ్చేటందుకు నిమిత్తమైన పిల్లలూ! సంపూర్ణ సంపన్నంగా ఆధారమూర్తిగా అయిపోయారా? ప్రతి ఒక్కరు సఫలతామూర్తిగా అవ్వాలని బాబాకి పిల్లలపై ఆశ ఉంది, ఎందుకంటే మీరందరు బాబా తోడుగా సంకల్పం చేశారు, చాలా సంతోషంతో శపథం చేశారు - పరివర్తన జరిగినట్లే అని. కనుక మిమ్మల్ని మీరు అడగండి- విశ్వ పరివర్తనకి నిమిత్త పిల్లలమైన మేము స్వయం ఎంత వరకు సంపన్నంగా మరియు సంపూర్ణంగా అయ్యాము? ఎందుకంటే రాజ్యస్థాపన అవ్వాలంటే రాజ్యానికి నిమిత్తమైన ఆత్మలే మొదట నిమిత్తమవుతారు ఆ తర్వాత ఇతరులు నిమిత్తమవుతారు. బాప్‌దాదా చూశారు, సంపూర్ణంగా అవ్వటంలో ఇప్పుడింకా కొంత లోటు ఉంది. సేవ చేశారు కానీ సేవా ఫలితంలో ఎంతమంది మీకు సహయోగిగా తయారయ్యారు? లెక్కతీయండి, ఎవరైతే వింటున్నారో వారిలో ఎందరు మీ దగ్గరకు వస్తున్నారో! పిల్లల ధైర్యానికి బాబా సంతోషం కానీ ఇప్పుడు సేవాఫలితంలో మరింత తీవ్రతను తీసుకురావాలి. ప్రతి సమయం ఆత్మలను సమీప సంబంధంలోకి తీసుకురండి. చాలా సంతోషపడుతున్నారు, బ్రహ్మాకుమారీల కర్తవ్యాన్ని తెలుసుకోవటంలో సమీపంగా వస్తున్నారు కానీ బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు, ఆత్మలకు వారసత్వం లభించేది బాబా నుండి కనుక బాబాను తెలుసుకోవాలి, సమయాన్ని తెలుసుకోవాలి, స్వమానాన్ని తెలుసుకోవాలి అప్పుడే వారసత్వానికి అధికారి అవుతారు. ఇప్పుడు తండ్రి వచ్చేశారు, తండ్రి వారసత్వమిస్తున్నారు అనేది బుద్ధిలోకి రావాలి అప్పుడే వారసత్వాన్ని తీసుకుని రాజ్యాధికారి అవుతారు.

మా తండ్రి వచ్చేశారు అని పాట పాడతారు కదా, ఇప్పుడు ఈ మాట నలువైపుల వ్యాపించాలి. ఇప్పుడు బాప్‌దాదా ఈ ఫలితాన్ని చూడాలను కుంటున్నారు. పరివర్తన జరిగింది, సేవాలాభం వచ్చింది, శ్రమకి ఫలం లభించింది కానీ ఇప్పటి వరకు వారు బాబా దగ్గరకి చేరలేదు, దీనికోసం ఏదైనా ప్లాన్ తయారుచేయండి. బాబా ప్రత్యక్షత ఎలా జరుగుతుంది? రాజధానిలో రాజ్యం చేసేవారు కూడా నిర్విఘ్నంగా అయ్యారా? పరివర్తన అనే బటన్ ఇప్పుడు డ్రామా నొక్కితే మీరు ఎవరెడీయేనా? ఎవరెడీయేనా? బటన్ నొక్కమంటారా? ఏమంటారు, బటన్ నొక్కమంటారా, ఎవరెడీయేనా? ఎందుకంటే అందరు తయారవ్వాలి. రాజ్యాధికారులు, రాయల్ కుటుంబీకులు, రాయల్ ప్రజలు, సాధారణ ప్రజలు కూడా తయారవ్వాలి. సాధారణ ప్రజలు తయారవ్వటం గొప్ప విషయమేమీ కాదు. ఈరోజు బాప్‌దాదా పిల్లలను ఫలితం గురించి అడుగు తున్నారు. ఏమని భావిస్తున్నారు? బాప్‌దాదాకి బటన్ నొక్కటంలో ఆలశ్యమవ్వదు. అయితే మొదటి లైన్‌లో వారు ఏమని భావిస్తున్నారు? శక్తులు ఏమని భావిస్తున్నారు? పాండవులు ఏమని భావిస్తున్నారు? జవాబు ఇవ్వండి. పాండవులు జవాబివ్వండి. నొక్కమంటారా బటన్? ఎవరెడీయేనా? (బాబా మీరు యజమాని, నొక్కాలని మీకు

Created by Universal Document Converter

సంకల్పం వస్తే నొక్కండి) కానీ బాప్‌దాదా పిల్లలను అడుగుతున్నారు, ఎందుకు? ఎందుకంటే బాబా అయితే రాజ్యంలోకి రారు కదా! బ్రహ్మాబాబా వస్తారు. (ఇక్కడ బాప్‌దాదాతో కలుసుకుంటున్నాం, ఇది చాలా బావుందనిపిస్తుంది) ఈ విషయం మంచిదే కానీ బాబా సమానంగా అయ్యి బాబాతో పాటు జీవితం యొక్క అనుభవం చేసుకోవాలి, ఇది కూడా కావాలి కదా. అది ఉందా? తయారేనా? కేవలం మీరే కాదు, రాజధాని. మీరు ఎవరిపై రాజ్యం చేస్తారు? రాజధాని కావాలి కదా! (తోటివారు ఉన్నారు) అందరు తయారేనా? (పూర్తిగా తయారు) సంపన్నంగా అవ్వటంలో తయారేనా? మంచిది, అందరు ఆలోచిస్తున్నారు, ఏమీ పర్వాలేదు.

బాప్‌దాదాకి తెలుసు, ఇప్పుడు కూడా రెడీ కానీ ఎవరెడీగా తయారవ్వవలసి ఉంది. బాప్‌దాదా రెండు విషయాలు చెప్పారు కదా, సెకండులో బిందువు పెట్టే పిల్లలు కావాలి. వ్యర్థ సంకల్పాల యొక్క నామరూపాలు ఉండ కూడదు. ఎవరికైతే మీరు సందేశం ఇస్తున్నారో వారు ఆ సందేశాన్ని విని పరివర్తన అవ్వాలనే ఉత్సాహ ఉల్లాసాలలోకి రావాలి. బాప్‌దాదా ఇప్పుడు ఈ ఫలితాన్ని కోరుకుంటున్నారు. దీనికోసం బాప్‌దాదా పిల్లలకు సలహా ఇస్తున్నారు, ఆజ్ఞాపిస్తున్నారు కూడా ఏమిటంటే సేవ చేస్తున్నారు కానీ ఎవరికైతే సేవ చేస్తున్నారో ఒకే సమయంలో మూడు రూపాలు మరియు మూడు రకాలుగా సేవ చేయండి. మూడు రూపాలు - జ్ఞానవంతులు, శక్తివంతులు మరియు ప్రేమ స్వరూపులు; ఈ మూడు రూపాలతో సేవ చేయండి మరియు మూడు రకాలుగా సేవ చేయండి, ఆ మూడు రకాలు - మనసా, వాచా, కర్మణా ద్వారా ఒకే సమయంలో చేయాలి. కేవలం వాచా ద్వారా సేవ కాదు కానీ వాచాతో పాటు మనసాసేవ కూడా వెనువెంట ఉండాలి. శక్తివంతమైన మనస్సు ఉండాలి. ఒకే సమయంలో మూడు రకాలుగా చేయాలి. మనస్సు కూడా శక్తివంతంగా ఉండాలి దాని ద్వారా ఆత్మల మనస్సు కూడా పరివర్తన అయిపోవాలి. వాచా ద్వారా జ్ఞానం అంతా స్పష్టమవ్వాలి మరియు కర్మణా ద్వారా సేవ అంటే మీ కర్మ ద్వారా ఆ ఆత్మలు అనుభవం చేసుకోవాలి, నిజంగా మేము మా పరివారంలోకి చేరుకున్నాం అని. పరివారం అనే అనుభూతి కలిగి సమీప సంబంధంలోకి రావాలి. కనుక బాప్‌దాదా ఇప్పుడు ఒకే సమయంలో మూడు రూపాల సేవ కలిసి చేయాలని కోరుకుంటున్నారు. చేయగలరా? అవుతుందా? చేయగలం అనేవారు చేతులెత్తండి. ఇప్పుడు బాప్‌దాదా ఫలితంలో ఏమి చూశారంటే వాచా ద్వారా జ్ఞానవంతులు అవుతున్నారు కానీ పరివారంలో సహయోగిగా అవ్వాలి, దీంట్లో సమయంపడుతుంది. బాప్‌దాదా చూశారు, సమయం యొక్క శపథంతో పాటు ఇప్పుడు ఒకే సమయంలో మూడురకాల సేవల ద్వారా ప్రాప్తిని అనుభవం చేసుకునే సేవ చేయండి.

అందరు కలుసుకునేటందుకు ఉత్సాహ ఉల్లాసాలతో చేరుకున్నారు. బాప్‌దాదా పిల్లల యొక్క ఉల్లాసాన్ని చూసి సంతోషిస్తున్నారు. ఇప్పుడు సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వటంపై ధ్యాస పెట్టాలి. ఎందుకంటే తక్కువలో తక్కువ 108 మాల అయినా తయారుచేయగలగాలి. చేయగలరా? 108 మాల తయారేనా? తయారేనా? ఎందుకంటే రాజధానిలో రాజ్యాధికారిగా వారే అవుతారు కదా. 108 మాల యొక్క జాబితా ఇప్పుడు తీయగలరా? తీయగలరా? తీయగలరా? తీయగలం అని అనటం లేదు? 108 మంది రాజ్యాధికారులు, ఆ తర్వాత రాజ్యాధికారులతో పాటు ఉండేవారు 16108మంది. ఆ తర్వాత నెంబరువారీ. కనుక ఇప్పుడు బాప్‌దాదా సమయానుసారం, సమయాన్ని సమీపంగా తీసుకువచ్చే పిల్లలతో కోరుకునేది ఏమిటంటే 108మాల

Created by Universal Document Converter

ఎవరెడీగా ఉండాలి, బాబా సమానంగా ఉండాలి. ఇంతమంది ఉన్నారు కదా, మొదటి లైను వారు 108 మంది జాబితా తీయగలరా? అవునో కాదో చెప్పండి. సాకారంలో బ్రహ్మాబాబా ఉండేటప్పుడు అనేకసార్లు ప్రయత్నించారు కానీ అది పూర్తి కాలేదు కానీ ఇప్పుడు 75 సం॥లు పూర్తి కాబోతున్నాయి కదా ఈ 75 సం॥ల జూబ్లీలో ఏదొక కొత్తదనం చేస్తారు కదా! ఏమి నవీనత చేయాలంటే ప్రతి ఒక్కరు స్వయాన్ని 108 మాలలోని మణిగా తయారుచేసుకోవాలి. 108 మాల తయారైపోయింది అని లెక్క రావాలి. ఎందుకంటే మొదట రాజ్యాధికారులు తయారవ్వాలి ఆ తర్వాత రాజ సంప్రదింపుల్లో ఉండేవారు వెనుక తయారవుతారు. వారికి కూడా చోటు కావాలి కదా! కనుక బాప్‌దాదా చెప్పే విషయం యొక్క సారం ఏమిటంటే ఇప్పుడు ప్రతి ఒక్కరు తమ తమ తీవ్రపురుషార్థం చేసి, ఏమి ధృడసంకల్పం చేయాలంటే నేను బాబా సమానంగా అవ్వవలసిందే ఎందుకంటే బాప్‌దాదా చెప్పేశారు కదా అకస్మాత్తుగా పరివర్తన కానున్నదని. దానికి ముందు తక్కువలో తక్కువ ఎవరైతే సేవకి నిమిత్తమై ఉన్నారో జోన్ హెడ్స్‌తో పాటు ఇన్‌చార్జ్‌లు, వారితో పాటు వారికి సమీపంగా ఉండే పాండవులు, వీరు సెంటర్‌కి హెడ్‌గా అయితే అవ్వరు కానీ ఏదొక విశేష కార్యానికి నిమిత్తంగా ఉంటారు కనుక వారిని విశేషాత్మ దృష్టితో చూస్తారు కదా అలాంటి పాండవులు కూడా తీవ్ర పురుషార్థం చేసి స్వపరివర్తన యొక్క మెరుపు బాహ్యంగా వేదికపైకి తీసుకురావాలి. దీనికోసం ఎవరెడీయేనా? ఈ కార్యం చేయవలసిందే, మేము బాబా సమానంగా అవ్వవలసిందే, బ్రహ్మాబాబాను అనుసరించవలసిందే అనేవారు చేతులెత్తండి. చేయాలా? చేతులు ఎత్తి సంతోషం చేసేస్తున్నారు. మంచిదే, కానీ చేతితో పాటు ధృడసంకల్పం కూడా చేయండి. ధృడతాశక్తి చాలా సహయోగమిస్తుంది.

బాప్‌దాదా సంతోషిస్తున్నారు, చేతులెత్తటంలో అందరు తెలివైనవారు కానీ ఇప్పుడు ధృడతను ప్రత్యక్షంలోకి తీసుకురండి. పిల్లలు తెలివైనవారు కదా, ధృడత పెట్టుకుంటున్నారు కానీ తర్వాత ఆ ధృడత రకరకాల రూపాల్లోకి మారిపోతుంది. ఇది అయిపోయింది, అది అయిపోయింది, ఇది ఇలా అవ్వకపోతే అది అలా అయ్యిండేది కాదు ఇలా సాకుల్లో చాలా తెలివైనవారు. ఇప్పుడు బాప్‌దాదా ఏమి కోరుకుంటున్నారు? ఇప్పుడు ప్రతి ఒక్కరు బాబా సమానంగా అవ్వాలి. మనసా, వాచా, కర్మణా, సంబంధ సంప్రదింపుల్లో మిమ్మల్ని ఎవరు చూసినా, కలిసినా ఓహో పరివర్తన ఓహో అని అనాలి. బాప్‌దాదాకి కూడా మంచిగా అనిపిస్తుంది, నిమిత్తమైన పిల్లలను చూసి సంతోషిస్తున్నారు కూడా, కలుసుకోవటంలో కూడా చాలా సంతోషపడతారు.

ఈరోజు ఏమి సంకల్పం చేశారు? తయారవ్వవలసిందే. బ్రహ్మాబాబా సమానంగా తయారవ్వవలసిందే. అవ్వాలి కాదు, అవ్వవలసిందే. ఏ విషయం వచ్చినా కానీ ఆ విషయానికి బదులు బాబాని ఎదురుగా పెట్టుకోండి. దూరంగా కూర్చున్న పిల్లలు, దగ్గరగా ఎదురుగా ఉన్న పిల్లలు ఇద్దరినీ చూసి బాప్‌దాదా హర్షిస్తున్నారు. పిల్లలందరు ప్లాన్ చాలా మంచిగా తయారుచేస్తున్నారు. అమృతవేళ చాలా మధురాతి మధుర విషయాలు చెప్తున్నారు అందరు. చాలామంది ఎంత మధురమైన విషయాలు చెప్తున్నారంటే అవి విని బాప్‌దాదా కూడా అర్పణ అయిపోతున్నారు. కానీ ఆ తర్వాత ఏమి జరుగుతుందో తెలుసా? కర్మక్షేత్రంలోకి వచ్చినప్పుడు, సంబంధంలోకి వచ్చినప్పుడు, సేవలోకి వచ్చినప్పుడు ఏవైతే విషయాలు వస్తున్నాయో వాటిలో కొద్ది కొద్దిగా మారిపోతున్నారు.

Created by Universal Document Converter

ఇప్పుడు బాప్‌దాదా ఒక కార్యం ఇస్తున్నారు, చేయడానికి తయారే కదా! చేతులూపండి. చేతులెత్తండి. బాప్‌దాదా యొక్క సంకల్పం ఏమిటంటే ఒక నెల ధృడసంకల్పంతో స్వయాన్ని బాబా సమాన స్థితిలో స్థితులు చేసుకోగలరా? ఒక నెల చేయగలరా? లేక ఎక్కువా? ఒక నెల చేయాలి. ధృడతను తోడుగా చేసుకుని సదా బాబాని ఎదురుగా పెట్టుకోవాలి, బ్రహ్మాబాబాని నయనాలలో ఇముడ్చుకోవాలి. మనసా, వాచా, కర్మణా బ్రహ్మాబాబా ఏమి చేశారో అదే చేయాలి. కొందరు బ్రహ్మాబాబాను ప్రత్యక్షంగా చూసినా చూడకపోయినా కానీ జ్ఞానం అయితే ఉంది కదా! ఏ కర్మ చేసే ముందు అయినా పరిశీలించుకోవాలి – బ్రహ్మాబాబా సంకల్పం ఇలాగే ఉండేదా, మాట ఇదేనా, కర్మ అలాగే ఉందా, సంబంధం అలాగే ఉందా, సంప్రదించటం అలాగే ఉందా అని మొదట ఆలోచించండి తర్వాత చేయండి. అలా చేయగలరా? దీని కోసం చేతులెత్తండి. చేయి పెద్దగా ఎత్తండి. మాతలు చేతులు పెద్దగా ఎత్తండి. వ్యాయామం చేస్తున్నారు కదా, చేతులు పెద్దగా ఎత్తండి. చేయగలరా, గుజరాత్ టీచర్స్ ఏమని భావిస్తున్నారు, చేతులు పెద్దగా ఎత్తండి. చిన్న చిన్నగా కాదు, పెద్దగా ఎత్తండి. చేయగలరా? మంచిది. శాంతివన నివాసీయులు చేతులెత్తండి. కొద్దిమంది ఉన్నారు. వెనుక కూడా కూర్చున్నారు. మధువనం యొక్క 4, 5 స్థానాలు ఏవైతే ఉన్నాయో వారందరు చేస్తారా? చేస్తారంటే చేయి ఎత్తండి. మధువనం వారు రెండు చేతులు ఎత్తండి. గుజరాత్‌కి చెందిన జిజ్ఞాసువులు, నిమిత్త టీచర్స్, నిమిత్త అన్నయ్యలు అందరు చేతులెత్తండి. చేస్తారా? చేయి పెద్దగా ఎత్తండి. వెనుక ఉన్నవారి చేతులు కనిపించటం లేదు. మంచిది, గుజరాత్ వారు లేచి నిల్చోండి. హాల్‌లో సగంమంది గుజరాత్ వారే. (గుజరాత్ వారు 15వేలమంది, మిగిలినవారు 3వేల మంది) గుజరాత్ వాళ్ళకి బాప్‌దాదా మరియు పరివారం తరపున చాలా చాలా శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. ఇప్పుడు చప్పట్లు కొట్టారు కదా, అలాగే ఒక నెల తర్వాత వచ్చే ఫలితంలో గుజరాత్ నెంబర్‌వన్ రావాలి. మంచిది. సంఖ్య చాలామంచిగా ఉంది. పిల్లలకు బాబాతో మరియు మధువనంతో మనస్ఫూర్వక ప్రేమ ఉందని బాప్‌దాదా సంతోషిస్తున్నారు. చాలా మంచిది. గుజరాత్ వారు ఇప్పుడు అద్భుతం చేసి చూపించాలి. ప్రతి నెల ఫలితంలో నెంబరువన్ వచ్చి చూపించాలి. మామూలుగా అయితే అందరు నెంబర్‌వన్‌గా రావాలి. మధువనం వారు నెంబరువన్‌గా వస్తారు కదా, చేతులెత్తండి. ఏది ఏమైనా కానీ, ఎటువంటి పరిస్థితులు వచ్చినా కానీ ఎందుకంటే మాయ కూడా వింటుంది కనుక పరిస్థితులు వస్తాయి, మాయ తన రూపం చూపిస్తుంది కానీ మాయ పని రావటం మరియు మీ పని విజయం పొందటం. ఇలా అయిపోయింది, అలా అయిపోయింది, ఇలా చెప్పకండి మరియు చేయకండి. వస్తాయి, జరుగుతాయి అని బాప్‌దాదా ముందుగానే చెప్తున్నారు ఎందుకంటే మాయ వింటూ ఉంది, చాలా చతురమైనది కానీ మీరు ఎవరు, మాయ ఎంత చతురమైనది అయినా కానీ మీరు సర్వశక్తివంతుని సహచరులు, మిమ్మల్ని మాయ ఏం చేస్తుంది!

బాప్‌దాదా చూస్తున్నారు, టి.వి.లో చూస్తున్నారు, అందరు నెంబర్ వన్‌లోకి రావాలి. ఎవరూ రెండవ నెంబరులోకి రాకూడదు. నెంబరువన్, మంచిది.

**ఇప్పుడు బాప్‌దాదా దూరంగా ఉన్నవారిని సమీపంగా చూస్తున్నారు మరియు పిల్లలందరికీ 75 సం॥ల జూబ్లీ గురించి, పురుషార్థం చేసి ఈ జూబ్లీ వరకు చేరుకున్నారు కనుక బాప్‌దాదా చాలా చాలా శుభాకాంక్షలు ఇస్తున్నారు. దీంట్లో ప్రతి ఒక్కరి సహయోగం ఉంది, వెనుక వచ్చినా**

Created by Universal Document Converter

కానీ, ముందు వచ్చినా కానీ అందరి సహయోగంతోనే ఇంత వరకు చేరుకున్నారు. మరియు ప్రతి చోట జరిగిన కార్యక్రమాల యొక్క సఫలత చూసి బాప్‌దాదా సేవాసఫలత యొక్క శుభాకాంక్షలను కూడా ఇస్తున్నారు. ఇప్పుడు బాప్‌దాదా పిల్లలందరికీ ఒకే శ్రేష్ఠ సంకల్పం వినిపించాలనుకుంటున్నారు – ఇప్పుడు స్వయం కూడా నిర్విఘ్నంగా ఉండండి మరియు మీ తోటివారిని, మీ సంబంధంలోకి వచ్చేవారిని కూడా నిర్విఘ్నంగా తయారుచేయండి. సమయాన్ని సమీపంగా తీసుకురండి. పిల్లల యొక్క దు:ఖం, అశాంతి బాప్‌దాదా చూడలేకపోతున్నారు. ఇప్పుడు త్వరత్వరగా మీ రాజ్యాన్ని భూమిపైకి తీసుకురండి. బాప్‌దాదాకి అయితే ప్రతి బిడ్డ ప్రియమే, చివరి నెంబరు బిడ్డ కూడా ప్రియమే ఎందుకంటే ఆ బిడ్డ బలహీనం కదా! బలహీనంగా ఉన్నవారిపై మరింత దయ వస్తుంది కదా, ఎవరు ఎలాంటి స్థితి కలిగినవారు అయినా, స్వభావం కలిగినవారు అయినా కానీ మనవారు అని భావించండి. బాబా ఎలాగైతే మనవారో అలాగే పరివారం కూడా మనవారు. కనుక వారి స్వభావ సంస్కారాలను చూడకుండా వారికి మరింత సహయోగాన్ని ఇవ్వండి, సద్భావనను ఇవ్వండి, శుభ భావనను ఇవ్వండి. మంచిది, ఎదురుగా ఉన్న పిల్లలకు, దూరంగా కూర్చుని చూస్తున్న పిల్లలకు బాప్‌దాదా ఒకొక్క బిడ్డను తన ఎదురుగా చూస్తూ దృష్టినిస్తున్నారు మరియు శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు. మంచిది.

## అమృతవేళ విశేషంగా సర్వశక్తుల యొక్క అనుభవీ స్వరూపంగా అయ్యి యోగశక్తిని వాయుమండలంలో వ్యాపింపచేయండి, మనస్సుని సదా బిజీగా ఉంచండి, సమయం యొక్క పిలుపు – తీవ్ర పురుషార్థి భవ! .....30-11-11

ఈ రోజు బాప్ దాదా నలువైపులా ఉన్న పిల్లల మస్తకంలో మెరుస్తున్న భాగ్య సితారలను చూస్తున్నారు. ఒకటి జన్మ యొక్క, రెండవది సంబంధం యొక్క, మూడవది ప్రాప్తుల యొక్క. మూడు భాగ్యాలను చూసి హర్షిస్తున్నారు. జన్మ యొక్క భాగ్యం మీకు తెలుసు. మీ అందరికి ఈ దివ్య జన్మ, బ్రాహ్మణ జన్మ ఇచ్చిన వారు స్వయం భాగ్యవిధాత. అయితే ఆలోచించండి ఎంత గొప్ప భాగ్యమో! దాంతో పాటు సంబంధం దీని యొక్క విశేషం తెలుసు. మూడు సంబంధాలు తండ్రి, శిక్షకుడు, సద్గురువు మూడు సంబంధాలు ఒక్క బాబాతోనే. ఒక్కరిలోనే మూడు సంబంధాలు. ప్రాప్తుల గురించి కూడా తెలుసు. ఎక్కడ బాబా ఉంటారో అక్కడ సర్వ ప్రాప్తులుంటాయి. బేహద్దుగా ఉంటాయి. ఒకరిలో మూడు సంబంధాలు. మామూలుగా కూడా జీవితంలో ఈ మూడు సంబంధాలు అవసరం. కానీ ప్రపంచంలోని వారికి ప్రతీ ఒక్క సంబంధం వేర్వేరుగా ఉంటాయి. కానీ మీకు మూడు సంబంధాలు ఒక్కరిలోనే. ఒక్కరిలోనే మూడు సంబంధాలు ఉన్న కారణంగా స్మృతి కూడా అనుభవం కూడా సహజంగా అవుతుంది. అందరూ మూడు సంబంధాల యొక్క అనుభవీలే కదా. తండ్రి నుంచి ఏమి లభిస్తుంది? వారసత్వం. వారసత్వం కూడా ఎంత ఉన్నతమైనది లభిస్తుంది. మరియు ఈ వారసత్వం ఎంత సమయం ఉంటుంది? ఎందుకంటే పరమాత్మ తండ్రి

Created by Universal Document Converter

ద్వారా ప్రాప్తించినది. రెండవ సంబంధం శిక్షకుడు. చదువు సంపాదనకు ఆధారం అంటారు. మీ అందరికీ శిక్షకుని ద్వారా ఎంత ఉన్నత ప్రాప్తి లభించిందో తెలుసు కదా? ఇటువంటి ఉన్నత ప్రాప్తి పరమాత్మ తండ్రి నుండి తప్ప ఎవరి నుంచి లభించదు. చదువు ద్వారా పదవి ప్రాప్తిస్తుంది. మీ అందరికీ శ్రేష్ఠ ప్రాప్తి లభించింది. ప్రాపంచకంగా కూడా రాజ్యపదవిని శ్రేష్ఠ ప్రాప్తి అంటారు. మీకు కూడా శిక్షకుని ద్వారా రాజ్య పదవి ప్రాప్తించింది. ఇప్పుడు కూడా స్వరాజ్యానికి రాజులు. ఎందుకు? ఆత్మ రాజయోగి అయిన కారణంగా స్వరాజ్య అధికారి అవుతుంది. స్వయంపై రాజ్యం చేస్తుంది. కర్మేంద్రియాలకు వశీభూతం అవదు. ఆత్మ యజమాని అయి ఈ కర్మేంద్రియాలకు రాజుగా అవుతుంది. కనుక ఇప్పుడు స్వరాజ్యం, మరియు భవిష్యత్‌లో రాజ్యభాగ్యం ప్రాప్తిస్తుంది. డబల్ రాజ్యం ఇప్పుడు కూడా మరియు భవిష్యత్‌లో కూడా పదవి ప్రాప్తిస్తుంది. మూడవ సంబంధం సద్గురువు. మూడు సంబంధాలు ప్రాప్తించాయి కదా? ప్రాప్తించాయా? తండ్రీ, టీచర్, సద్గురువు. సద్గురువు ద్వారా గురువు యొక్క శ్రీమతం లభిస్తుంది. ఎంత శ్రేష్ఠ మతం లభించింది? సదా సద్గురువు ద్వారా ప్రాప్తించిన శ్రీమతము అనే శ్రేష్ఠ మతంపైనే నడుస్తున్నాము, మన్మతము లేదా పరమతంపై స్వప్నంలో కూడా ఎప్పుడూ కూడా నడవడం లేదు అనే వారు చేతులెత్తండి. సదా శ్రీమతంపై నడిచేవారు; పరమతము, మన్మతముపై కాదు. చేతులెత్తండి.

చూడండి, మాతలు చేతులెత్తారు. కొద్ది కొద్దిగా ఎత్తుతున్నారు. అప్పుడప్పుడు వెళ్ళిపోతున్నారు మరియు పరమతం, మన్మతం మోసం చేస్తున్నాయి. విశేష శ్రీమతమేమిటి? మిమ్మల్ని మీరు ఆత్మగా భావించి తండ్రినైన నన్ను స్మృతి చేయండి. ఇది సహజమా?లేక కష్టమా? అప్పుడప్పుడు కష్టమయిపోతుంది. కానీ బాబా కోరుకునేది ఏమిటంటే ప్రతి పిల్లవాడు సదా ఈ మూడు సంబంధాలతో ముమ్మందుకు ఎగురుతూ వెళ్ళాలి. బాప్‌దాదా అడుగుతున్నారు ఎవరైతే చేయి ఎత్తలేదో వారు ఇప్పటి నుండి మన్మతం పరమతాన్ని త్యాగం చేయగలరా? చేయగలరా? చేతులెత్తండి. మంచిది. ఎందుకంటే బాప్‌దాదా సమయం యొక్క సూచన ఇచ్చేసారు. ఇప్పుడు సంగమయుగం యొక్క సమయం అతి విలువైనది. మరియు బాప్‌దాదా సూచన ఇచ్చేసారు వర్తమాన సమయానుసారంగా అన్నీ జరుగుతాయి. అందువలన సదా ఎవరెడీగా తయారవ్వాలి కదా? కలిసే వెళ్తారు కదా? వెనుక వస్తారా? బాప్‌దాదాతో పాటు మీ ఇంటికి వెళ్లాలి కదా! రెడీయేనా? కలసి వెళ్ళేటందుకు రెడీయేనా? ఎవరెడీ. రెడీ కూడా కాదు ఎవరెడీ. బాప్‌దాదా సమయం యొక్క సూచన ఇస్తున్నారు ఈ ఒక్క జన్మలో 21 జన్మల ప్రాలబ్దాన్ని తయారు చేసుకోవాలంటే ఆలోచించండి, ఎంత ధ్యాస పెట్టాలి! బాబాకు ప్రతీ ఒక్కరితో ప్రేమ ఉంది. బాబా కోరుకునేది ఏమిటంటే ప్రతీ బిడ్డా బాబాతో పాటు వెళ్ళాలి. మరియు బాబాతో పాటు రాజ్యాధికారిగా కావాలి.

కలిసి వెళ్ళేటందుకు మీరందరూ బాబా సమానంగా సంపూర్ణంగా మరియు సంపన్నంగా అవ్వాలి. అప్పుడే కలిసి వెళ్ళగలరు. ఈ సమయంలో ఈ చిన్న జన్మలో 21 జన్మల ప్రాప్తి నిశ్చితం. అయితే ఆలోచించండి సంగమయుగం యొక్క చిన్న జన్మ యొక్క, ఒక్కొక్క నిమిషం ఎంత గొప్పదో ! లెక్కతీయండి ఈ జన్మలో 21 జన్మల రాజ్యభాగ్యం తీసుకోవాలంటే సంగమ యుగం ఒక్కొక్క నిమిషం ఎంత విలువైనది. ఈ విలువను తెలుసుకుని ఏమి చేయాల్సి ఉంటుంది. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా చెప్పారు. రెండు విషయాలపై విశేష ధ్యాస పెట్టండి. ఆ

Created by Universal Document Converter

రెండు విషయాలు ఏమిటి? గుర్తున్నాయి కదా? ఒకటి సమయం, రెండవది సంకల్పం. సంకల్పం వ్యర్థంగా వెళ్ళకూడదు, సమయం వ్యర్థంగా వెళ్లకూడదు. ఒక్కొక్క సెకెండు సఫలం చేసుకోవాలి. చెప్పండి ఇంత ధ్యాస పెట్టాలి కదా! బాప్‌దాదాకైతే పిల్లలందరిపై ప్రేమ ఉంది. బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే ఒక్క బిడ్డ కూడా బాబాతో కలసి వెళ్ళకుండా ఉండకూడదు. వెంట ఉన్నారు, వెంట వెళ్తారు. వెంటే రాజ్యాధికారి అయి సదా జీవితంలో సుఖశాంతిని అనుభవం చేసుకుంటారు. అయితే చెప్పండి వెంట వెళ్తారు కదా? వెళ్తారా? ఆగిపోరు కదా! చూడండి, ఈ మూడు భాగ్యాలు ప్రతీ ఒక్కరి మస్తకంలో మెరుస్తున్నాయి. మీ మస్తకంలో ఈ మూడు భాగ్యాలు కనిపిస్తున్నాయి కదా? సంగమయుగమే భాగ్యవంత యుగము. ఎవరు ఎంత భాగ్యం తయారు చేసుకోవాలంటే అంత తయారు చేసుకోగలరు. కానీ చాలా సమయం యొక్క ధ్యాస కావాలి. పిల్లలందరూ తమ తమ పురుషార్థంలో ఇప్పుడు తీవ్రత తీసుకురావాలి. బాప్‌దాదా ప్రతీ బిడ్డను పిల్లల నుండి యజమానిగా చూడాలను కుంటున్నారు. వేటికి యజమానులు? సర్వ ఖజానాలకు యజమానులు. కూడా అప్పుడప్పుడు కొంతమంది పిల్లలు బాప్‌దాదాకు చెప్తున్నారు. బాబా మీరైతే సర్వశక్తులు ఇచ్చారు. మేము కూడా స్వయాన్ని మాస్టర్ సర్వశక్తివంతులుగా భావిస్తున్నాము కానీ అప్పుడప్పుడు ఏ సమయంలో ఏ శక్తి అవసరమో సమయానికి ఆ శక్తి రావడం లేదంటున్నారు. కానీ దీనికి కారణం ఏమిటి? బాబా ప్రతీ ఒక్కరికి సర్వశక్తులు ఇచ్చారు. ఇచ్చారా? లేక కొందరికి తక్కువ ఇచ్చి, కొందరికి ఎక్కువ ఇచ్చారా? సర్వశక్తులు లభించాయి అనే వారు చేతులెత్తండి. అందరికీ లభించాయి కానీ సమయానికి ఎందుకు రావడం లేదు. దీనికి కారణం ఏమిటి? కారణం కూడా తెలుసు కానీ ఆ సమయంలో మరచిపోతున్నారు. సర్వశక్తుల ఖజానా ప్రతీ బిడ్డకు వారసత్వ రూపంలో లభించింది. బాబా అందరికీ సర్వ శక్తుల యొక్క వారసత్వం ఇచ్చారు. కొందరికి తక్కువ, కొందరికి ఎక్కువ ఇవ్వలేదు. సర్వ శక్తులు ఇచ్చారు. కానీ సమయానికి ఎందుకు రావడం లేదు? ఏ సమయంలో శక్తి రావడం లేదో దానికి కారణం మీరు మీయొక్క మాస్టర్ సర్వశక్తివాన్ స్థితిలో స్థితులవ్వడం లేదు. అందువలన మీ ఆజ్ఞ పాటించడం లేదు. కనుక సదా స్థితిలో స్థితులై ఉండండి. ఒక్కొక్కసారి వ్యర్థ సంకల్పాలు నడుస్తున్నాయి, ఒక్కొక్కసారి టెన్షన్ (ఆందోళన) వస్తుందంటే స్వమానం అనే సీటు నుండి దిగిపోతున్నారు. బాప్‌దాదా ప్రతీ ఒక్కరికి ఎన్ని స్వమానాలు ఇచ్చారు! స్వమానాలు ఎన్ని ఉన్నాయి? లెక్కించండి. ఎన్ని స్వమానాలు బాబా ఇచ్చారు? స్వమానంలో స్థితులవడం లేదు. ఎక్కడ స్వమానం లేదో అక్కడ ఏముంటుంది? తెలుసు కదా? దేహాభిమానం వస్తుంది. ఉంటే స్వమానం ఉంటుంది, లేదంటే దేహాభిమానం ఉంటుంది. దేహాభిమానంలో స్థితులై ఆజ్ఞాపిస్తే శక్తులు మీ ఆజ్ఞను పాటించవు. మాస్టర్ సర్వశక్తివంతుల యొక్క ఆజ్ఞ శక్తులు పాటించకపోవడం అనేది ఉండదు. కనుక సదా స్థితిలో స్థితులయ్యే అభ్యాసం చేయండి, పరిశీలించుకోండి. కర్మయోగంలో ఉన్నా, సేవలో ఉన్నా, మనన చింతనలో ఉన్నా, కానీ మీ స్థితిలో మీరు స్థితులై ఉంటే సర్వశక్తులూ హాజరవుతాయి.

ఈరోజు బాప్‌దాదా చూసారు. అమృతవేళ చుట్టూ తిరిగారు. దేశ, విదేశాల నలువైపులా తిరిగారు. ఇలా చుట్టూ తిరగడానికి బాప్‌దాదాకు ఎంతో సమయం పట్టదు. అయితే ఏం చూసారు? చెప్పనా? ఎక్కువమంది యోగంలో కూర్చుంటున్నారు. లేచి తమ తమ స్థానాల్లో కూర్చుంటున్నారు. పురుషార్థం చేస్తున్నారు. సమయం అంతా తమ అనుభవీమూర్తి అయ్యి కూర్చుంటున్నారు. కానీ

Created by Universal Document Converter

ఏం చూసారు? అనుభవీమూర్తులుగా కొద్ది మందే ఉన్నారు. ఎందుకంటే అన్నింటికంటే గొప్ప శక్తి అనుభవం. అనుభవీ స్వరూపంగా అవ్వాలి. సర్వశక్తుల యొక్క అనుభవీ స్వరూపం. మాస్టర్ నాలెడ్జ్‌ఫుల్, మాస్టర్ సర్వశక్తి స్వరూపంలో అనుభవీలుగా అవ్వటంలో కొంచెం లోటు కనిపిస్తుంది. పురుషార్ధం చేస్తున్నారు. దానికి బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు. ఎక్కువ మంది పురుషార్ధం చేసి వస్తున్నారు. ఎక్కువమంది కూర్చుంటున్నారు. కానీ బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే లైట్‌మైట్ స్వరూపం యొక్క అనుభవీ స్వరూపులై కూర్చోవాలి. ఎందుకంటే అమృతవేళ యోగం యొక్క శక్తి మొత్తం వాయుమండలంలో వ్యాపిస్తుంది. ఈ అనుభవాన్ని మరింత పెంచుకోండి. బ్రహ్మాబాబాను చూసారు కదా? ఎంత శక్తిశాలీ ఫరిస్తా స్వరూపంలో స్థితులయ్యేవారో, అదే విధంగా అమృతవేళలో మీమీ రూపాలలో ధ్యాస పెట్టుకుని అలసిపోనివారిగా అవ్వండి. బాప్‌దాదా చూసారు. కొంత మంది పిల్లలు లైట్‌మైట్ రూపంలో కూడా కూర్చుంటున్నారు. కూర్చోవడం లేదనడంలేదు, కూర్చుంటున్నారు కానీ ఈ సమయం యొక్క పురుషార్ధంపై మరింత ధ్యాస పెట్టాల్సిందే. బాప్‌దాదా ఇంతకు ముందు కూడా సూచించారు మీ మనసును సదా బిజీగా ఉంచుకోండి. మనసా సేవలోనైనా, వాచా సేవలోనైనా, మనన శక్తిలోనైనా మనస్సుని బిజీగా ఉంచండి. మననం చేయండి. మనన శక్తి మనస్సుని ఏకాగ్రంగా తయారు చేస్తుంది. కొంత మంది పిల్లలు మంచిగా మననం చేస్తున్నారు. కానీ రోజంతటిలో కూడా మనన శక్తిని పెంచుకోండి. ఎందుకంటే బాప్‌దాదాకు చివరినెంబర్ బిడ్డపై కూడా ప్రేమ ఉంటుంది. చివరి నెంబరు బిడ్డకూడా బాబాతో కలసి వెళ్ళాలని బాప్‌దాదా అనుకుంటారు. వెళ్ళకుండా ఉండకూడదు. వెనుక ఉండిపో కూడదు. అయితే ఏం చేసారు? ధ్యాస పెట్టండి.

ఈ రోజు బాప్‌దాదా ఈ సభను చూసి పిల్లల వృద్ధి జరగాల్సిందే అని తెలుసు 75 సంవత్సరాల జూబ్లీ జరుపుకున్నారు. దాని గురించి బాప్‌దాదా పిల్లలకు శుభాకాంక్షలు ఇస్తున్నారు. పిల్లల్లో సేవా సంలగ్నత కూడా బాప్‌దాదా చూసారు. ప్రతీ ఒక్క స్థానంలో ఉన్న వారికి ఉల్లాసం ఉంది మరియు సేవకు ఫలం, సేవాబలం కూడా కనిపిస్తుంది. విశేషంగా బాప్‌దాదా చూసారు ఎక్కడైతే పిల్లలు సేవ చేసారో అక్కడ ఈసారి ప్రభుత్వపరంగా నిమిత్తమైన ఆత్మలు ఎక్కువగా వచ్చారు. ఫలితం చూస్తే వారు కూడా అంగీకరిస్తున్నారు. ఇప్పటి సమయాను సారంగా దు:ఖము, అశాంతి పెరిగిపోతున్నాయి. మీరు ఏదైతే టాపిక్ పెట్టారో అది కూడా అవసరమే. ఎందుకంటే ఎంత శాంతిని కోరుకుంటున్నారో, అంతగా అశాంతి పెరిగిపోతుంది. అశాంతి యొక్క ఏదో ఒక విషయం వస్తూనే ఉంటుంది. అందువలన నలువైపులా టెన్షన్ పెరిగిపోతుంది. భారతదేశం టెన్షన్ ఫ్రీ (ఆందోళనా ముక్తి) అవ్వాలని ప్రభుత్వం కూడా కోరుకుంటోంది. కనుక ఏ పిల్లలైతే సేవ చేసారో, వారందరికీ బాప్‌దాదా శుభాకాంక్షలు ఇస్తున్నారు, మరియు ఇక ముందు చేసే వారికి ముందస్తుగా శుభాకాంక్షలు ఇస్తున్నారు.

బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే ఒక్కొక్క బిడ్డ తండ్రిని అనుసరించి బాబా సమానంగా సంపన్నంగా తప్పక తయారు కావాలని. బాప్‌దాదా చూసారు పిల్లలందరూ పురుషార్ధం కూడా చేస్తున్నారు. పురుషార్ధంపై సంలగ్నత కూడా ఉంది. తమతో తాము చాలా శపథాలు కూడా చేస్తున్నారు. ఇప్పుడిక చేయము, ఇప్పుడిక చేయము అంటున్నారు. కానీ కారణం ఏమిటి? కారణం ఏమిటంటే పురుషార్ధంలో దృఢత తక్కువగా ఉంది. మధ్యమధ్యలో సోమరితనం వచ్చేస్తుంది.

Created by Universal Document Converter

అయిపోతాము, తయారైపోతాము... ఈ సోమరితనం పురుషార్థాన్ని బలహీనం చేసేస్తుంది. అయితే ఇప్పుడు ఏం చేయాలి? ఇప్పుడు ఇదే ధ్యాస పెట్టుకోవాలి, మీకు మీరు మీ కార్యక్రమం తయారు చేసుకోండి. దానిలో రోజంతా మీ మనసు బిజీగా ఉంచండి. మీ కార్యక్రమం మీరే తయారు చేసుకోండి, మనస్సును బిజీగా ఉంచుకునేటందుకు మీ దినచర్య మీరే తయారు చేసుకోండి. మననం చేయండి లేదా సేవ చేయండి లేదా ఒకరికొకరు ధ్యాస ఇప్పించుకుంటూ ఉండండి కానీ బిజీగా ఉండండి. మనస్సుతో బిజీగా ఉండండి, శరీరంతో అయితే బిజీగా ఉండనే ఉంటున్నారు. కానీ మనస్సుతో బిజీగా ఉండండి. మనస్సుతో బిజీగా ఉండే నెంబర్ వన్ బిజినెస్‌మేన్ అవ్వండి. ఇది చేయగలరా? చేస్తారా? చేస్తారా? ఎందుకంటే మీకు తెలుసు బ్రహ్మాబాబా కూడా మీ కోసం ఎదురు చూస్తున్నారు మరియు ఎడ్వాన్స్‌పార్టీ కూడా మీ కోసం ఎదురు చూస్తున్నారు. ఎప్పుడు సమయాన్ని సమీపంగా తీసుకువస్తారా అని. ఎందుకంటే సమయాన్ని సమీపంగా తీసుకువచ్చేందుకు మీరే బాధ్యులు. మిమ్మల్ని సంపన్నంగా తయారు చేసుకోవడం అంటే సమయాన్ని సమీపంగా తీసుకురావడం.

బాప్‌దాదా విశేషంగా ఒక నెల సమయాన్ని ఇచ్చారు. ఈ ఒక్క నెలలో ప్రతీ ఒక్కరు తీవ్ర పురుషార్థి అవ్వండి. పురుషార్థి కాదు తీవ్ర పురుషార్థిగా అవ్వాల్సిందే. సరేనా? అంగీకారమేనా? చేతులెత్తండి. మంచిది. శుభాకాంక్షలు. ఇప్పుడు ప్రతీ ఒక్కరు ధృఢసంకల్పం చేసి రోజూ బాప్‌దాదాకు మీ ఫలితాన్ని చెప్పండి. రోజంతటి ఫలితం ఎలా ఉందో చెప్పాలి. తీవ్ర పురుషార్థం చేసారో లేదో చెప్పాలి. పురుషార్థం కాదు తీవ్ర పురుషార్థం. దీనికోసం తయారేనా? తయారేనా? రెండు చేతులెత్తండి. చాలా మంచిది. బాప్‌దాదా అకస్మాత్తుగా ఫలితం అడిగిస్తారు. తారీకు చెప్పడం లేదు నెలలో అకస్మాత్తుగా ఒక తారీఖున ఫలితం అడిగిస్తారు. చేయాల్సిందే. ఈ శపథం మీతో మీరు చేయండి బాప్‌దాదా చేయించాలంటే చేయిస్తూనే ఉంటున్నారు కానీ మీతో మీరు సంకల్పం చేయండి కార్యరూపంలోనికి తీసుకువచ్చి చేసి చూపించండి. చేయాల్సిందే, చేస్తాం... చేస్తాం... ఇలా చెప్పడం బాలేదు. సమయం ముందుకు వెళ్తుంది. అతిలోకి వెళ్తూ ఉంది. కనుక సమయాన్ని పరివర్తన చేసేవారు పూర్వీకులైన మీకు మీ దు:ఖీ పరివారంపై దయ రావడం లేదా? దయా హృదయులవ్వండి. దు:ఖీలకు సుఖం యొక్క మార్గం చెప్పండి. మనస్సుద్వారానో, వాచా ద్వారానో, లేక సంబంధ సంపర్కం ద్వారానో మార్గం చెప్పండి. మీ పరివారం కదా, కనుక పరివారం యొక్క దు:ఖాన్ని తొలగించాలి. దయా హృదయులవ్వండి, మంచిది.

Created by Universal Document Converter

# సదా నషాలో ఉండే నిశ్చింతాచక్రవర్తి అవ్వండి, తీవ్రపురుషార్థం ద్వారా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అయ్యి వెంట వెళ్ళడానికి తయారవ్వండి .....15-12-11

ఈరోజు బాప్‌దాదా నిశ్చింతా చక్రవర్తుల యొక్క సభను చూస్తున్నారు. ఈ సభ ఈ సమయంలోనే ఉంటుంది ఎందుకంటే పిల్లలందరు తమ చింత బాబాని ఇచ్చేసి బాబా నుండి నషాను తీసుకున్నారు. ఈ సభ ఇప్పుడే ఉంటుంది. మీరు కూడా ఉదయం లేస్తూ మరియు కర్మ చేస్తూ నిశ్చింతగా మరియు చక్రవర్తిగా అయ్యి నడుస్తున్నారు కదా! ఈ నిశ్చింతా జీవితం ఎంత ప్రియమనిపిస్తుంది! నిశ్చింతకి గుర్తు ఏమి కనిపిస్తుంది? ప్రతి ఒక్కరి మస్తకంలో లైట్, ఆత్మ మెరుస్తూ కనిపిస్తుంది. ఈ నిశ్చింతా జీవితం ఏవిధంగా తయారయ్యింది? బాబా పిల్లలందరి జీవితాల నుండి చింతను తీసుకుని నషాను ఇచ్చారు. ఎవరి జీవితంలో నషా లేకుండా చింత ఉంటుందో వారి మస్తకంలో లైట్ మెరవదు. వారి మస్తకంలో భారం యొక్క రేఖలు కనిపిస్తాయి. అయితే మీకు ఏది ఇష్టమో చెప్పండి. లైట్‌యా లేక భారమా? ఒకవేళ ఏ భారం వచ్చినా కానీ ఆ భారాన్ని అనగా చింతను బాబాకి ఇచ్చేసి నషాను తీసుకోవచ్చు. మీ అందరికీ నిశ్చింతాజీవితం ఇష్టం కదా! చూసేవారు కూడా నిశ్చింతాజీవితాన్నే ఇష్టపడతారు కదా!

కనుక ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలందరి అంటే ఎదురుగా కూర్చున్నా కానీ, ఎక్కడ కూర్చున్నా కానీ పిల్లల మస్తకం మధ్యలో మెరుస్తున్న లైట్‌ను చూస్తున్నారు. అయితే సదా నిశ్చింతగా ఉంటున్నారా లేక ఎప్పుడైనా ఏదైనా చింత వస్తుందా? ఉందా ఏదైనా చింత? బాబా ప్రకృతిజీత్‌గా, వికారాలజీత్‌గా తయారుచేశారు మరి ఇక చింత ఎలా రాగలదు? అయితే చేతులెత్తండి, నిశ్చింతగా అయ్యారా? సదా అయ్యారా? సదా అయ్యారా లేక అప్పుడప్పుడా? అప్పుడప్పుడు ఉండేవారు కూడా ఉన్నారు? ఎవరూ చేతులెత్తటం లేదు, బాప్‌దాదా కూడా చూడాలనుకోవటం లేదు. బాప్‌దాదా ప్రతి బిడ్డను నిశ్చింతా చక్రవర్తిగా చూడాలనుకుంటున్నారు. ఒకవేళ అప్పుడప్పుడు నిశ్చింతగా ఉండేవారు ఉంటే దానికి కూడా సహజ విధి ఏమిటంటే ఏదైనా కొద్దిగా చింత వస్తే కనుక నాది అనేదానిని నీదిలోకి మార్చండి. హద్దులోని నాది అనేదానిని నీదిలోకి మార్చటమే సహజ విధి. మీరు అంటున్నారు కదా - నా బాబా, అయితే ఇక నాది అనేది ఏముంది? హద్దులోని నాది అనేది సమాప్తి అయిపోయింది కదా! నా బాబా అయిపోయింది కదా! నా బాబా! మధురమైన బాబా! ప్రియమైన బాబా! అని అందరు మనస్సుతో అంటున్నారు కదా! నాది అనేదానిని నీది అనేదానిలో లీనంచేయటం కష్టమా? తేడా ఏమిటి? నా మరియు నీ, ఇంత చిన్న తేడా. అన్నీ నీవే అని సంకల్పం చేశారు ఇక నాది అనేది ఏమి ఉంది? నా బాబా అంతే.

బాప్‌దాదా చూశారు, ఎక్కువమంది పిల్లలు హద్దులోని నాది అనేదానిని నీదిగా చేసుకున్నారు అందువలన ఏవిధంగా అయ్యారు? నిశ్చింతాచక్రవర్తి. ఈరోజు బాప్‌దాదా పిల్లలను నిశ్చింతా చక్రవర్తి స్వరూపంలో చూస్తున్నారు. భక్తిమార్గంలో కూడా మీ చిత్రాలు తయారుచేస్తారు వాటిలో రెండు కిరీటాలను చూపిస్తారు. ఒకటి ప్రకాశ కిరీటం ఎందుకంటే నిశ్చింత ఆత్మకి గుర్తు మస్తకంలో లైట్ మెరుస్తూ కనిపిస్తుంది. రెండవ కిరీటం వికారాలపై విజయీగా అయ్యారు అందుకే కిరీటాన్ని చూపించారు. అందువలన ధ్యాస ఉంచుకోండి, బాప్‌దాదా చింతను తీసుకుని నషాను ఇచ్చారు

Created by Universal Document Converter

కనుక మీరు ఎలా అయ్యారు? నిశ్చింతా చక్రవర్తి. చక్రవర్తిగా అయితే సింహాసనం కూడా కావాలి కదా! అయితే బాప్‌దాదా మూడు సింహాసనాలకు అధికారిగా తయారుచేశారు. ఏ మూడు సింహాసనాలో తెలుసా? 1. భ్రుకుటి సింహాసనం, ఇది అయితే అందరికీ ఉండనే ఉంది. 2.బాప్‌దాదా యొక్క హృదయ సింహాసనం మరియు 3. విశ్వ రాజ్య సింహాసనం. మీ అందరికీ ఈ మూడు సింహాసనాలు ప్రాప్తించాయి కదా! అన్నింటికంటే శ్రేష్టమైనది బాప్‌దాదా యొక్క హృదయ సింహాసనం. సింహాసనంపై ఉంటున్నారా? పరిశీలించుకోండి. ఎందుకంటే బాప్‌దాదా హృదయ సింహాసనంపై ఎవరు కూర్చుంటారు? ఎవరైతే సదా బాప్‌దాదాని తమ హృదయ సింహాసనంపై కూర్చోబెట్టుకుంటారో, ఎవరైతే సదా మాస్టర్ సర్వశక్తివాన్ అనే శ్రేష్ట స్థితిలో ఉంటారో వారే కూర్చుంటారు. సదా సింహాసనాధికారిగా ఉంటున్నానా అని పరిశీలించుకోండి. లేక అప్పుడప్పుడు మట్టిలోకి కూడా వస్తున్నారా? దేహాభిమానం అనేది మట్టి. చాలా సమయం మట్టిలోనే ఉన్నారు కనుక అప్పుడప్పుడు మట్టిలోకి వెళ్ళిపోవటం లేదుకదా?బాప్‌దాదా పిల్లలందరికీ సమయం యొక్క సూచన ఇస్తున్నారు. అకస్మాత్తు అనే పాఠాన్ని పక్కా చేయిస్తున్నారు. దీని కొరకు ఈ సంగమయుగి సమయానికి చాలా చాలా గొప్పతనం ఇవ్వాలి.ఎందుకంటే ఈ ఒక్క జన్మలో అనేక జన్మల ప్రాలబ్ధం తయారుచేసుకోవాలి అందువలన బాప్‌దాదా సూచన ఇచ్చారు సంగమయుగి సమయంలో రెండు విషయాలపై ప్రతి సమయం ధ్యాస ఉండాలి. ఆ రెండు విషయాలు గుర్తు ఉండి ఉంటాయి - సమయం మరియు సంకల్పం. అందరు సంకల్పం ద్వారా వ్యర్ధసంకల్పాలను బాప్‌దాదాకి ఇచ్చేయడానికి ధైర్యం పెట్టుకున్నారు. అయితే ఈ ధైర్యం సదా ఉంటుందా? ఎందుకంటే ధైర్యవంతులైన పిల్లలకి ఒకటికి వేయిసార్లు బాబా సహాయకారిగా ఉంటారు. ఇప్పుడు ఏమని భావిస్తున్నారు? వ్యర్ధ సంకల్పాల గురించి ధైర్యంగా బాప్‌దాదా ముందు ఏదైతే సంకల్పం చేశారో అది స్థిరంగా ఉందా? ఎందుకంటే ఈ వ్యర్ధ సంకల్పాలలో సమయం చాలా పోతుంది. ఈ సమయాన్ని అనుసరించి మీ కార్యం ఏమింటంటే విశ్వాత్మలకు సందేశమివ్వటం. కనుక వ్యర్ధ సంకల్పాలను సమాప్తి చేసుకోవాలి అప్పుడే దు:ఖి అశాంతి ఆత్మలకు సుఖశాంతులను అనుభవం చేయించగలరు. బాప్‌దాదాకి దు:ఖి పిల్లలను చూసి దయ వస్తుంది. మీకు కూడా మీ సోదరీ సోదరులను చూసి దయ వస్తుంది కదా!

బాప్‌దాదా చూశారు, వర్తమాన సమయంలో అందరికీ ఆసక్తి ఉంది, 75 సం॥ల జూబ్లీ గురించి ప్లాన్ తయారుచేశారు, ప్రత్యక్షంగా చేశారు కూడా. బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే కార్యక్రమాలు అయితే అన్నీ మంచిగా చేశారు, దీనికోసం శుభాకాంక్షలు కూడా ఇస్తున్నారు. కానీ ఇప్పుడు సమయానుసారంగా త్వరత్వరగా వారిని వారసులుగా తయారుచేయండి. వారు ఎంతోకొంత వారసత్వానికి అధికారిగా అవ్వాలి. మంచిది, బావుంది అని ఎక్కువగా అంటున్నారు, బాప్‌దాదా కూడా పిల్లల సేవా రిజల్ట్ ఈవిధంగా చూశారు మరియు సంతోషిస్తున్నారు కూడా. మనస్ఫూర్వకంగా చేస్తున్నారు మరియు ఇప్పటి సమయానుసారంగా వినటం కూడా ఆసక్తిగా వింటున్నారు. ఈ తేడా అయితే వచ్చింది. మంచిది, బావుంది అని అనిపిస్తుంది వారికి కానీ వారిని మంచిగా తయారుచేసి ఎంతో కొంత వారసత్వానికి అధికారిగా తయారుచేయండి. దీని కోసం బాప్‌దాదా గతంలో కూడా సూచన ఇచ్చారు, ఇప్పుడు సమయానుసారంగా తీవ్రపురుషార్ధిగా అవ్వటం అవసరం. తీవ్రపురుషార్ధిగా అయ్యేటందుకు ముఖ్య పురుషార్ధం - సెకనులో బిందువు

Created by Universal Document Converter

పెట్టేయాలి. సెకను మరియు బిందువు, రెండూ సమానంగా ఉండాలి. ఈరోజు బాప్‌దాదా పిల్లల యొక్క నిశ్చింతా చక్రవర్తి యొక్క రూపాన్ని చూస్తున్నారు. ఇప్పుడు ఈ రూపాన్ని సదా అనుభవం చేస్కోండి. ఏదైనా ఎంతగా వచ్చినా కానీ నాది అనే దానిని నీదిలో కలిపేయండి.

ఈరోజు బాప్‌దాదా చూశారు, గురువారం ఈరోజు, చాలామంది పిల్లలు బాప్‌దాదా దగ్గరకి వచ్చారు. కనుక బాప్‌దాదా చెప్పారు, వారంలో రెండు రోజులు విశేషమైనవి. 1. గురువారం 2. ఆదివారం. గురువారం అంటే గురువు యొక్క రోజు, గురువు నుండి ఏమి లభిస్తుంది? వరదానం. కనుక గురువారం విశేషంగా వరదాన రోజు, ఈ రూపంలో గురువారాన్ని జరుపుకోండి. అమృతవేళ నుండి ఏదొక విశేష వరదానాన్ని మీ బుద్ధిలో ఉంచుకోండి. వరదానాలు అయితే అనేకం ఉన్నాయి కానీ విశేష ఒక వరదానాన్ని మీ కోసం బుద్ధిలో ఉంచుకుని, ఈ వరదాని రోజున వరదాని స్వరూపంగా అయ్యానా అని పరిశీలించుకోండి. వరదానాన్ని కేవలం రిపీట్ చేసుకోవటం కాదు, వరదాన స్వరూపంగా అవ్వాలి మరియు ఈరోజు ఎంత వరకు వరదాన స్వరూపంగా ఉన్నాను అని పరిశీలించుకోండి. ఆదివారం విశేషంగా ప్రాపంచికంగా శెలవు రోజు. ఆదివారం రోజున మీ జీవితంలో సంకల్పమాత్రంగా ఏదైతే బలహీనత ఉందో, స్వప్నమాత్రంగా ఏదైతే బలహీనత ఉందో దానికి శెలవు ఇచ్చేయండి. మామూలుగా కూడా ప్రజలు ఈ రెండు రోజులను మంచిగా గడుపుతారు. అదేవిధంగా మీరు కూడా ఈ రెండు రోజుల్లో విశేషంగా ఈ లక్ష్యం మరియు లక్షణాలను తీసుకురండి, కేవలం లక్ష్యమే కాదు, లక్ష్యంతో పాటు లక్షణాలను కూడా ధ్యాసలో ఉంచుకోండి. బాప్‌దాదా పిల్లలందరినీ తనతో పాటు తీసుకువెళ్ళే ప్రతిజ్ఞ చేశారు. అయితే వెంట వెళ్ళడానికి ఏ తయారీలు చేసుకోవాలి? బాబా అయితే సెకండులో అశరీరి అయిపోతారు కానీ మీరు ప్రతిజ్ఞ చేశారు కదా, బాప్‌దాదా కూడా ప్రతిజ్ఞ చేశారు కలిసే వెళ్తాం అని కనుక తయారేనా పరిశీలించుకోండి. సెకండులో బిందువు పెట్టారు, సంపన్నంగా మరియు సంపూర్ణంగా అయ్యి వెళ్ళారు. ఇలా తయారేనా? వెంట వెళ్ళాలి కదా! వెళ్ళాలా? చేతులూపండి. వెళ్ళాలా, మంచిది. పక్కా? చేతికి చేయి అందివ్వాలి. దీని అర్థం ఏమిటంటే సమానంగా అవ్వటం. కనుక పరిశీలించుకోండి – సమయం అయితే అకస్మాత్తుగా వస్తుంది, వెంట వెళ్ళడానికి అంత తయారుగా ఉన్నారా?

బాబాకి పిల్లలపై ప్రేమ, కనుక ఒక్కరిని కూడా వెంట తీసుకెళ్ళకుండా వెనుక వదలాలి అని అనుకోరు. వెంట ఉన్నారు, వెంట ఉంటారు, వెంటే వెళ్తారు మరియు కలిసే రాజధానిలోకి రాజవంశంలోకి వస్తారు. అంగీ కారమేనా? తయారేనా? అంగీకారం విషయంలోనైతే చేతులెత్తేస్తారు, ఈ చేయి ఎత్తటం కాదు, మేము తయారు అనే దానిలో చేయిఎత్తండి. పెద్దగా ఎత్తండి. మంచిది. రేపే వినాశనం అయిపోయినా కానీ తయారేనా? కానీ మీ సేవను సమాప్తి చేశారా? సేవ అయితే ఇప్పుడు మిగిలిపోయింది కదా? సేవ సమాప్తి అయిపోయిందా? అందరికీ సందేశం చేరిపోయిందా? కేవలం మీ వీధిలోనే చూడండి, మీ వీధిలో వాళ్ళందరికీ తండ్రి వచ్చేశారు, వారసత్వం తీసుకోవాలంటే తీసుకోండి అనే సందేశం ఇచ్చారా? ఇప్పుడు ప్లాన్ తయారుచేస్తున్నారు. బాప్‌దాదా విన్నారు, ఇంటింటికీ సందేశమిచ్చే ప్లాన్ తయారుచేస్తున్నారు. మంచిది. సందేశం అయితే ఇవ్వవలసిందే, లేకపోతే నింద వస్తుంది. కార్యక్రమం తయారుచేశారు కదా! నిల్చోండి, బాబాకి ప్లాన్ చెప్పారు కదా! నిల్చోండి. (మీడియా వాళ్ళని నిల్చోపెడుతున్నారు) మంచిది, సేవను

Created by Universal Document Converter

తొలగించుకోండి ఎందుకంటే అకస్మాత్తుగా జరగనున్నది. పరస్పరం కలిసి ఈ ప్లాన్‌ని ప్రత్యక్షంలోకి తీసుకురండి. పరస్పరం సలహాలు ఇచ్చిపుచ్చుకోండి. సమయం ఎక్కువ పడితే ఉల్లాసం కూడా కొద్దిగా తగ్గిపోతుంది. బాప్‌దాదాకి అయితే ఇష్టం ఇంటింటి నింద తొలగిపోవాలి మాకు అయితే తెలియలేదు, తండ్రి వచ్చారు మరియు వెళ్ళిపోయారు, మేము వంచితం అయిపోయాం అనే నిందను తొలగించుకోవాలి. అందరికీ ఉల్లాసంగా ఉంది కదా! సేవ చేసి నిందను తొలగించుకోవాలి. ఉల్లాసం ఉంటే బాప్‌దాదా యొక్క సహయోగం కూడా ఉంటుంది. మంచిది.

ఇక బాప్‌దాదా యొక్క మనస్సులోని ఆశ అయితే అందరికీ తెలుసు, సమానం మరియు సంపూర్ణం. ఈ రెండు మాటలను సదా పరిశీలించుకోండి. అయితే బాబా యొక్క ఈ ఆశను పూర్తి చేశారా? ఎందుకంటే బాప్‌దాదా ప్రతి బిడ్డను బాబా యొక్క ఆశాసితారగా బావిస్తారు. ప్రతి ఒక్క బిడ్డకి బాబాతో ప్రేమ ఉంది, ఇది అయితే బాప్‌దాదాకి కూడా తెలుసు, వీరందరినీ మధువనానికి ఏది తీసుకువచ్చింది? ప్రేమ అనే రైలులో వస్తారు, ప్రేమ అనే విమానంలో వస్తారు. బాబా కూడా పిల్లల ప్రేమ అనే సబ్జక్టులో పిల్లల గురించి సంతోషిస్తున్నారు. కానీ సంపన్నం మరియు సంపూర్ణం అని ఏ రెండు మాటలు అయితే బాబా కోరుకుంటున్నారో దానిని కూడా సంపన్నం చేయవలసిందే.

**కనుక ఈరోజు బాప్‌దాదా నలువైపుల ఉన్న పిల్లలకు మనస్సుతో, స్నేహంతో చూస్తూ ఒకొక్క బిడ్డకు మనస్పూర్వక ప్రేమతో శుభాకాంక్షలు ఇస్తున్నారు. మంచిది.**

## కొత్త సంవత్సరంలో తీవ్ర పురుషార్థి భవ అనే వరదానంతో మీ ముఖం ద్వారా ఫరిస్తా రూపాన్ని చూపించండి. లైట్‌మైట్ స్వరూప జ్వాలాముఖి యోగంతో వ్యర్థాన్ని కాల్చండి, దుఃఖి, అశాంతి ఆత్మలకు శక్తులను దానమివ్వండి ....31-12-11

ఈరోజు బ్రాహ్మణ పరివార రచయిత నలువైపుల ఉన్న తన పరివారాన్ని చూస్తున్నారు. అవ్వటానికి చిన్న పరివారం, చిన్న ప్రపంచం కానీ అతి ప్రియమైనది ఎందుకంటే కోట్లలో కొద్దిమంది. ఎందుకు ప్రియం? ఎందుకంటే బాబాని గుర్తించారు, బాబా ద్వారా వారసత్వానికి అధికారిగా అయ్యారు. బాబా ఎలాగైతే ప్రియమో అలాగే బ్రాహ్మణపరివారం కూడా ప్రియమైనది. బాప్‌దాదా జన్మతోనే ప్రతి ఒక్క బిడ్డ యొక్క మస్తకంలో భాగ్యసితారను మెరిపించారు అందువలనే ఈ చిన్న ప్రపంచం అతి ప్రియమైనది. మీకు ఇంత స్వమానం ఉంది అని మీకు తెలుసా! ఒకొక్క బిడ్డను చూసి బాప్‌దాదా కూడా సంతోషిస్తున్నారు మరియు ఏ పాట పాడుతున్నారు? ఓహో పిల్లలూ ఓహో!!

ఈ శ్రేష్ట రోజున అందరు బాబాని కలుసుకునేటందుకు వచ్చారు. ఈరోజు సంగమ రోజు. వీడ్కోలు మరియు స్వాగతం కూడా. మామూలుగా కూడా సంగమానికి గొప్పతనం ఉంది. ఎక్కడైనా సాగరం మరియు నది యొక్క సంగమం అయితే దానికి చాలా గొప్పతనం ఉంటుంది. కనుక ఈరోజు యొక్క గొప్పతనం కూడా మహిమాయోగ్యమైనది. పాత సంవత్సరం సమాప్తం మరియు క్రొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. రానున్న సంవత్సరం గురించి ఈరోజు అందరి

Created by Universal Document Converter

మనస్సులో ఎంతో ఉల్లాసం ఉంది! ప్రతి ఒక్కరు తమ తమ మనస్సులో ప్లాన్ తయారు చేసుకుంటున్నారు ఏమేమి వదలాలి మరియు ఏవిధంగా తయారవ్వాలని రెండింటి ప్లాన్ తయారుచేసుకున్నారా? తయారుచేసుకున్నారా? రానున్న సంవత్సరంలో స్వయాన్ని ముందుకి తీసుకువెళ్ళేటందుకు, తీవ్ర పురుషార్థం గురించి ప్లాన్ తయారుచేసుకున్నవారు చేతులెత్తండి. తయారుచేసుకున్నారా? శుభాకాంక్షలు. ఎందుకంటే అందరికీ తెలుసు, బాప్‌దాదా ప్రతి బిడ్డ నుండి ఏమి కోరుకుంటున్నారో! ప్రతి బిడ్డ బాబా సమానంగా సంపన్నంగా మరియు సంపూర్ణంగా అవ్వాలని ప్రతి బిడ్డ గురించి బాప్‌దాదా ఇదే శుభభావన పెట్టుకుంటారు. ఇప్పుడు సమయం కూడా సహయోగమిస్తుంది. ప్రతి ఒక్కరు మీకోసం మీ మనస్సులో కొత్తప్లాన్ తయారుచేసుకున్నారు కదా! కొన్ని వదలాలి మరియు కొంచెం ముందుకి వెళ్ళాలి. ఏమి వదలాలి? బాప్‌దాదా చూశారు, పాత ప్రపంచం మరియు సంబంధాలను వదిలే పురుషార్థంపై అందరు ధ్యాస పెడుతున్నారు. ఒక విషయాన్ని వదలాలనుకుంటున్నారు కానీ ఇప్పటి వరకు బాప్‌దాదా చూసింది ఏమిటంటే పాత సంస్కారాలు వదలటంలో కొంచెం శ్రమ పడ్తుంది. బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే ఈ కొత్త సంవత్సరంలో ప్రతి బిడ్డ తమ నిజ సంస్కారాలను సంస్కారంగా చేసుకోవాలి. మీరందరు కూడా ఈ సంకల్పాన్ని పూర్తి చేయాల నుకుంటున్నారు కదా! పాత సంస్కారాల గురించి మీరు అంటారు - నా భావం అది కాదు కానీ ఇది నా స్వభావం అని కానీ ఆ స్వభావం ఈ బ్రాహ్మణ జన్మది కాదు, పాతది. ప్రతి ఒక్కరికీ మీ గురించి మీకు తెలుసు, కనుక ఈరోజు పాత సంవత్సరానికి వీడ్కోలుతో పాటు ఆ పాత సంస్కారాలను వదలాలి అనే ధృడసంకల్పం చేయగలరా? చేయగలరా? చేయాలనుకుంటున్నారు, చేయాలని అనుకోకుండా లేరు అయినా కానీ పురుషార్థంలో తీవ్రతను తీసుకురావటంలో ఆ సంస్కారాలే రకరకాల రూపాలతో విఘ్నం వేస్తున్నాయి. కనుక బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే సంవత్సరానికి వీడ్కోలు ఇవ్వటంతో పాటు ఈరోజు వాటికి కూడా వీడ్కోలు ఇచ్చేయండి. దీనికి తయారేనా? తయారుగా ఉన్నాం అనేవారు చేతులెత్తండి. దీనికోసం ఏమి చేస్తారు? మీ కోసం ఏదైనా ప్లాన్ ఆలోచించారా? దీనికోసం అన్నింటికంటే మంచి పద్ధతిఏమిటంటే ధృడసంకల్పం. సంకల్పం అయితే ఉంది, అవ్వాలను కుంటున్నారు కానీ సంకల్పంలో తీవ్రత కావాలి. బ్రాహ్మణులుగా అవ్వటంతో పాటు ఏరకమైన అశుద్ధ భోజనం చేయము అని ప్రతిజ్ఞ చేశారు కదా, బాప్‌దాదా చూశారు ఈ విషయంలో ధృడసంకల్పంతో ఎక్కువమంది పాస్ అయ్యారు. తనువు విషయంలో అశుద్ధ భోజనం గురించి ఎలాగైతే ధృడ సంకల్పం చేశారు మరియు ప్రత్యక్షంగా చేసి చూపిస్తున్నారు అదేవిధంగా మనస్సు గురించి కూడా ధృడ సంకల్పం చేయాలి - ఎప్పుడూ ఎవరి గురించి ఎట్టి పరిస్థితిల్లోనైనా వ్యర్థ సంకల్పం చేయను, సదా ప్రతి ఆత్మ పట్ల శుభ భావన,శు భ కామన పెట్టుకుని తీరతాను. మనస్సుకి భోజనం - సంకల్పం. ఎలాగైతే తనువు గురించి ఎక్కువమంది ధృడ ప్రతిజ్ఞ చేశారో అదేవిధంగా మనస్సు కోసం కూడా వ్యర్థ సంకల్పాలు, అశు ద్ధ భావనను తొలగించుకోలేరా? ప్రతి ఆత్మ పట్ల మనస్పూర్వక స్నేహం మరియు సహయోగాన్ని మీ మనస్సులో పెట్టుకోలేరా?

ఈరోజు బాప్‌దాదా ఈ పాత సంవత్సరంతో పాటు ఈ వృత్తి మరియు దృష్టిలకు ప్రతి ఒక్కరు వీడ్కోలు ఇవ్వాలని కోరుకుంటున్నారు. ఈ ధృడ సంకల్పం చేయగలరా? చేయగలరా? చెప్పండి, మాతలు, టీచర్స్, అన్నయ్యలు అందరు కూడా అనుకుంటున్నారు. అయితే చేతులెత్తండి.

Created by Universal Document Converter

రేపటి నుండి ఏ ఆత్మ పట్ల ఏదైనా వ్యర్థ భావన లేదా వ్యర్థ భావం ఉందో దానిని ఈరోజే సమాప్తి సమారోహం చేయాలని బాప్‌దాదా కోరుకుంటున్నారు. చెప్పండి, టీచర్స్ అందరు తయారేనా? టీచర్స్ రెండు చేతులు ఎత్తండి, ఎత్తండి. మంచిది. చేయి ఎవరైతే ఎత్తలేదో వారు ఎత్తండి ఇప్పుడు. ఎవరైతే ఎత్తలేదో వారు కాస్త లేచి నిల్చోండి. మంచిది. అంటే మీరు పురుషార్థం చేస్తారు కానీ ధృఢ సంకల్పం చేయరనా? ఎవరైతే నిల్చున్నారో వారు లక్ష్యం పెట్టుకుంటాం, పురుషార్థం చేస్తాం అనేవారు చేతులెత్తండి. ఎందుకంటే సమయం యొక్క ధ్యాస పెట్టుకున్నారు. ఈ సంగమ సమయంలో భవిష్యత్తులోచాలా సమయం యొక్క సఫలతను ప్రాప్తింపచేసుకోవాలి. 21 జన్మల వారసత్వం తీసుకోవాలి. ఎక్కడ ఈ ఒక్క జన్మ మరియు ఎక్కడ 21 జన్మలు! కనుక ఈ ఒక్క జన్మలో ఎక్కువ సమయం మీ పురుషార్థాన్ని తీవ్రం చేసుకోవాలి అప్పుడే చాలాకాలం యొక్క ప్రాప్తిని పొందగలరు. బాబాపై ప్రేమ ఉంది కదా అయితే కలిసి ఉండాలి కదా! సమీపంగా ఉండాలి కదా! బ్రహ్మాబాబాతో పాటు కలిసి రాజ్యాధికారిగా అవ్వాలంటే ఇప్పుడు ఇంత సమయం బాబా సమానంగా అవ్వాలి కదా! ఒకొక్క బిడ్డపై బ్రహ్మాబాబాకి ఎంత ప్రేమ ఉందో తెలుసు కదా! ప్రతి ఒక్కరు అంటారు నా బాబా. బాబాకి నాపై ఉన్నంత ప్రేమ మరెవ్వరిపై లేదు, నాతోనే ఉంది అంటారు కదా! బాప్‌దాదాలు ఇద్దరి యొక్క ప్రేమను ఈ జన్మలోనే అనుభవం చేసుకుంటారు. ఎవరితో ప్రేమ ఉంటుందో వారి మాటను కాదనలేరు. అయితే మీకు బ్రహ్మాబాబాతో ప్రేమ ఉంది కదా, ఎంత ప్రేమ ఉంది? చాలా ప్రేమ ఉంది. చూపించలేరు కానీ పిల్లలందరికీ ప్రేమ ఉంది అనే విషయం బాబాకి తెలుసు. నెంబరువారీగా ఉంటారు కానీ అందరికీ ప్రేమ ఉంది, ఈ విషయంలో బాప్‌దాదా అందరికీ సర్టిఫికెట్ ఇస్తున్నారు.

ప్రేమ అయితే ఉంది కానీ అప్పుడప్పుడు తుంటరిగా అయిపోతారు. ఆ సమయంలో బాబా ఏమి చేస్తున్నారు? అది చూసి బాబా విశేష శక్తిని ఇస్తూ ఉంటారు ఎందుకంటే బాబా కోరుకునేది ఏమిటంటే ప్రతి బిడ్డ రాజా బిడ్డ, ప్రపంచంలోవారు గారాభ పిల్లలను, నా రాజా బిడ్డ! అని అంటారు కదా!వాస్తవానికి వారు రాజు కాదు కానీ రాజా బిడ్డ అని అంటారు. కానీ బాప్‌దాదాకి మీరందరు మాత్రం రాజా పిల్లలే మరియు భవిష్యత్తులో కూడా రాజులు. ఇప్పటి స్వమానం - స్వరాజ్యం. ఇప్పుడు సర్వ కర్మేంద్రియాలపై ఆత్మదే రాజ్యం. ఇప్పుడు స్వరాజ్యాధికారులు మరియు భవిష్యత్తులో విశ్వమహారాజులు. రాజా పిల్లలు కదా! అయితే చేతులూపండి.

బాప్‌దాదా ఈరోజు అమృతవేళ దేశవిదేశాలు నలువైపుల చుట్టు తిరగడానికి వెళ్ళారు. అయితే ఏమి చూశారు? అమృతవేళ ఎక్కువమంది యోగంలోనైతే కూర్చుంటున్నారు కానీ స్నేహంలో కూర్చుంటున్నారు, బాప్‌దాదాతో సంభాషిస్తున్నారు కూడా, ఆత్మిక స్మృతిలో కూర్చుంటున్నారు, బాప్‌దాదా నుండి శక్తిని కూడా తీసుకుంటున్నారు కానీ ఇప్పుడు బాప్‌దాదా రానున్న నూతన సంవత్సరంలో నవీనత కావాలనుకుంటున్నారు. ఎందుకంటే ఇప్పుడు సమయం రోజురోజుకీ ప్రమాదకరంగా మారనున్నది. అటువంటి సమయంలో ఇప్పుడు జ్వాలాముఖి యోగం కావాలి. ఇప్పుడు జ్వాలాముఖి యోగం యొక్క అవసరం ఉంది. జ్వాలాముఖి యోగం అనగా లైట్ మైట్ స్వరూప శక్తిశాలి యోగం. ఎందుకంటే సమయానుసారంగా ఇప్పుడు దు:ఖం, అశాంతి, అలజడి పెరగవలసిందే అందువలన దు:ఖి, అలజడి ఆత్మలకు విశేష జ్వాలాముఖి యోగం ద్వారా శక్తులను ఇవ్వవలసిన అవసరం ఉంటుంది. దు:ఖం, అశాంతికి బదులుగా ఎంతో కాంతి శక్తి, శాంతిని మీ

Created by Universal Document Converter

మనసాసేవ ద్వారా ఇవ్వవలసి ఉంటుంది. మీరు ఈ సమయంలో "ఒకే పరివారం" అనే టాపిక్ పెట్టారు కదా! దానిని బట్టి అందరు ఒకే పరివారం అయితే వారికోసం విశేష ధ్యాసను ఇప్పిస్తున్నారు ఇప్పుడు జ్వాలాముఖి యోగం అవసరం. జ్వాలాముఖి యోగం ద్వారానే ఏవైతే సంస్కారాలు మిగిలిపోయాయో అవి కూడా భస్మం అవ్వాలి.

ఇప్పుడు మీ ఎడ్వాన్స్‌పార్టీలో ఉన్న మీ తోటివారు మీ అందరి నుండి కోరుకునేది ఏమిటంటే సమాప్తి సమయాన్ని ఎదురుగా తీసుకురండి, ఇప్పుడు తిరుగుప్రయాణం చేయాలి గుర్తుంచుకోండి. మీ దాదీ గుర్తు చేస్తున్నారు, నాకు ఎప్పుడూ కూడా ఇంటికి వెళ్ళిపోవాలి, ఇంటికి వెళ్ళిపోవాలి అనే స్మృతి ఉండేది అని, ఇప్పుడు ఇంటికి వెళ్ళిపోవాలి. మీ దాదీ ఇదే గుర్తు చేయిస్తున్నారు, సంపన్నంగా అవ్వాలి, సంపూర్ణంగా అవ్వాలి అని నాకు ఇదే సంలగ్నత, స్మృతి ఉండేది. ఈరోజు విశేషంగా అమృతవేళ వతనంలో వీరు బాప్‌దాదాతో మిలనం చేసుకుంటూ, ఎవరైతే దాదీలు వెళ్ళిపోయారో వారందరు కలిసి మా తరపున వాళ్ళకి చెప్పండి - ఇప్పుడు జ్వాలాముఖి యోగం చాలా అవసరం. ఇతరులకు శక్తినివ్వటానికి అయినా, బ్రాహ్మణపరివారాన్ని సంపన్నంగా తయారుచేయడానికి అయినా ఇది అవసరం. సమయాన్ని సమీపంగా తీసుకురావటానికి మీరే నిమిత్తులు అందువలన రాబోయే సంవత్సరంలో ఏమి చేస్తారు? విశేషంగా ఏమి చేస్తారు? ఒకరికొకరు స్నేహి సహయోగి అయ్యి ప్రతి ఒక్క సెంటరు జ్వాలాముఖి వైబ్రేషన్‌తో నిండి ఉండాలి మరియు కర్మలో ఒకరికొకరు సహయోగియై ప్రతి ఒక్కరిపై ధ్యాస ఉంచుతూ వారిలో ఏదైతే లోపం ఉందో దాని గురించి వారికి సహయోగమివ్వాలి. మనస్సు ద్వారా ఇతరాత్మల సేవ చేయండి మరియు మీ సహయోగం ద్వారా మీ తోటి బ్రాహ్మణాత్మల సేవ విశేషంగా చేయండి. అప్పుడే మా మనస్సులోని ఆశ పూర్తవుతుంది అని చెప్తున్నారు వారు.

ఈరోజు వతనంలో ఎడ్వాన్స్‌పార్టీ వాళ్ళు రాబోయే సంవత్సరం గురించి స్మృతినిచ్చారు మరియు తమ మనస్సులోని ఆశలను కూడా చెప్పారు. అయితే చెప్పండి, బాప్‌దాదా సంకల్పం అయితే విన్నారు కానీ దాంతో పాటు రానున్న సంవత్సరానికి మీ దాదీల శుభ భావనలు కూడా విన్నారు. ఒకవేళ ఎవరైనా బలహీనంగా ఉన్నా కానీ, తీవ్రపురుషార్థిగా ఉన్నా కానీ అందరికీ కూడా మూడు శుభాకాంక్షలు ఇస్తున్నారు - 1. నవజీవితం యొక్క శుభాకాంక్షలు 2.నవ సంవత్సర శుభాకాంక్షలు 3. నవ ప్రపంచంలోకి కలిసి వెళ్ళే శుభాకాంక్షలు.

బాప్‌దాదా ఇది కూడా చెప్పారు - అందరు ఎప్పటికి బాబా సమానంగా అవుతారో మీ సమయాన్ని మీకు మీరే మీలో నిర్ణయించుకోండి. మీలోనే మీ కోసం మీరు నిర్ణయించుకోండి. నిర్ణయించుకోవటం వచ్చు కదా! బాప్‌దాదా అయితే ఈరోజు ప్రతి బిడ్డను చూసి వరదానం ఇస్తున్నారు - రానున్న సంవత్సరంలో ప్రతి బిడ్డ తీవ్రపురుషార్థి భవ! రెండు విషయాలు గురించి బాప్‌దాదా ఇంతకు ముందు కూడా సూచన ఇచ్చారు ఎందుకంటే సంగమయుగి సమయం అకస్మాత్తుగా సమాప్తి కానున్నది. కనుక 1. సమయం 2. సంకల్పం రెండింటిపై ప్రతి ఘడియ ధ్యాస పెట్టండి. ప్రతి బిడ్డ గురించి బాప్‌దాదాకి ఉన్న శుభభావన ఏమిటంటే ప్రతి బిడ్డ ఈ సంవత్సరంలో ఏవిధంగా అవ్వాలి? ఎలా అవ్వాలి? ఎవరు మీ ముఖం చూసినా కానీ మీ ముఖంలో ఫరిస్తా రూపం కనిపించాలి. ఫలానా, ఫలానా వారు అని కాదు. ఫరిస్తా అనుభవంలోకి రావాలి. దీనికోసం జ్వాలాముఖి యోగం ఉండాలి, ఏ వ్యర్థం ఉండకూడదు. లైట్ మరియు మైట్ స్వరూప

Created by Universal Document Converter

యోగంతో వ్యర్థాన్ని కాల్చండి. ఎవరిని చూసినా సమర్ధ ఫరిస్తా కనిపించాలి. ఎందుకంటే బాబాకి గారాభ పిల్లలు కదా! బాబా విశేషంగా మిమ్మల్ని ఎక్కడెక్కడి నుండో ఎంచుకున్నారు. కనుక లక్ష్యం పెట్టుకోండి నేను బ్రాహ్మణ నుండి ఫరిస్తా. అమృతవేళ మీ దినచర్యలో నేను బ్రాహ్మణ నుండి ఫరిస్తా అని గుర్తుంచుకోండి. నడుస్తూ తిరుగుతూ ఫరిస్తా రూపం కనిపించాలి, ఫరిస్తా రూపం ఇష్టమనిపిస్తుంది కదా. బ్రహ్మాబాబా ఫరిస్తాగా అయ్యారు, తండ్రిని అనుసరించండి.

ఈ సంవత్సర వరదానం - తీవ్ర పురుషార్థి, సాధారణ పురుషార్థి కాదు. సాధారణ పురుషార్థి అయితే రాజ్యంలో కలిసి ఉండలేరు. బాప్‌దాదా కోరుకునేది ఏమిటంటే బాప్‌దాదా మురళీని అధ్యయనం చేసే ఈశ్వరీయ విద్యార్థులు ఎంతమంది ఉన్నారో, వారందరు ఏవిధంగా అవుతారు? ఫరిస్తా. భారాలన్నీ తొలగిపోతాయి. ఏ సంస్కారం యొక్క భారమైనా సమాప్తి అయిపోతుంది. అయితే ఈ సంవత్సరం యొక్క హోమ్‌వర్క్ ఏమిటి? ఫరిస్తా స్వరూపంలో ఉండటం, దీనినే తీవ్రపురుషార్థం అని అంటారు. ఇప్పుడు ప్రతి ఒక్క సెంటర్, ప్రతి వారం, ప్రతి విద్యార్థి తీవ్ర పురుషార్థిగా ఉన్నారా అని ఫలితం చూడాలి ఎందుకంటే అలజడికర సమయం రానున్నది.

కనుక ఈరోజు సంగమ రోజున వీడ్కోలు మరియు స్వాగతం యొక్క రోజున నలువైపుల ఉన్న ఎక్కడ ఎవరు కూర్చున్నా కానీ, బాప్‌దాదా చూస్తున్నారు - పిల్లలు విజ్ఞాన సాధనాల ద్వారా చూస్తున్నారు మరియు చూస్తూ ఎంత సంతోషపడుతున్నారో! కనుక నలువైపుల ఉన్న పిల్లలకు బాప్‌దాదా విశేష వరదానం ఇస్తున్నారు - సదా సంతుష్టమణి భవ! సంతుష్టంగా ఉండాలి మరియు సంతుష్టం చేయాలి. మంచిది.

2012 నూతన శుభారంభం సందర్భంగా పిల్లలందరికీ శుభాకాంక్షలు నలువైపుల ఉన్న పరివారం, శ్రేష్ఠ పరివారం అందరికీ, మధువనం విచ్చేసిన సర్వ బ్రాహ్మణుల సహితంగా అందరికీ బాప్‌దాదా యొక్క పదమా పద శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. ఇప్పుడు ఈ కొత్త సంవత్సరంలో బాప్‌దాదా ఏదైతే హోమ్‌వర్క్ ఇచ్చారో అది చేసి అందరూ ఫరిస్తా రూపాన్ని బాప్‌దాదాకి చూపించాలి. ఈరోజు ఇప్పుడే ధృఢ నిశ్చయం చేసోండి, నేనెవరు? నేను ఫరిస్తాను, నేను ఫరిస్తాను, నేను ఫరిస్తాను. అందరి ముఖం మరియు నడవడిక ద్వారా బాబా ముందు, విశ్వం ముందు ఇదే రూపాన్ని చూపించాలి. అందరికీ బాప్‌దాదా ఇచ్చిన ఈ శుభాకాంక్షలు పక్కాగా గుర్తుంటాయా - నేనెవరు? చెప్పండి, నేను ఫరిస్తాను. అమృతవేళ యోగం చేసుకున్న తర్వాత మరలా జ్ఞాపకం చేసుకోవాలి, నేనెవరు? ఫరిస్తాను. మరియు ఫరిస్తా రూపంతో బాబా సమానంగా సంపన్నంగా సంపూర్ణంగా అయ్యే తీరతాను. పక్కాయేనా? పక్కా? మంచిది. అందరికీ పదమాపద శుభాకాంక్షలు, శుభాకాంక్షలు. గుడ్‌నైట్.

Created by Universal Document Converter